ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

**సోమవారము, మార్చి 3, 2008**

**12 వ శా. స. XIII స. వాల్యూం -- III నంబరు -- 4**

**శక సంవత్సరము - 1929, ఫాల్గుణం - 13**

## MONDAY, THE 3RD MARCH, 2008

**12 L.A. XIII S. VOL-- III No. - 4**

13 - Phalgun, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాథ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాథరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**(పదమూడవ సమావేశము : పదహారవరోజు)**

**సోమవారము, మార్చి 3, 2008**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము (ప్రభుత్వ భూములను పేదలకు పంచడం గురించి)

4. ప్రభుత్వ తీర్మానము

   తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)(అనుబంధము -1)

6. ప్రకటన

   శాసనసభ 22వ స్పోర్ట్స్ మరియు కల్చరల్‌మీట్ గురించి

7. ప్రభుత్వ బిల్లులు

   1. 2008, ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థల (సవరణ) బిల్లు
   2. 2008, ఆంధ్రప్రదేశ్ పుర పాలక శాసనాల (సవరణ) బిల్లు
   3. 2008, ఆంధ్రప్రదేశ్ పుర పాలక శాసనాల ( రెండవ సవరణ) బిల్లు
   4. 2008, ఆంధ్రప్రదేశ్ పుర పాలక శాసనాల ( మూడవ సవరణ) బిల్లు

   (ప్రతిపాదించబడినవి)

8. జీరో అవర్

9. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై మూడవరోజు ఓటింగ్

10. ప్రభుత్వ తీర్మానము

    భారత ప్రభుత్వం ప్రకటించిన రైతుల రుణ విమోచన ప్యాకేజీకి సంబంధించి భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపడం గురించి


----------------

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానములను గురించి

MR SPEAKER: Adjournment motions have been received today. The first adjournment motion given notice of by Sri T.Devender Goud Garu and others regarding the need to stop the sale of lands and to distribute the alienated assigned lands to poor people for house sites, is disallowed.

The second adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding non-providing of basic amenities and shortage of Head Masters, Teachers and staff in primary, secondary schools and the need to bring changes in education policy, is disallowed.

The third adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the forcible alienation of crores worth of lands from the poor and handing over to private companies through auction in Hyderabad and Ranga Reddy Districts and the need to stop the sale of lands and to distribute to the landless poor for House sites, is disallowed.

The fourth adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu, regarding alleged suicides of farmers due to non-payment of loans and waiver of loans announced in the Central Budget is not applicable to 70% of the Farmers Community, is disallowed.

The fifth and last adjournment motion given notice of by Sri Komireddi Ramulu Garu regarding the filling up of vacant posts of Urdu Teachers in Karimnagar District and to allot S.S.C. Examination Centre at Metpally, is disallowed.

We have many questions related to your adjournment motions, education policies. So I think they are listed in the question hour itself. పశ్నోత్తరాలలో స్కోప్ ఉంది. Not the wide scope but specific scope.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః వైడ్ స్కోప్ ఉంది.

మిస్టర్ స్పీకర్ ః నాట్ వైడ్ స్కోప్. స్పెసిఫిక్ స్కోప్ ఉంది. ప్రశ్నోత్తరాలలో అడగాడానికి స్కోప్ ఉంది. దయచేసి ఆ సమయాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ నోముల నర్సింహయ్యః టీచర్లకు సంబంధించిన మౌలిక సదుపాయలు లేవు, గదులు లేవు, ఏ రకమైన సౌకర్యాలు లేవు, కనీసం తనిఖీ చేసే వాళ్లు లేరు. ఎస్.సి.ఎస్.టి, మైనారిటీ పేద పిల్లలకు కూడా తగిన సౌకర్యాలు ఇవ్వకపోతే లక్షకోట్ల బడ్జెట్ ఎందుకు సార్. వాళ్ల సంగతి ఏమిటి సార్?

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారు ఈ రోజు లక్షకోట్ల బడ్జెట్ పైన చర్చ జరుగుతుంది. సంక్షేమం పై చర్చ జరుగుతుంది. మీ అందరి ఆమోదంతోనే ఆ డిమాండ్స్ పాస్ కాబోతున్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య ః అసలు మంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వడం లేదు. మేము ఏం చెయ్యాలి?

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు ఈ రోజు క్వశ్చన్ అవర్ తరువాత రెండు 344 లు ఉన్నాయి. ఆ తరువాత బడ్జెట్ లో సంక్షేమం గురించి ప్రస్తావన ఉంది. దీంట్లో మాట్లాడే స్కోప్ ఉంది. మీరు ఏఏ అంశాలను అడిగారో అవన్నీ ఎజెండాలో పెట్టాము. Now, you need to cooperate with me to complete the agenda.

శ్రీ చాడ వెంకటరెడ్డి(ఇందుర్తి) ః పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం భూములను అమ్ముకుంటోంది. రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాద్ జిల్లాలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ జరగడం లేదు.

మిస్టర్ స్పీకర్ ః ఈ రోజు హౌసింగ్ గురించి ఎజెండాలో ఉంది. డిమాండ్స్ ఉన్నాయి. బడ్జెట్ డిమాండ్స్‌లో మాట్లాడే స్కోప్ ఉంది వెంకటరెడ్డిగారు. Kindly cooperate now. Well today is the first day of the week. ఈ రోజు ఈ వారానికి మొదటి రోజు. Why there is a statement, when there is a scope for discussion. Yes, you too vote for it .మీరు అడిగిన అంశాలన్నీ ఈ రోజు ఎజెండా లో ఉన్నాయి. We will go to the Question Hour. Already 7 minutes is over.

శ్రీ చాడ వెంకటరెడ్డి ః ఎన్నిసార్లు అడిగినా అరణ్యరోదనగా ఉంది సార్.

మిస్టర్ స్పీకర్ ః చర్చకు స్కోప్ ఉంది వెంకటరెడ్డిగారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యులు వై.యస్. భూ అక్రమాలకు అంతులేదు పేదలకు భూ పంపిణీ జాడే లేదు', 'నాడు బోఫోర్సు నేడు ''భూ" ఫార్సు పేదలకేదీ దిక్కు,' ' పేదలకు ఇళ్ల స్థలాలు ఓ ఫార్సు పెద్దలకేమో భూమికై సిఫార్సు ' అనే ప్ల కార్డ్సు పట్టుకొని తమ తమ స్థానాల వద్ద నిలబడ్డారు )

మిస్టర్ స్పీకర్ః చర్చించడానికి స్కోప్ ఉంది ఇలాంటి అల్లర్లకు కాదు. మీరు ఎజెండా ఒకసారి చూడండి. క్వశ్చన్ నం 9113, మినిస్టర్ ఫర్ హోమ్.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పోలీసు స్టేషన్లలో స్టేషనరీ కొరత

ప్రశ్న నెం . 141 ( 9113)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) –

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) పోలీసు సర్వీసులను వినియోగించుకొంటున్నందుకు, బాధిత ప్రజల నుండి, రాష్ట్రంలోని పోలీసు స్టేషన్ల అధికారులు యూజర్ ఛార్జీలను వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా ;

ఆ) పోలీసు అధికారులు ఫిర్యాదులను రిజిస్టరు చేయడానికి తెల్ల కాగితాలు, కార్బన్ షీట్లు, జిగురు వంటి స్టేషనరీ వస్తువులను తీసుకొని రావాలని ఫిర్యాదు దారులను కోరుతున్న విషయం వాస్తవమేనా ;

ఇ ) గత ఆరు నెలల నుండి పోలీసు స్టేషన్లకు స్టేషనరీని సరఫరా చేయడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా ;

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**హోంశాఖ మంత్రిగారు ( శ్రీ కె. జానారెడ్డి ):**

అ ) అవునండీ, పట్టణ ప్రాంతాలలో మాత్రమే, ఇ – సేవ ఇంటర్ ఫేజ్ తో ఇ – గవర్నెన్స్ అప్లికేషను క్రింద, కొన్ని సర్వీసులను అందించడానికి యూజర్ ఛార్జీలను వసూలు చేస్తున్న విషయం వాస్తవమే. ట్రాఫిక్ ఉల్లంఘన అమలుకు ఇ– చలానా విషయంలో రు. 35/- లను అదనంగాను, లైసెన్సులు మొదలగు వాటి డాక్యుమెంట్లను అందించడానికి రు. 60/- లను ఇ –సేవా కేంద్రాలు వసూలు చేస్తాయి.

ఆ ) లేదండీ.

ఇ) లేదండీ. ప్రభుత్వం 2007 –2008 సంవత్సరం నుండి ప్రతి పోలీసు స్టేషను కోసం ప్రత్యేక బడ్జెటును ఏర్పాటు చేసింది.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## సభా కార్యక్రమం

## ప్రభుత్వ భూములను పేదలకు పంచడం గురించి

డా.ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూల్)ః ఉన్న భూములన్నీ అమ్మేస్తున్నారు. నిన్న విశాఖపట్నంలో అమ్మేశారు. ఈ ప్రభుత్వం ఏ నిముషం ఎక్కడ ఏ భూములను అమ్ముతున్నారో తెలియడం లేదు సార్. ఇలాగైతే భావి తరాలకు సెంటు భూమిని కూడా ఇవ్వలేము. రాష్ట్రంలో పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

(ప్రతిపక్షసభ్యులందరూ తమ తమ స్థానాల వద్ద లేచి నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్ ః ఒక్క నిముషం మల్‌రెడ్డి రంగారెడ్డి గారు, Now, I have a suggestion. మీరు దయచేసి వినండి. వెంకటరెడ్డిగారు, జనార్ధనరెడ్డిగారు, మీరు అడ్జ్యుర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. దానిని చర్చించడానికి ఈ రోజు స్కోప్ ఏవిధంగా ఉందో చెప్పాను. That has been disallowed. If you are not convinced for that, then you meet me in the Chambers. I will speak to you. చాడ వెంకట రెడ్డిగారు నేను చెప్పాను కదా మీరు నన్ను కలవండి మీకు దీని మీద ప్రత్యేకమైన చర్చ కావాలంటే ఏ రూల్ క్రింద ఏ స్కోప్ ఉందో నేను మాట్లాడతాను. Now, please sit down.

మిస్టర్ స్పీకర్ ః రాములు గారు , Komireddi Ramulu Garu, of course Metpally is an every day issue స్కూల్ క్వశ్చన్ ఉంది దాంట్లో చూద్దాం . Balaram Garu take your seat.

శ్రీ కె. సుబ్బారాయుడు(నర్సపూర్) ః మీరు మా రెస్క్యూకి రావాలి సార్.

శ్రీ చాడ వెంకటరెడ్డి ః ఎజెండాలో లేదు సార్.

మిస్టర్ స్పీకర్ : ఉండండీ మీరు ఎజెండా మొత్తం చదవాలి. Now you have to cooperate and sit down. You have to see the full set of papers. ఎజెండాలో కూడా ఏఏ అంశాలున్నాయో చదివి వినిపించమంటే ఎట్లా ?

ఉ.8.40

(అంతరాయం)

మల్‌రెడ్డి రంగారెడ్డిగారు,

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా,

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు ఎడ్జర్నమెంటు మోషన్ ఇచ్చారు దేవేందర్‌గౌడ్‌గారు, దాని స్కోప్ ఆఫ్ డిస్కషన్ ఏ విధంగా వుంది అనేది నేను వివరిస్తాను.. ఇప్పుడు ప్రభుత్వం ఒప్పుకొనేది కాదుకదండి, నేను మీకు స్కోప్ చూపిస్తున్నాను. ఏ ఏ రూల్సు క్రింది వున్నదో మీరు నా ఛాంబరులో కలిస్తే దానిని ఏ రోజు ఏ పద్ధతిలో చర్చించిచాలని నేను చెబుతాను అంటున్నాను. మీరు ఒకటి చూడాలి ఈ రోజు వచ్చిన అడ్జర్నమెంటు మోషన్సు. It is not a single adjournment motion out of five adjournment motions మూడు డిఫరెంటు సబ్జెక్ట్సుపైన ఉన్నాయి. మూడు డిఫరెంటు సబ్జెక్ట్సుపైన వచ్చిన ఎడ్జర్నమెంటు మోషన్సు ఏ పద్ధతిలో అడ్రస్ చేయాలనో నేను మీకు చూచించాను. If you are satisfied well and good, if not then meet me in the Chambers. దానిని ఏ రోజు ఏ పద్ధతిలో టేకప్ చేయాలనో నేను సూచిస్తాను. మీరు మొదటి రోజు అడిగింది ఈ రోజు ఎజండాలో వున్నది ఇంకా స్కోప్ ఏమిటి. You want on Petrol and Diesel rise. It is there in the agenda. దానిని చర్చించాలి కదా? మీరు మొదటి రోజు అడిగింది ఈ రోజు ఎజండాలో వున్నది you meet me in the Office I will find the way out. We have already lost 10 minutes. Kindly cooperate. Every minute will be reflected in the Question Hour. మళ్లీ ప్రశ్నోత్తరాల సమయం రాదు అంటారు. It is not allowed. దయచేసి మీరు నా చాంబర్సులో కలవండి. హౌస్ ఆర్డర్లో ఉండనీయండి . అది పద్ధతి కాదండి, ప్రతియొక్క వాళ్లు మా, మా వర్షన్ చెప్పి కూర్చొంటాము అంటే హౌస్ ఎట్లావెళ్లాలి. It is not done, That is enough. Subject is not the issue. మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంటుమోషన్ ఏ పద్ధతిలో ఏ రోజు టేకప్ చేయాలనో మీతో సంప్రదించి టేకప్ చేస్తానని చెప్పాను. We had already lost 15 minutes. ఇప్పుడు సబ్జెక్టు చర్చకు వచ్చినప్పుడు దాని వివరాలు మీరు చెప్పండి.

( ఆపండి, ఆపండి, భూ దోపిడి ఆపండని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

సుబ్బా రాయుడుగారు it is not good. ఇప్పుడు నేను మీకు చెప్పాను I made it very clear. What is this? మీరు మొదటి రోజు ఇచ్చినవి ఈ రోజు ఎజండాలో ఉన్నాయి. This is not good నేను రిపీటెడ్లీ చెపుతున్నాను మీకు there is a scope to discuss on the subject అది చర్చించడానికి అవకాశం ఉన్న తరువాత మళ్లీ అల్లరి ఎందుకు ? kindly understand మీకు ఎడ్జర్నమెంటుమోషన్ ఇచ్చే అధికారం వుంది, మీరు ఇచ్చారు. దానిని ఏ పద్ధతిలో టేకప్ చేయాలనో నేను చెప్పాను, స్కోప్ చూపించాను మీకు. If this is the kind of attitude from every one, how can the Chair run the House? ప్రతి రోజు ఒక ప్రయారిటి వుంటుంది మీకు, మీరు ఇచ్చే ప్రయారిటిస్ అన్ని లిస్టు అవుతూ వస్తున్నాయి. మీరు నిన్న,

మొన్న అడిగిన అంశాలు ఈ రోజు వచ్చాయి. దానిని మీరు చర్చిస్తే కదా? ఈ రోజు అడిగేది రేపు వస్తుంది. మనం రోజు ఇట్లా ఇస్తూ కూర్చుంటాము అంటే వీలు కాదు కదా? మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంటు మోషన్సు అన్నీ కూడా వేరే రూల్ క్రింద హౌస్‌లో వస్తున్నాయి. మీరు ఎజండా చూడండి. It is listed. If you don't want it is a different story. Kindly cooperate we will take it up. During Tea break I will speak with all of you. During Tea break I will take it up. We have exhausted. మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంటు మోషన్సు అండర్ డిఫరెంటు రూల్సు హౌస్‌లో చర్చించడానికి ఈ రోజు అంశాలు కూడా మీరు రేపో, ఎల్లుండో, మర్నాడో మీతో మాట్లాడి లిస్టు చేస్తాను చర్చించండి. కాని వద్దు అంటే I leave it to your wisdom. Unless you guide me I can't move the House forward and your guidance would be in the form of support and that support will be through discussion. క్వొశ్చన్ అవర్ పూర్తి అయితేకదా రెండవ అంశం వస్తుంది. జనార్దనరెడ్డిగారు I made it very clear ఇవాళ 3 అడ్జర్నమెంటు మోషన్సు డిఫరెంటు సబ్జెక్ట్సుపైన ఉన్నాయి. దానిని ఏ విధంగా టేకప్ చేయాలనో నేను చెబుతునాను. మీతో మాట్లాడి నేను టైమ్ ఫిక్స్ చేస్తాను అంటున్నాను కదా I will speak to you and fix up the time. What do you want? Kindly be seated. ప్రశ్నోత్తరాల టేకప్ అయిన తరువాత we will take it up. నర్సింహయ్యగారు దీంట్లో ఏదన్నా కన్‌ఫ్యూజన్ వుంటే దీంట్లో ఏమైనా ఇబ్బంది వుంటే నేను మీ అందరి సూచనలను తీసుకొనే వాడిని. ఈ రోజు 5 అడ్జర్నమెంటు మోషన్సు వచ్చాయి, దాంట్లో 3 డిఫరెంటు సబ్జెక్ట్సు ఈ మూడింటిని సభలో చర్చించడానికి ఏ పద్ధతి వుంది ఏ స్కోప్ వుంది టీ బ్రేక్‌లో నన్ను కలిస్తే చూపిస్తాను అని చెప్పాను. మీ ఆలోచన ఏమిటి? అడ్జర్నమెంటు మోషన్ పైన మేము మాట్లాడి కూర్చుంటాము అంటే where does it leads to and what can the House do. ఆ అంశాన్ని మెన్షన్ చేయడం కాదు అంశాన్ని చర్చించడం You see, we have already lost 17 minutes. ఇప్పుడు నేను చెప్పిన దాంట్లో ఏమైనా పొరపాటు వుందా? I am only coming to your rescue. మీరు లేవనెత్తిన అంశాన్ని హౌస్‌లో ఏ రోజు టేకప్ చేయాలని మీతోనే మాట్లాడి టేకప్ చేస్తాను. But, if every Member and everybody ఎవరి పట్టుదల వారికి వుంటే నేను ఏమి చేస్తాను? Now, the House is adjourned for 10 minutes as Tea break.

(Then, the House adjourned at 8.49 A.M)

(విరామానంతరం సభ తిరిగి **9.06** గంటలకు ప్రారంభమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మిస్టర్ స్పీకర్: జనార్దన్ రెడ్డి గారు, మీకు ఇప్పుడు షార్టు డిస్కషన్ కావాలన్నా, 344 కావాలన్నా, మీరు నన్ను కలవండి. Please leave it. I made it very clear. Definitely, I will call the Government. We will sort it out. We will leave it here. That's enough.

డా. నాగం జనార్ధన్ రెడ్డి: సార్, మంత్రి గారిని చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య: జనార్ధన్ రెడ్డి గారు ప్రత్యేకంగా నా పట్ల అంత గౌరవం ఇచ్చినందుకు తమ ద్వారా వారికి కృతజ్ఞతలు చెబుతున్నాను. అధ్యక్షా, మన ఎజెండా ప్రకారంగా బిజినెస్ చేసుకోవాలి. వారు ప్రస్తావన చేసినటువంటి విషయం అత్యంత ప్రధానమైనది. అయితే దానిని వారితో మాట్లాడి టైమ్ ఫిక్స్ చేస్తామన్నారు. చేయండి. చర్చించుకోవచ్చు. అంతేగాని, నిబంధనలను ప్రక్కన పెడుదాము, ఈ ఎజెండాను ప్రక్కన పెట్టేదామని, ప్రతి రోజు ఇలాగు సమాయాన్ని వృధా చేసుకోవడం మంచిది కాదు. కాబట్టి, దయచేసి సహకరించండి. ఎజెండా ప్రకారం జరగనీయండి. స్పీకర్ గారితో మాట్లాడి, మీరు లేవనెత్తినటువంటి అంశానికి సమయం పెట్టించుకొండి, నాకు ఏమి అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్: మీకు ఏమి కావాలి? ఇప్పుడు మీరేమన్నారు? మంత్రి గారు ఏమన్నారు? ఏ క్షణం, ఎప్పుడు వస్తుందో, తర్వాత నేను చెపుతాను. మంత్రి గారితో మాట్లాడిన తర్వాత, మీతో మాట్లాడిన తర్వాత, ఈ అంశంపై చర్చ పెడతాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్: Now, if you are not serious about it, there is nothing else I can do. మీరు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ లెటరు ఇచ్చారు. దానిని చర్చకు తీసుకొని రావాలి అన్నారు. చర్చకు టైమ్ ఫిక్స్ చేస్తామన్నాను. మినిస్టర్ గారితో మాట్లాడమన్నారు. మినిస్టర్ గారు మాట్లాడి, మీతో మాట్లాడిన తర్వాత దాని చర్చకు టైమ్ ఫిక్స్ చేస్తామని చెప్పారు. It is over now. Now what more do you want? ఈ అంశాన్ని ఏ రోజు టేకప్ చేయాలి. మీతో మాట్లాడి చర్చకుపెడతామని అన్నాను. The Government has come forward. We will take it up. So, in spite of this, if you want to stall the House?

(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిల్చొని "ఆపాలి ఆపాలి భూ యజ్ఞం ఆపాలి" అని నినాదాలు చేసారు)

ఉ.9.10

SRI N.KIRAN KUMAR REDDY: Sir, please see page No.504 of Kaul and Shdher. "A matter even of very recent occurrence is not 'urgent' if an opportunity for its discussion will arise in the ordinary course of business within a reasonably short time." అధ్యక్షా, సభలో సీరియస్‌నెస్ లేదు. ప్రతిపక్ష సభ్యులు ఈ విధంగా ప్రవర్తించడం బాగాలేదు. House sites subject is part of the Housing demand. బిజినెస్ లిస్ట్‌లో మొట్టమొదటి డిమాండ్ హౌసింగ్. ప్రతిపక్షాల

నాయకులు సభను రాజకీయ దురుద్దేశ్యంతో వాడుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఇది చాలా దురదృష్టకరం. అన్ని డిస్కషన్స్‌కి గవర్నమెంట్ తరపున మరియు కాంగ్రెస్ పార్టీ తరపున సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. తెలుగుదేశం పార్టీ వారికే ముందు మాట్లాడే అవకాశం ఉంటుంది. తెలుగుదేశం పార్టీ వారు ఉద్దేశ్యపూర్వకంగా అంతరాయం కలిగిస్తున్నారు. అధ్యక్షా, సభను సజావుగా జరపడానికి తగిన చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను.

MR. SPEAKER: The matter is very clear. Devender Goud Garu, let me make it clear. మీరు ఇచ్చిన వాయిదా తీర్మానం మీద జనార్ధనరెడ్డిగారు టైమ్ ఫిక్స్ చేయమని అన్నారు. The Government has come forward. మీతో మాట్లాడిన తరువాత టైమ్‌ను కేటాయిస్తాను. అప్పుడు మీరు వివరంగా మాట్లాడే అవకాశం ఉంటుంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్)ః ఇప్పుడే చీఫ్ విప్ గారు మాట్లాడుతూ, he has read out from Kaul and Shakdher on how to deal with a matter of recent occurrence. ముఖ్యంగా మేము భూముల వేలం ఆపాలి అనే విషయముపై చర్చ జరగాలని కోరాము. హౌస్ ఇక్కడ జరుగుతున్నప్పుడే నిన్న వైజాగ్‌లో భూములు అమ్ముతున్నారు. రంగారెడ్డిలో కూడా భూములు అమ్ముటకు అన్నీ వ్యూహాలను తయారు చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో ఈ ప్రభుత్వం చేస్తున్న భూముల అమ్మకం అనే చర్యను ఆపమని అంటున్నా ప్రభుత్వం ఆగటం లేదు. ప్రజల ఆస్తులన్నీ కొల్లగొడుతున్నారు, అమ్ముతున్నారు. ఇంతకన్నా దారుణం ఇంకేమి ఉంటుంది? అందుకే ఈ శాసనసభ సమావేశంలో చర్చ జరగాలని మేము పట్టుపడుతున్నాం. Is it not an urgent issue? Can you retain the land? ఇది అత్యంత ప్రాధాన్యత గల విషయంగా మేము భావిస్తున్నాం. Let the Finance Minister assure the House. ఫైనాన్స్ మినిష్టర్ రోశయ్యగారిని రేపు చర్చ పెట్టమని చెప్పండి. You kindly protect the interests of the members. మేము ముఖ్యమంటున్నా కూడా ఫైనాన్స్ మినిష్టర్ గారు కాదన్నారు కాబట్టి, ఈ అంశం ఏవిధంగా ప్రాధాన్యత కాదో వివరించవలసిందిగా ఫైనాన్స్ మినిష్టర్ గారిని చెప్పమని కోరుతున్నాను. ఆయన మాకన్నా చాలా సీనియర్ సభ్యుడు కదా, అందుకు ఆయన నుంచి మేము తెలుసుకోవాలని అనుకుంటున్నాం.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, మా ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనటువంటి ప్రభుత్వం. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికయినటువంటి శాసనసభ . సభ శాసనసభా నిబంధనల పద్ధతిలో జరగాలని మేము కోరుకుంటున్నాం. కాని పెద్దలు దేవేందర్ గారు ఆ పద్ధతిలో కాకుండా ఫైనాన్స్ మినిష్టర్ లేచి భూముల అమ్మకం ఆపేస్తున్నానని హామీ ఇవ్వాలని అన్నారు. కాని దేవేందర్ గౌడ్ గారూ, మీరు రాసిచ్చినట్లుగా చదివి మీరు చెప్పినట్లుగా సభను నడపడం మావల్ల కాదు. ఇది అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమనే విషయాన్ని మేము ఖండించడం లేదు, తక్కువ అంచనా వేయటం లేదు. కాని పద్ధతి ప్రకారం వచ్చి అడగండి. రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు, తక్షణ చర్యలు తీసుకుంటూ, స్వాధీన పరచుకున్న అసైన్‌మెంట్ భూములను తిరిగి పేదలకు పంపిణీ చేయాలని, భవిష్యత్తులో పేదలు, మధ్యతరగతి వ్యక్తుల అవసరాలు తీర్చేందుకు గాను భూముల అమ్మకం తక్షణం నిలుపుదల కావాలని కోరుతూ పేదలు, మధ్యతరగతికి చెందిన పలు భూసంబంధిత సమస్యలపై చర్చలను కోరుతున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Hon'ble Minister is responding to your query. Please don't interrupt him. సభ మళ్లీ వేరే తీరులో వెళ్లిపోతుంది. He is only trying to bring the House to order.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు ప్రతి రోజూ ఈ సభను ఉ.8.30 గంటల నుండే జరుగకుండా చేయాలని చూస్తున్నారు. సందర్భోచితం కాకుండా సభకు అంతరాయం కలిగిస్తుంటే చీము, నెత్తురు ఉన్న ఏ సభ్యుడైనా స్పందించకుండా ఉంటాడా? నిబంధనావళి ప్రకారంగా వారిని చర్చకు రమ్మనండి. అంతేకానీ, మేమెప్పుడడిగితే అప్పుడు , మేమేరకంగా అడిగితే ఆ రకంగా సమాధానాలు చెప్పాలి అంటే ప్రభుత్వానికి సాధ్యం కాదు. నిబంధనలను, చట్టాలను, రాజ్యాంగ సూత్రాలను గౌరవించి సభను సజావుగా కొనసాగించుటకు మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం.

మిస్టర్ స్పీకర్ః మినిష్టర్ గారూ, they wanted some specific discussion like 344 or some other thing. I will fix up the time for this. Now Question Hour. Please sit down.

(ఆపాలి, ఆపాలి, భూముల వేలం ఆపాలి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు ఈ విషయంలో స్పష్టతతో ఉన్నాం. దీనిలో ఇబ్బంది ఏమీ లేదు. మీకు రెండు ఆప్షన్స్ ఉన్నాయి. హౌసింగ్‌కి సంబంధించిన విషయాలు మాట్లాడేందుకు ఈ రోజే అవకాశం ఉంది. స్పెసిఫిక్‌గా దీనిపైనే చర్చ కావాలంటే నన్ను కలవండి మీకు టైమ్ ఫిక్స్ చేస్తాను. Now these are the issues, which have been addressed. మీకు ఏ రూల్ క్రింద చర్చ కావాలో నేను ఫిక్స్‌అప్ చేస్తాను. Now the House has to move forward. It cannot be stalled like this. My appeal to the members is, please don't compel the Chair to name you. I want you to sit down and cooperate. Kindly cooperate.

ఉ.9.20

My last and final appeal is-- మీరు దయచేసి కోఆపరేట్ చేసి హౌజ్‌లో కూర్చొండి. మీరు అడిగిన అంశాన్ని చర్చించే విధంగా అవకాశం కల్పిస్తాను....

(ప్రభుత్వ భూముల వేలం ఆపాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి నినాదాల కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, తమరు సభను కంట్రోలులోకి తీసుకుని రావాలి. ఇంత చెప్పిన తరువాత కూడా వినకుండా ఇట్లాగే సభలో ప్రవర్తిస్తే, మీరు వాళ్లను నేమ్ చేయండి. సభను నడుపుకుందాము....

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: Please go back.

(ఆపాలి ఆపాలి ప్రభుత్వ భూముల వేలం ఆపాలి అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి నినాదాల కొనసాగింపు)

The matter has been addressed. ఆ సమస్య పరిష్కారం చర్చ ద్వారా అవుతుంది. కాబట్టి చర్చను ఎప్పుడు తీసుకోవాలనే దాని గురించి మీతో మాట్లాడిన తరువాతనే టైమ్ ఫిక్సప్ చేస్తాను. Now please sit down. Don't stall the House. I have made it very clear. దేవేందర్‌గౌడ్‌గారూ, మీతో మాట్లాడి టైమ్ ఫిక్సప్ చేస్తాను. దయచేసి కూర్చోండి.

(ఆపాలి ఆపాలి ప్రభుత్వ భూముల వేలం ఆపాలి అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి నినాదాల కొనసాగింపు)

I said I will fix up the time. Then what more do you want?

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారిని రిక్వెస్టు చేశాను. సార్, ఇప్పుడు ఇది చాలా ప్రాధాన్యత గల అంశం. ప్రభుత్వ భూముల వేలాన్ని పెడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా ప్రభుత్వ భూములు లేని పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పిస్తోంది. చాలా దుర్మార్గపు ప్రవర్తనగా ఉంది. భూముల వేలాన్ని ఆపాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఒకవైపు ఇక్కడ హౌజ్ నడుస్తుంటే, భూముల వేలాన్ని రద్దు చేస్తామంటూ అస్యూరెన్స్ ఇవ్వవలసిందిగా చెప్పాను. రేపు చర్చకు తీసుకోండి. పరవాలేదు. రేపు చర్చకు పెడతామని అంగీకరించి, మళ్లీ ఇప్పుడు ఈరోజు హౌజింగ్ డిమాండ్ ఉంది, అందులో మాట్లాడండి అని చెపుతున్నారు. ఇది చాలా ముఖ్యమైన అంశం కాబట్టి, అన్ని రాజకీయ పక్షాలు చర్చకు తీసుకోవాలని కోరుతున్నాయి కాబట్టి, దయచేసి మీరు ఖచ్చితంగా దీనికి కొంత అవకాశం ఇవ్వండి. అంతవరకు భూముల వేలాన్ని ఆపివేస్తామని హౌజ్‌కు మీరు అస్యూరెన్స్ ఇవ్వండి. మీరు రాష్ట్రానికి జవాబుదారీ కాదా? అయిదు సంవత్సరాల కొరకు ఎన్నుకున్న ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములన్నింటిని తమ ఇష్టానుసారంగా అమ్మేయడానికి ఎవరిచ్చారండీ వీళ్లకు అధికారం? ......

MR.SPEAKER: I have made it very clear. I will fix up the time for discussion. Under what rule, I will call all of you and fix up the time.

SRI T.DEVENDER GOUD: Let him also assure the House, Sir.

MR.SPEAKER: I have made it very clear. I will call of you and fix up the time.

( ఈ దశలో తిరిగి తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గరకు వచ్చి, ఆపాలి ఆపాలి ప్రభుత్వ భూముల వేలం ఆపాలి అంటూ నినాదాలివ్వసాగారు)

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా ...

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డిగారూ, మీది కూడా అదే సబ్జెక్టు. ఇప్పుడే నేను చెప్పాను. మిమ్మల్ని పిలిచి, మీ అందరితో మాట్లాడి I will fix up the time.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, భూముల వేలానికి సంబంధించి అత్యంత ప్రాముఖ్యం ఉన్న అంశం. పేదల ఇండ్ల స్థలాలకు సంబంధించి, హాఫీజ్‌పేటలోనూ, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరులో 60 గజాల స్థలం కోసం 60 సంవత్సరాల నుండి పోరాడుతున్న పేద వాళ్లు ఉన్నారు. కాబట్టి ఈ అంశాన్ని షార్ట్ డిస్కషన్‌లో తీసుకోండి.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు నేనేమి చెప్పాను? దాదాపు 40 నిమిషాల నుండి అదే అప్పీల్ చేస్తున్నాను. మీతో మాట్లాడి టైమ్ ఫిక్సప్ చేస్తాను అని చెపుతున్నాను. దానికి ఇంత పట్టింపులు ఎందుకు? I will speak to all of you and fix up the time. You lost almost one hour. ఇప్పుడు కన్‌క్లూజన్ ఏమి వచ్చింది? నేను మీతో మాట్లాడి, I will fix up the time and under what rule it should be taken up will be decided అని చెప్పాను. ఎస్.......మల్‌రెడ్డి రంగారెడ్డిగారూ మాట్లాడండి

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, హోమ్ మినిస్టర్‌గారు ఏ ప్రశ్నకు సమాధానంగా యూజర్ ఛార్జీలు వసూలు చేస్తున్న మాట వాస్తవమేనని చెప్పారు.........

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల తీవ్ర అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఈ విధంగా బిహేవ్ చేస్తూ, మీరు అందరి ఓపికకు పరీక్ష పెడుతున్నారు. నేను ఇంత స్పష్టంగా సమాధానం చెప్పిన తరువాత కూడా మీరు ఈ విధంగా వ్యవహరించడం బాగోలేదు. జనార్దనరెడ్డిగారితో, దేవేందర్‌గౌడ్‌గారితో, అందరితో మాట్లాడి I will fix up the time. ఇంకా ఏమి కావాలి?

(ఆపాలి ఆపాలి ప్రభుత్వ భూముల వేలం ఆపాలంటూ తిరిగి తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి నినాదాల కొనసాగింపు)

See, the options available are-- ఈ రోజు హౌజ్‌ను అడ్జర్న్ అయినా చేయాలి, లేకుంటే, మిమ్మల్ని సస్పెండ్ అయినా చేయాలి. ఇంకేముంటుంది ఇక్కడ ఆప్షన్? What more can I do?

(అంతరాయం)

చర్చించడానికి మీతో సంప్రదించి ఫిక్స్ అప్ చేస్తాను అని చెప్పాను.

(నినాదాల కొనసాగింపు)

Don't you want the House to run? What do I do? మీ అందరితో మాట్లాడి టైమ్ ఫిక్సప్ చేస్తాను అని చెప్పాను.

(అంతరాయం)

Yes, Minister for Legislative Affairs, please move the motion.

(ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈరోజు కూడా నాకు సంతోషంగా లేదు. అయినా తప్పనిసరి పరిస్థితుల్లో , బాధతో, మీ ఆదేశం ప్రకారం ఈ తీర్మానాన్ని మూవ్ చేస్తున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

### తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

Sir, I beg to move:

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri N. Amarnath Reddy
Smt.Padala Aruna
Sri K.Atchannaidu
Sri Ch.Babu Ramesh
Sri K.Balaramkrishnanurthy
Sri T.Devender Goud
Sri B.C.Govindappa
Sri K.Harishwar Reddy
Dr.N.Janardhan Reddy
Sri K. Jogulu
Sri Kala Venkat Rao
Smt. L. Lalitha Kumari
Sri K.Mohan Rao
Sri Vem Narender Reddy
Sri D.Narendra Kumar
Sri Ch.Rajswara Rao
Sri D.Ramesh
Sri K.Sri Venkateswara Rao
Sri K.Subbarayudu
Smt.P.Sujatha
Sri G.S.S.Sivaji
Sri D.Umamaheswara Rao
Sri Ch.Venkata Rao

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri N. Amarnath Reddy
Smt.Padala Aruna
Sri K.Atchannaidu
Sri Ch.Babu Ramesh
Sri K.Balaramkrishnanurthy
Sri T.Devender Goud
Sri B.C.Govindappa
Sri K.Harishwar Reddy
Dr.N.Janardhan Reddy
Sri K. Jogulu
Sri Kala Venkat Rao

Smt. L. Lalitha Kumari
Sri K.Mohan Rao
Sri Vem Narender Reddy
Sri D.Narendra Kumar
Sri Ch.Rajswara Rao
Sri D.Ramesh
Sri K.Sri Venkateswara Rao
Sri K.Subbarayudu
Smt.P.Sujatha
Sri G.S.S.Sivaji
Sri D.Umamaheswara Rao
Sri Ch.Venkata Rao

(Pause)

The motion was adopted and the Members named were suspended from the service of the House for Monday, the 3rd March,2008.

MR.SPEAKER: The members suspended, please leave the House.

(Marshals entered the House and took the Members suspended from out of the House)

ఉ. 9 . 30

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : ఇప్పటికే 9 . 30 అయింది . ఇక సింగిల్ సపిమెంటరీకి పోదాము .

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : స్పీకర్ సర్ , హోమినిస్టరుగారు పట్టణ ప్రాంతాలలో కూడా వసూలుచేస్తున్నాము అనే మాట చెప్పారు . పట్టణప్రాంతాలలో వసూలుచేస్తున్న సందర్భాలలో విపరీతమైన ట్రాఫిక్ రద్దీ ఎదురవుతున్నది . ఈ ట్రాఫిక్‌పోలీసులు పూర్తిగా నడిరోడ్లలో, మొదటే రోడ్స్ కన్‌జెస్టెడ్‌గా ఉండి, ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉంది . ఈ యూజర్‌చార్జీలు వసూలుచేయడంవలన చలాన్లు రాయడం వలన రోడ్లమీద ఎక్కడబడితే అక్కడవసూలుచేసే పరిస్థితి వలన ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతున్న మాట వాస్తవం . ఈ విధంగా చేస్తున్నదానిని ఆపాలనే ప్రతిపాదన హోంమినిస్టరుగారి దగ్గర ఏదన్నా ఉందా ? ఎప్పటివరకు చార్జీలు వసూలుచేయడం ఆపివేస్తారనే మాట మీద్వారా హోంమినిస్టరుగారిని అడుగుతున్నాను . బి ప్రశ్నకు మంత్రిగారు చెప్పారు . అసలు లేదు అన్నారు . ఈ రోజు సామాన్యమానవుడు పోలీస్ స్టేషనుకు వెళ్లి ఫిర్యాదుచేస్తే, మీ దగ్గర పేపర్ ఉందా ? పెన్ను ఉందా ? కార్బన్ ఉందా అనే పరిస్థితి హైదరాబాద్ నగరంలో ఉన్న పోలీసుస్టేషన్లలో ఎదురవుతున్నది . దానికి సమాధానం హోంమినిస్టరుగారు లేదని చెప్పారు కాని అది కరక్టు కాదు . ఇది హైదరాబాదులో ఎక్కడయినా జరుగుతున్నదని మీద్వారా హోంమినిస్టరుగారికి తెలుపుతున్నాను . ఆరు నెలల నుండి ఈ విధంగా జరుగుతోంది, ఇవన్నీ తెస్తేగానీ మీ ఫిర్యాదులు స్వీకరించము లేకపోతే ఎంక్వయిరీ చేయము అనే పరిస్థితి వచ్చింది . మీద్వారా మంత్రిగారిని అడిగేది, గత 6 నెలల నుండి కమీషనరు కార్యాలయం నుండి స్టేషనరి సరఫరా పోలీసుస్టేషన్లకు నిలిపవేసిన మాట వాస్తవమేనా ? ఈ సరఫరా నిలిపివేయడానికి కారణం

మీ శాఖలో నిధుల కొరత కారణమా ? ఇక ముందయినా ఇటువంటివి జరగకుండా ఏమన్నా చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను . ఈ రోజు ఫిర్యాదుదారులు అవసరానికి వెళతారు . వారిని పేపర్లు, పెన్ను, కార్బన్లు తెచ్చి ఇవ్వమని అడగడం సమంజసమా ? చిన్న చిన్న విషయాలు హోమినిస్టరుగారి దృష్టికి రావపోవచ్చు . మా నియోజకవర్గాలకు వెళుతున్నపుడు మాకు ఫిర్యాదులు వస్తున్నాయి . దీనికి హోంమినిస్టరుగారు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్ దయచేసి ఈ భూములకు సంబంధించి ఎంత త్వరగా టైం వీలుంటే అంత త్వరగా కేటాయించాలని కోరుతున్నాను .

మిస్టర్ స్పీకర్ : వెంకట రెడ్డిగారూ , మీరు చాలా ఆందోళనతో వున్నారు . నేను స్పష్టంగా చెప్పాను . మీ అందరితో మాట్లాడి, టైం ఫిక్స్ చేస్తాను . ఇప్పుడు టైం ఫిక్స్ చేస్తే ఎప్పటివరకు వేస్తారని అంటున్నారు . మీ అందరితో మాట్లాడిన తరువాత ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా ఏర్పాటుచేస్తాను . మెయిన్ అపోజిషన్ సస్పెండ్ కాబడి ఉంది కాబట్టి వారు వచ్చిన తరువాత tomorrow or day after tomorrow whenever it is convenient for you, నాకు కన్వీనియంట్ కాదు . I will fix it up. మీకు ఎప్పుడు కన్వీనియంట్‌గా ఉంటే అప్పుడు ఫిక్సప్ చేస్తాను .

(INTERRUPTIONS FROM SRI CHADA VENKAT REDDY)

ఈ రోజు ఫుల్ స్ట్రెంగ్త్ లేదు కాబట్టి tomorrow, I will fix it up. రేపు ఫిక్సప్ చేస్తాను . ఇప్పుడు హోంమినిస్టరుగారు సమాధానం చెబుతారు .

శ్రీ కె . జానా రెడ్డి : అధ్యక్షా, ఈ యూజర్‌చార్జీలు తీసివేసే ప్రతిపాదన ఏదన్నా ఉందా అనేది ప్రధానమైనది . ఇటువంటి ప్రతిపాదన ప్రస్తుతం లేదు . కారణం ఏమిటంటే, యూజర్‌చార్జీలు ఏదయితే వినియోగదారులకు ఉపయోగకరమా అనేది ప్రశ్న . ఇది కేవలం ఇసేవ కేంద్రాలలో ఏదన్నా ఒక డాక్యుమెంట్ కావాలంటే, దాని కొరకు ఆఫీసుల చుట్టూ తిరగడం లేకపోతే, బహుదూర ప్రయాణం చేయడం కాకుండా, కేవలం ఇ సేవ కేంద్రాలలో డాక్యుమెంట్స్ కొరకు అప్లయిచేస్తే అవకాశం ఉంటుందనే విధంగాను, ఆ విధంగా ఖర్చు తగ్గించడం ఒక విషయం, రెండవది ట్రాఫిక్ వయొలేషన్ చేసి ఛలాన్ వారు ఇంత డబ్బు కాట్టాల్సిన విషయం ఒకటి . దూరం పోయి కట్టకుండా, కేవలం ఇ సేవ కేంద్రాలలో కడితే, ఖర్చు సమయం కలిసి వస్తుంది . అందుకొరకు ఈ విధంగా పెట్టాము . వినియోగదారులకు దీని వలన ఉపయోగం తప్ప ఎవరికీ నష్టం లేదనే అంశం గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి . రెండవది . స్టేషనరీ ఇవ్వడంలేదనే అంశాన్ని గత కొన్ని సంవత్సరాలుగా అంటే 1950 నుండి కూడా పోలీస్‌స్టేషన్లకు ఎక్కువ డబ్బు, స్టేషనరీ సప్లయి చేస్తున్నారు కానీ సరిపడడంలేదనే ఆవేదన, ఆందోళన గత 50 సంవత్సరాల నుండి కూడా ఉంది . ఈ విషయం గత సంవత్సరం ప్రభుత్వం చాలా కూలంకషంగా పరిశీలించి తప్పనిసరిగా స్టేషనరీకి బడ్జెట్‌లో కొంత ప్రొవైడ్‌చేసి ఇవ్వాలని నిర్ణయించాము . ఆ విధంగా మేము గత సంవత్సరం నిర్ణయం తీసుకున్నప్పటినుండి కూడా దీనికి ఒక సెపరేట్ హెడ్ ఏర్పాటుచేసి తద్వారా డబ్బు పంపిణీ చేయడానికి ముందు ప్రాథమికంగా 9వ నెల నుండి ఒక్కొక్క పోలీస్‌స్టేషన్‌కు ఇన్వెస్టిగేషన్, స్టేషనరీకి కలిపి రు . 2 వేలు, టౌన్ పోలీస్‌స్టేషన్‌కు రు . 3 వేలు, కమీషనరేట్ పోలీస్‌స్టేషన్‌కు రు . 4 వేలు చొప్పున మొదటి విడత విడుదల చేశాము . గత రెండు మూడు

మాసాల నుండి ఈ డబ్బు పోలీస్‌స్టేషన్లకు చేరుతున్నాయి. కానీ ప్రభుతం నిర్ణయించింది రూరల్ పోలీస్‌స్టేషన్‌కు రు. 5 వేలు, టౌన్ పోలీస్‌స్టేషన్‌కు రు. 10 వేలు, కమీషనరేట్ పోలీస్ స్టేషన్‌కు రు. 15 వేలు ఈ విధంగా ఇన్వెస్టిగేషన్, స్టేషనరీ, ఇతర అన్ని ఖర్చులకు సంబంధించి ఇవ్వాల్సి ఉంటుందని ప్రభుత్వం నిర్ణయించి, ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చినమేరకు, మేము హామీ ఇచ్చినమేరకు గత సంవత్సరం నుండి ఈ రు. 2 వేలు, రు. 3 వేలు, రు. 4 వేలు ఇస్తున్నాము. ఇప్పటివరకు ఇని ఈ స్టేషనరీ ఖర్చుగా నిర్ణయించడం, అది ప్రారంభించడం, ఆ తరువాత నిర్ణయించిన ప్రకారం పూర్తిగా ఇవ్వాలని నిర్దేశించుకోవడం అనే విషయం అభినిందించదగినది, ఆహ్వానించదగినది మాత్రమే కాదు, గత 50 సంవత్సరాలలో లేని కొత్త సిస్టం పెట్టినందుకు గౌరవసభ్యులు అభినందించాలి, అమలుచేయమని మాత్రమే అడగండి.

## రజకులకు ఉపాధి

ప్రశ్న నెం. 142 (8889)

సర్వశ్రీ ఎంఏ గఫూర్ (కర్నూలు), నోముల నర్సింహయ్య, టి వీరభద్రం (ఖమ్మం), సున్నం రాజయ్య (భద్రాచలం), పాటూరు రామయ్య(నిడుమోలు), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), కె. లక్ష్మణమూర్తి,(నాగూరు) ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం), కె. వెంకట నరసయ్య (మధిర) – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ రజకులకు ఉపాధి కల్పించడానికి, తిరుమల, తిరుపతి దేవస్థానాలు, వైద్యశాఖ, పోలీసు/జైళ్ల శాఖ, గురుకుల/సంక్షేమ పాఠశాల హాస్టళ్లు వంటి సంస్థలకు నమ్మదగిన నాణ్యమైన వాషింగ్ ఉండేలా చూడడానికి వీలుగా ఈ సంస్థలలో రజకుల పదవులను భర్తీచేసే విషయాని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా ?

ఆ పైన పేర్కొన్న సంస్థలకు సంబంధించిన బట్టలు ఉతికేపనిని తమిళనాడు నుండి వచ్చిన ఒక సంస్థకు కాంట్రాక్టుకు ఇస్తున్న విషయం వాస్తవమేనా ?

ఇ అయితే, ఆ వివరాలు ఏమిటి ? అందుకు గాల కారాణాలేమిటి ?

ఈ అయితే, కాంట్రాక్టు పొందుతున్న సంస్థల దోపిడి నుండి రజకులను రక్షించడానికి అట్టి కాంట్రాక్టు పనిని ప్రస్తుతమున్న రజకుల సహకార సంఘాలకు లేదా ఏర్పాటయ్యే సహకార సంఘాలకు కేటాయించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదా ?

**దేవాదాయ శాఖమంత్రి (శ్రీ జె. రత్నాకర రావు)ః**

శ్రీ జె. రత్నాకర రావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నలో ప్రత్యేకంగా వైద్యశాఖగానీ, పోలీసు శాఖగానీ, జైళ్లశాఖ గానీ ఇవన్నీ నాకు సంబంధించిన శాఖలు కాదు. కనుక కేవలం దేవాదాయ శాఖకు సంబంధించి మాత్రమే సమాధానం చెబుతాను. అది బిసి వెల్ఫేర్‌కు సంబంధించిన సమస్య.

అ ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.

ఆ లేదండీ.

ఇ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ. తిరుమల తిరుపతి దేవస్థానాలు టెండర్లను పిలవడం ద్వారా లెనిన్ వాషింగ్‌ను కాంట్రాక్టు ప్రాతిపదికపై అప్పగిస్తున్నది . టెండర్లలో పాల్గొనవలసిందిగా రజక సంఘాలకు సమాచారం పంపించడమవుతున్నది .

ఉ.9.40

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నాకు మంత్రి గారంటే గౌరవం . కాని వారు వారి శాఖకు సంబంధించినంత వరకూ మాత్రమే సమాధానం చెబుతానంటే, మరి వారు కూడా పార్ట్ ఆఫ్ ది గవర్నమెంట్. మొత్తం ప్రశ్నకు సంబంధించింది కాబట్టి వారిని ఈ విషయంలో ఇబ్బంది పెట్టక తప్పదు. 30 లక్షల మంది కుటుంబాల వారికి మీరు గతంలో రు.150 లక్షలు ఇస్తే, అది ఇప్పుడు రు.20 లక్షలకు వచ్చింది. మీరు ఇచ్చిన సమాధానం ఆ రకంగా వుంటే అన్యాయం . దీనికి నిధులూ లేవు, సమాధానం చెప్పే మంత్రులూ లేరు. మీరు చెప్పినంత మేరకు చాలా స్పష్టంగా వుంది.

" (అ) రజకులకు ఉపాధి కల్పించేందుకు, తిరుమల తిరుపతి దేవస్థానములు, వైద్య శాఖ, పోలీసు/జైళ్ల శాఖ, గురుకుల/సంక్షేమ పాఠశాల వసతి గృహాలకు ఆధారపడదగిన నాణ్యమైన బట్టల పరిశుభ్రత లభించేటట్లు చూచుటకు ఆయా సంస్థలలోని రజకుల పదవులను భర్తీ చేయాలను అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా ? "

ఇంకేముంది సర్, తిరుమల తిరుపతి దేవస్థానంలో పెద్దలందరికీ మేలు, చిన్న వారికందరికీ నష్టాలు. ఆయన పెద్ద వారికి దేవుడు, చిన్న వారికి కాదా ? మీరు చెప్పిన ప్రకారంగానైనా తిరుమల తిరుపతి దేవస్థానంలో మన రజకులకు ఉతకడానికి వీలు వున్నప్పటికీ, ప్రైవేటు వారికి అప్పగిస్తే, ఈ రజక కార్మికులు వారి దగ్గర కూలీలుగా వుండిపోతే మధ్యదళారీలు దోపిడీ చేస్తూ వున్న విషయం మీ నోటీసులో వుందా లేదా ? తమిళనాడులో అని నేను అడిగింది అందుకే. తమిళనాడుకు సంబంధించిన ఒక సంస్థకు అప్పజెప్పడం వల్ల మన రజకులు వారి చేతి క్రింద జీతగాళ్లుగా పనిచేయవలసిన ప్రమాదం ఏర్పడింది. దేవుడు కూడా వారి మీద సీత కన్ను పెడతాడా, రాముడి కన్ను పెట్టడా ? ప్రేమ, అనురాగాలు వారి మీద వుండవా ? తమిళనాడు సంస్థకు ఇవ్వడం న్యాయమా ? పైన పటారం, లోన లొటారం అన్నట్లుగా, దేవుడికి మాత్రం తెల్లగా వుండాలి, రజకులకు మాత్రం పని వుండకూడదు అన్నట్లుగా వుండ కూడదు. దీనికి సంబంధించిన మంత్రులందరూ సమాధానం చెప్పాలి, లేకపోతే సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారిచేతనైనా ఏదో ఒక పద్ధతిలో సమాధానం చెప్పించాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకర రావు : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానంలో దిళ్లు, దుప్పట్లు, టవల్స్, టర్కీ టవల్స్, డోర్ కర్టెన్లు మొదలైన బట్టలను ఉతకడానికి వార్తా పత్రికలలో విస్తృతమైన ప్రచారం గావించడం ద్వారా పేరు పొందిన సంస్థలు, సంఘాలు నుంచి సీలు చేయబడిన టెండర్లను ప్రతి ఏటా పిలవడం జరుగుతున్నది. వార్తా పత్రికలలో టెండరు ప్రకటన ఇవ్వడమే కాకుండా, టెండర్లలో పాల్గొనవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ రజక సంఘాలు, రజక సేవా సహకార సంస్థలు మరియు ఇతర రజక సంఘాలకు లిఖితపూర్వకంగా లేఖలు పంపించడం జరుగుతున్నది.

ఈ ప్రకారంగా టెండర్లలో పాల్గొని కనిష్ట ధర సూచించిన వారికి పనులను అప్పగించడం జరుగుతున్నది. 2007-08 సంవత్సరంలో టెండర్లలో పాల్గొనవలసిందిగా కోరుతూ ఈ దిగువ పేర్కొన్న రజక సమాఖ్యలను, సంఘాలను కూడా ఆహ్వానించడం జరిగింది. వారికి ప్రత్యేకంగా పత్రాలను పంపి వున్నప్పటికీ వారు టెండర్లను పంపించలేదు.

1. ఆంధ్రప్రదేశ్ రజక సంఘం, ఖమ్మం
2. చిత్తూరు జిల్లా వెనుకబడిన తరగతుల సహకార సంఘం
3. శ్రీ బాలాజీ రజక సేవా సంఘం, తిరుమల

టెండరు విధానం ద్వారా పనులను అప్పగించడం కోసం కాంట్రాక్టు నిబంధనలు మరియు షరతుల ప్రకారం తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన బట్టలు ఉతికే పనిని ఏప్రిల్ 27 నుంచి మార్చి 28 వరకూ తిరుచానూరుకు చెందిన వినోద్ కుమార్ రెడ్డి తక్కువ రేటు కోట్ చేసారు కాబట్టి వారికి ఇవ్వడం జరిగింది. వారి ద్వారానే బట్టలు ఉతికే కార్యక్రమం జరుగుతోంది. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి ...

( అంతరాయం )

దేవుడు అందరివాడు, ఏ ఒక్కరి వాడో కాదు. భగవంతుడు మీ దృష్టికి తీసుకువచ్చి ఈ క్వశ్చన్ వేయించారు.

శ్రీ కె. రోశయ్య : సర్, ప్రశ్న వేసింది నరసింహయ్య గారు, జవాబు ఇస్తున్నది రత్నాకర రావు గారు. మరి మధ్యలో నాకు సంబంధం ఏముందని అనుకుంటున్నారేమో. నా డౌట్ ఏమిటంటే, నరసింహయ్య గారికి వెంకటేశ్వర స్వామి మీద భక్తా, లేక ప్రసాదాల మీద భక్తా ?

శ్రీ నోముల నర్సింహయ్య : రోశయ్య గారు పెద్దగా పరిశీలించినట్లుగా లేదు. రాష్ట్రంలో వుండే పూజారుల సంఘానికి ప్రధాన నాయకుడు ఎవరయ్యా అంటే ఏవరో కాదు, నరసింహయ్యే. మీరంతా పోయి దేముడికి మొక్కుతున్నారు, మేము మీకు మొక్కుతున్నాము. మేము ప్రజల బాగోగులను చూసేవాళ్లము. భక్తులకు భక్తులము.

వెంకటేశ్వర స్వామి కాని, రాముడు కాని ఏమి చెబుతారో నాకు తెలియదు కాని రోశయ్య గారికి డౌట్ అవసరం లేదు, మీరు ఏ టెంపుల్‌కు పోయినా, మీ అధికార యంత్రాంగం అంతా వుంటుంది కాబట్టి మిమ్మల్ని గుర్తు పడతారు కాని, నేను వెళితే నన్ను వెంటనే గుర్తు పడతారు, ఎందుకంటే, వారి నాయకుడిని కాబట్టి. నాకు మంచి అవకాశం కల్పించిన రోశయ్య గారికి ధన్యవాదాలు.

వార్తా పత్రికలలో టెండర్లను పిలిచాము, వారు రాలేదు, తమిళనాడుకు సంబంధించిన వారు వచ్చారు కాబట్టి వారికి అప్పజెప్పాము, కారు చౌకగా ఉతికేస్తున్నారని మంత్రి గారు చెబుతున్నారు. రజకుల ఓట్లతో గెలిచింది మనం కాని, తమిళనాడు ఆయన కాదు. వేదాలు చెప్పే వారికి వారసత్వ హక్కు కల్పిస్తూ వారికి చట్టం తెచ్చాము. మరి బట్టలు ఉతికే వాడికి వారసత్వ హక్కు లేదా ? ఇంతకు ముందు వెంకటేశ్వర స్వామి తలుపులు

తీసేవాడు ఒక గొర్రెలు కాసుకునే ఆయన. అతనిని పీకేసారు. అంటే చేతి వృత్తులు వారు ఎవరూ వేంకటేశ్వర స్వామికి పనికి రాడా ?

చిల్లర దేవుళ్లు మాకు, పెద్ద దేవుళ్లు మీకా ? మైసమ్మ, మారమ్మ, పోలేరమ్మ వంటి దేవతల దగ్గరకు పెద్దలంతా వస్తారు. పెద్దమ్మ గుడి దగ్గర ఒకసారి చూడండి. పెద్ద వాళ్లకు వారసత్వ హక్కు ఇస్తారు కాని, మాకు మాత్రం ఇవ్వరా ? తమిళనాడు వారి దగ్గర మేము కూలీ ఎందుకు చేయాలి ? రజకుల తాతలు, తండ్రులు తిరుమల దేవుడి దగ్గరే పనిచేసారు. బట్టలు ఉతికే వారి మీద పక్షపాతమూ, పూజలు చేసే వారి మీద ఇంత ప్రేమ ఎందుకండీ ?

శ్రీ జె. రత్నాకర రావు : అధ్యక్షా, నరసింహయ్య గారు మాట్లాడుతూ, రజకుల మీద వారికి ఎంతో ప్రేమ వున్నట్లూ, మాకు లేనట్లుగాను, వారు వస్తే, మేము ఇవ్వనట్లుగాను వారు చెబుతున్నారు. నేను క్లియర్‌గా చెప్పాను, ఆంధ్రప్రదేశ్ రజక సంఘం, ఖమ్మం వారికి వ్రాత పూర్వకంగా పంపించడం జరిగింది. చిత్తూరు జిల్లాలో వెనుకబడిన తరగతుల సంఘానికి, బాలాజీ రజక సహకార సంఘానికి వ్రాత పూర్వకంగా వ్రాసి పంపించడం జరిగింది. తమిళనాడుకు చెందిన వినోద్‌కుమార్ రెడ్డిగారు టెండరు వేసారు, వారు మన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే. ఆయన తక్కువ కోట్ చేసారు కాబట్టి వారికి ఇచ్చాము తప్ప మరొకటి కాదు. వేంకటేశ్వర స్వామి వారికి అందరమూ భక్తులమే. నోముల నర్సింహయ్య గారికి భక్తి ఎంత వుందో నాకు బాగా తెలుసు. వారి భక్తిని శంకించేది ఏమీ లేదు. రజక సంఘాల వారు వస్తే వారితో మాట్లాడతాము. నర్సింహయ్య గారికి ఏమైనా సమాచారం ఇంకా కావాలంటే, వారికి లిఖితపూర్వకంగా పంపించేందుకు నేను సిద్ధంగా వున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పాను. వివిధ సంస్థలకు సంబంధించి ఉతకడానికి, రజకులకు ఉపాధి కల్పించడానికి, తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క వైద్య శాఖ, పోలీసు, జైళ్లు, గురుకుల సంక్షేమం, హాస్టళ్లు, వీటి అన్నిటికీ సంబంధించి, మంత్రులు సమాధానం చెప్పవలసి వుండగా, నాకు సమాధానం రాలేదు. మిగిలిన మంత్రులు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి గారు సభలో వున్నారు కాబట్టి వారు ఇన్‌వాల్వ్ కావాలని నేను అనను కాని, వారు అర్థం చేసుకోవలసిన అవసరం వుంది.
ఉ.9.50

ముఖ్యమంత్రి గారు కూడా అర్థం చేసుకోవలసిన విషయం నేను మీ ద్వారా విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, మాకంటే ఎక్కువ ప్రేమ మీకు రజకుల మీద ఉంది, మీ బట్టలు తెల్లగా ఉతుకుతున్నారని అంటున్నారు. కానీ రజకులకు సంబంధించి 1997-98 లో రు.150 లక్షలు కేటాయించి రు.90 లక్షలు ఖర్చు పెడితే, 2007-08 లో రు.25 లక్షలు కేటాయించి రు.18 లక్షలు ఖర్చు పెట్టారు, ఇదేనా రజకులపై మీకున్న ప్రేమ? మీరు చెబుతున్న దాంట్లో చాలా గొప్ప విశేషం ఉంది. దయ చేసి మీ ద్వారా మంత్రి గారిని, ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను, మేము రజకులము సార్, ఇప్పటికికూడా ఇల్లు, ఇల్లు తిరిగి బువ్వ అడుక్కుంటాము సార్. అందుకనే మీ ద్వారా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. నేను అనేది ఏమిటంటే అన్నము అడుక్కుని వచ్చి తినే జాతిలో ఉన్నారు మా వాళ్లు అక్కడ బట్టలు ఉతుకుతున్నారు, నేను స్వయంగా వెళ్లి చూశాను. మా రజకు లు ఉతుకుతున్నారు కాబట్టి మా రజకులకు సంబంధించి అదే రేటుకు ఎందుకు ఇవ్వరు? మాకు ఇవ్వండి. తిరుమల తిరుపతి దేవస్థానానికి కోట్ల రూపాయలు అజ్ఞాత భక్తులు ఇస్తుంటే, మా రజక ఫెడరేషన్‌కు కాంట్రాక్టులు ఇవ్వండి.

శ్రీ జె.రత్నాకరరావు : అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు మా రజకులు అంటున్నారు. అట్లేమి కాదు మాకు కూడా రజకులే, మా రజకులే. తమిళనాడు వాళ్లకు దీంట్లో ఏమీ సంబంధం లేదు. రజకులను టెండర్లకు వేయమని కోరుతున్నాను. ఇప్పటికైనా టెండర్లు వేయమనండి, తీసుకోమనండి, మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. అందులో తేడా ఏమీ లేదు. తరువాత రజకులు అడుక్కుతిసే వారు అన్న మాటను విత్‌డ్రా చేసుకోమని మీ ద్వారా కోరుతున్నాను. రజకులు అంటే మాకు డబిడ్డలతో సమానం. వాళ్లను పిలచి భోజనం పెడతాము కాబట్టి అడుక్కుతిసే వాళ్లు అన్న మాటను విత్‌డ్రా చేసుకొనమని కోరుతున్నాను.

MR. SPEAKER : That's enough. Question No.9465 has bee postponed at the request of the Member.

(శ్రీ నోముల నర్సింహయ్య చే సభకు అంతరాయం)

That' enough. You cannot convert into the debate. ఇప్పుడు టెండర్లలో పాల్గొనడానికి అవకాశాన్ని మంత్రి గారు చూపించారు. Now Question No.8938 Minister for Home.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలోని జనాభా దామాషాకు అనుగుణంగా అగ్నిమాపక కేంద్రాలు.......

(అంతరాయం)

Narasimhaiah garu, if you want anything specific please. తొందరగా ముగించండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మాకు రజకుల గురించి మాట్లాడే అవకాశం ఇవ్వండి. అన్నీ తెలిసిన వాళ్లు. తెలంగాణాలోని వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారు మీరు కూడా అట్లా మాట్లాడితే ఎలా సార్?

మిస్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్య గారూ ఒక్క నిముషం వినండి. మీరు అడిగారు కాబట్టి చెబుతున్నాను. మీకు ఈ అంశం పై ప్రజలకు న్యాయం జరగాలి అన్న మాట చెప్పారు. న్యాయం చేసే విషయంలో మంత్రి గారు సమాధానం చెబుతారు. రజకులకు నిజంగా సంపూర్ణంగా న్యాయం చేయడానికి ఈ రోజే బడ్జెట్ చర్చ పెట్టాం. దాంట్లో మనం వివరంగా చర్చించుకొందాం. మీ ఆమోదంతోనే బిల్లు పాస్ కాబోతున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య : నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే టోటల్‌గా అక్కడ మద్రాసు వాళ్లు గానీ, ఇంకెవరైనా గానీ ఉతికించేది మాతోనే, రెడ్డి గారు ఉతకరు కదా. మంత్రి గారు మా ఆడబిడ్డలు అంటున్నారు ఇప్పటికీ మా వాళ్లు ఇంటింటికీ వెళ్లి అన్నము తెచ్చుకొంటున్నారంటే అది అడుక్కునట్టు కాదా? ఈరోజుకైనా సరే వారి కరీంనగర్‌లోనైనా, మా నల్గొండలోనైనా, లేకపోతే మీ నిజామాబాద్‌లోనైనా చూపిస్తాను. లేదంటే మీరు ఏ శిక్ష వేసినా దానికి నేను బాధ్యుడనే. మంత్రి గారు వాస్తవాలు తెలుసుకోవాలి. దయచేసి ఇప్పుడున్న పద్ధతి మార్చి రజకులకే ఇస్తారా, లేదా? పూర్వపు పద్ధతుల ప్రకారం చిత్తూరు జిల్లా రజక ఫెడరేషన్‌కి ఇస్తారా, లేదా? ఖమ్మం లేదా వేరే చోట వద్దు. రజకులకు కనీస వేతనం ఇవ్వాలి.

శ్రీ జె.రత్నాకర్‌రావు : అధ్యక్షా, రజక సంఘాలకు ఇవ్వొద్దనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. రజక సంఘాలు టెండర్లకు వస్తే తప్పకకుండా వాళ్లకు ఇస్తాం. తరువాత అడుక్కు తినేవాళ్లు అన్న పదం వాడటం మంచిది కాదు. రజకులు మీ ఇంటికి కూడా వస్తారు, ఇక్కడ కూర్చున్న సభ్యుల అందరి ఇళ్లకు వస్తారు. అది ఒక సాంప్రదాయం గ్రామాలలో ఉందనే విషయం తమరికి తెలిసిన విషయం.

MR. SPEAKER : No more on this please. Minister for Home.

(అంతరాయం)

You have given four opportunities. That's enough.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ప్రొటెస్టుకి అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER : You want to raise your protest, నాలుగు సార్లు ప్రశ్నలు అడిగిన తరువాత నిరసన తెలపడానికి ఏముంటుంది?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, 30 లక్షల కుటుంబాలు ఉన్న రజకులకు సంబంధించి తిరుమల, తిరుపతి దేవస్థానంలోనే కాకుండా వైద్యశాలలు, పోలీసు, జైలు, గురుకులాలు, హాస్టళ్లలో చిన్న పిల్లలు ఉతుక్కునే పరిస్థితుల్లో లేరు. వీళ్లకు అందరికీ సంబంధించి రజక ఫెడరేషన్‌ని పిలిచి ప్రభుత్వం ఏదైనా ఆలోచన తోటి వాళ్లకు ఇవ్వడానికి కనీస వేతనాలు రావడానికి వాళ్లకు గిట్టుబాటు ఉండడానికి ప్రభుత్వం ఏమన్నా ప్రయత్నం చేస్తుందని భావించాం. కానీ అందర్నీ వదిలి పెట్టారు. నేను లాయర్ని కాబట్టి మీకొక కథ చెప్పాలి. ఏది అడిగినా బే అని చెప్పు అని ఒక వకీలు చెప్పాడట. అయితే కోర్టుకి వెళ్లాక ఏది అడిగినా బే అని చెప్పాడట. వకీలు ఫీజు అడిగినా బే అన్నట్లుంది ఈ సర్కార్ పరిస్థితి. మేము అందరికీ చేస్తున్నాం అని అంటున్నారు, హరితాంధ్ర అంటున్నారు, ఇంకోవైపు నుంచి ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. రజకులకు సంబంధించిన డబ్బు, లక్ష కోట్లలో మాకు వచ్చే డబ్బును కూడా కనీస జనాభా ప్రాతిపదికన కాదు, అవసరాల ప్రాతిపదికన కోట్లాది మందికి బట్టలు ఉతికే వాళ్లకు ఇవ్వలేనటువంటి నిస్సహాయత, ఇది పక్షపాత బుద్ధి. తరతరాలుగా రజకులను ప్రభుత్వం వంచిస్తున్నది. మీరు కూడా వంచించాక మీరు ఎన్నికైన ప్రజా ప్రతినిధి ఎట్లా అవుతారు? పైగా ప్రతిపక్షంలో ఉన్న నాడు పెద్దలు డా.రాజశేఖర్‌రెడ్డి గారు రాష్ట్రం అంతా తిరిగేటప్పుడు వీళ్ల బట్టల అవతారాలు చుశారు. అయినప్పటికీ రజకులకు మేలు చేయలేదు. అందుకని ఈ ప్రభుత్వం ఇంత కర్కశంగా, కఠినంగా దళితులతో సమానమైన రజకుల మీద కరుణ చూపకుండా, వారికి హక్కులు ఇవ్వకుండా దయాదాక్షిణ్యాల మీద బ్రతకేలా చేస్తున్న ప్రభుత్వ పక్షపాత బుద్ధికి నిరసనగా మేము నిరసన తెలుపుతూ, CPM పార్టీ పక్షాన వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ (యం ) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డి గారూ, మీరు కూడా నిరసన తెలుపుతారా? ఇది సింగిల్ సప్లిమెంటరీ. మీరు అసలు ప్రశ్న కూడా అడగలేదు. ప్రశ్న అడుగకుండానే నిరసన తెలపడమేమిటి? అట్లా ఉండదు కదా. ప్రశ్న అడిగిన వాళ్లే నిరసన తెలుపుతారు. నోముల నర్సింహయ్య గారు నాలుగు సార్లు ప్రశ్నలు అడిగారు. నాలుగు సార్లు సమాధానం ఇచ్చారు. Ok, even you want to register your protest, yes. ఉ.10.00 గంటలకు క్వశ్చన్ అవర్ ముగించాలి.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, రజకులు జమిందార్, జాగిర్దారీ వ్యవస్థలు ఉన్నప్పుడు వెట్టి చాకిరీ చేస్తుండే వారు, ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు కూడా ఇళ్లకు వచ్చి అన్నం అడుక్కునే పరిస్థితి ఉంది. లేదు అనే పరిస్థితి లేదు. అలాగే ఇప్పటికీ పల్లెటూళ్లలో బట్టలు ఉతికి, వడ్లు అడుక్కునే సాంప్రదాయాలు ఉన్నాయి. అయితే ఆ వృత్తి ఇప్పటికీ దోపిడీకి గురవుతున్న పరిస్థితుల్లో ఉన్నది. ప్రస్తుత ప్రశ్నకు సంబంధించి తిరుమల, తిరుపతి దేవస్థానంలో కూడా గ్లోబల్ టెండర్లు పిలిచి మద్రాస్ వారు ఇంకా ఎక్కడి వారో వచ్చి టెండర్లలో పాల్గొనే సాంప్రదాయం ఉంటే అక్కడ ఉండే రజకులు ఏమైపోతారు? ఎవరో వచ్చి కాంట్రాక్ట్ తీసుకొంటారు. ఇక్కడి రజకులేమో వాళ్ల దగ్గర జీతగాళ్లుగా, కూలీలుగా పని చేసే దౌర్భాగ్యమైన పరిస్థితి వస్తూ ఉంటే ఇంకా మనది ప్రజాస్వామ్యం, పేదల రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం అని ఎలా చెప్పుకోగలుగుతాం. దీనికేమన్నా విధానం ఉందా? అందువలన దీనికి సంబంధించిన విషయంలో రజకులు ఇవాళ్టికి కూడా నిజంగా వాళ్ల సొంత కాళ్లపై నిలబడి బ్రతకడానికి 60 సంవత్సరాల స్వతంత్ర కాలంలో కూడా ఇంకా వారికి కనీసం పరిజ్ఞానం పెంపొందించడంలో వైఫల్యం చెందాం. అయితే వారికి సహకార సంఘాలు ఉన్నాయి. మంత్రిగారు చెప్పేది ఏమిటంటే సహకార సంఘాలు కూడా టెండర్లలో పాల్గొనవచ్చని చెప్పారు. అయితే పెట్టుబడిదారులు టెండర్లలో పాల్గొంటారు, రజక సంఘాలకు కాంట్రాక్టు రాదు. అందువలన రజక సంఘాలకు మాత్రమే టెండర్లలో పాల్గొనే అవకాశం కల్పించడం ద్వారా ఆ చిత్తూరు జిల్లాకే తిరుమల తిరుపతి దేవస్థానం టెండర్లలో పాల్గొనడానికి అవకాశం కల్పించడం ద్వారా న్యాయం చేయవచ్చు.

మనం ఇదే శాసన సభలో పూజారులకు బిల్లు పెట్టాం. వంశపారం పర్యంగా వారు అర్హులైతే వారికి ఇవ్వాలని చెప్పాం. అదే విధంగా రజకులకు కూడా పూర్తిగా ఎవరైతే ఆ వృత్తి మీదే ఆధారపడ్డారో వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఎందుకంటే ప్రభుత్వం రజకులకు వ్యతిరేకం కాదని చెబుతున్నది, మంచిదే. మీరు దాన్ని నిలుపుకోండి. ఆ వాగ్దానానికి కట్టుబడి ఉండండి. నిలబెట్టుకోండి. మేము మీకు వేరే ఉద్దేశంగా చెప్పడం లేదు. అందువలన రజకుల సమస్య పరిష్కారంలో మంత్రి గారి సమాధానం సరిగా లేనందున, అసంబద్ధంగా ఉన్నందున దానికి నిరసనగా సిపిఐ పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం.

(సిపిఐ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

**ఉ.10.00**

శ్రీ జె.రత్నాకర్ రావు: అధ్యక్షా, రజక సంఘాల వారికి కాని, రజకులకు కాని ఇవ్వకూడదన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేనే లేదు. ఇబ్బంది ఎక్కడుందంటే అక్కడ ప్రతిరోజూ బట్టలుతికే సమస్య వుంటుంది కాబట్టి, ఆ బట్టలు ఆరవలసిన అవసరముంటుంది కాబట్టి, వేలసంఖ్యలో బట్టలుంటాయి కాబట్టి మెషీన్స్ ద్వారా బట్టలు ఆర్పే కార్యక్రమం వుంటుంది కాబట్టి...... ఆ ఉద్దేశంతోనే ఇస్తున్నాం తప్ప వేరే కానే కాదు. రజక సంఘాల వారందరూ సిద్ధంగా వుంటే వారికే ఇవ్వడానికి మేము ఆలోచన చేస్తాము.

MR. SPEAKER: Rest of the Questions except the postponed Questions are deemed to have been answered. (అనుబంధము-1)

MR. SPEAKER: The House is adjourned for ten minutes.

(The House then adjourned at 10.01 AM)

(తేనీరు విరామం అనంతరం సభ ఉదయం 10.19 గంటలకు పునఃప్రారంభమైనది. )
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

********

శ్రీ యం .ఏ. గఫూర్ (కర్నూలు): సార్, మేము ఇంతకు ముందు వాకౌట్ చేసి వెళ్లిపోయాం, మా షార్ట్ నోటీసు క్వశ్చన్ ఏమైంది సార్?

మిస్టర్ స్పీకర్ : అందుకే నేను ఇంతకు ముందు చెప్పాను, I am closing Question Hour at 10.00 a.m. అని చెప్పాను కదా .

శ్రీ నోముల నర్సింహయ్య : అదెలా సార్, ఆవిధంగా చేయడం అన్యాయం సార్. పోనీ జీరో అవరైనా టేకప్ చేయండి.

## ప్రకటన

## శాసనసభ 22వ స్పోర్ట్స్ మరియు కల్చరల్‌మీట్ గురించి

I am to announce to the House that the 22nd Legislators' Sports & Cultural Meet-2008 will be held from 3rd March, 2008 onwards. The Hon'ble Chief Minister will inaugurate the sports event at 5.30 p.m. on 3rd March, 2008 at Lal Bahadur Stadium, Hyderabad followed by Cricket Match between Hon'ble Speaker XI and Hon'ble Chief Minister XI.

All the Hon'ble Members are, therefore, requested to attend the inaugural function and participate in the event.

Now, let us take up Bills.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2008, ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI ANAM RAMNARAYAN REDDY, MINISTER FOR TOURISM ( On behalf of Minister for Municipal Administration and Urban Development): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 2. 2008, ఆంధ్రప్రదేశ్ పుర పాలక శాసనాల (సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI ANAM RAMNARAYAN REDDY, MINISTER FOR TOURISM ( On behalf of Minister for Municipal Administration and Urban Development): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 3. 2008, ఆంధ్రప్రదేశ్ పుర పాలక శాసనాల ( రెండవ సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI ANAM RAMNARAYAN REDDY, MINISTER FOR TOURISM ( On behalf of Minister for Municipal Administration and Urban Development): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 4. 2008, ఆంధ్రప్రదేశ్ పుర పాలక శాసనాల ( మూడవ సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)

SRI ANAM RAMNARAYAN REDDY, MINISTER FOR TOURISM ( On behalf of Minister for Municipal Administration and Urban Development): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008."

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

శ్రీ నోముల నర్సింహయ్య : మేము స్పీకర్‌గారి టీములో ఆడుతాం, ముఖ్యమంత్రిగారి టీములో కూడా ఆడుతాం . మేమ ఏ లెవెల్‌లోనైనా ఆడుతాం . ముందు మా సంగతి చెప్పండి సార్. జీరో అవరైనా టేకప్ చేయండి.

## జీరో అవర్

శ్రీ ఎం.ఎ. గఫూర్: అధ్యక్షా, ఇది ప్రజా సమస్య అనడం కంటే మీ సమస్య అనాలి. ఒక శాసనసభ్యునికి సంబంధించిన సమస్య. శాసనసభకు హాజరవ్వాలని గవర్నర్ గారు ఆదేశిస్తే, మేమంతా ఇక్కడి వచ్చాము. తమరు, శాసనసభకు ఈ పద్ధతిలో రావాలని చెబితే ఆ పద్ధతి ప్రకారం మేము వస్తున్నాము. ఇక్కడ శాసనసభ్యులుంటున్నప్పుడు, నియోజకవర్గాలలో ప్రభుత్వ నిధులతో జరిగేటువంటి పనులకు సంబంధించిన శంఖుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు సంబంధించి కనీసం వారికి తెలియజేయాలి. ఇదిగో ఈ రకమైన అభివృద్ధి కార్యక్రమం ఫలానా రోజున జరుగుతుందని తెలియజేస్తే మేము కూడా పాల్గొనడానికి అవకాశం ఉంటుంది. శాసనసభ జరుగుతున్న కాలంలో అక్కడ అనేక భూమి పూజలు జరుగుతున్నాయి. నేను మీకు వివరాలు కూడా ఇచ్చాను. అక్కడ ఇద్దరు అధికారులున్నారు. ఒక కమీషనర్ చాలా ఎఫీషియంట్, రెండవ వాడు మున్సిపల్ ఇంజనీరు. ఇద్దరూ దళితులే. వాళ్లకు చెప్పిందేమిటంటే, అయ్యా శాసనసభ జరుగుతుంది, మమ్మల్ని ఇబ్బంది పెట్టవద్దు, ఈ రకంగా భూమి పూజలలో పాల్గొంటే మా మీద ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేస్తారు, దయచేసి మీరు ముందుగా డేట్ ఇవ్వండి, మేము అందరికీ తెలియజేస్తాము, ఇంఛార్జ్ మంత్రి గారిని కూడా పిలుస్తామని ........

మిస్టర్ స్పీకర్: గఫూర్ గారు! మీరు ఆల్‌రెడీ నాకు నోటీస్ ఇచ్చారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్: పార్టీలకు సంబంధించిన సమస్య కాదు సార్.

మిస్టర్ స్పీకర్: ఇది పద్దతి కాదు. మీరు ప్రివిలేజ్ నోటీస్ ఇస్తానని అంటున్నారు. జీరో అవర్‌లో ప్రజా సమస్యల గురించి మెన్షన్ చేస్తారని నేను అనుకున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్: మీరు మా రెస్క్యూకి రావాలి. మా హక్కులను కాపాడతామంటేనే మేము ఈ సభలో ఉంటాము. లేకపోతే మేము సభలో ఉండడమే అనవసరం. ప్రజలు '' ఛీ" కొట్టే పరిస్థితి ఉన్నప్పుడు, ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి ఉన్నప్పుడు మేము ఎందుకు ఈ సభలో ఉండాలి? మాకు హక్కులు లేవా? సభ మీరు జరుపుతున్నారు. మేము ఇక్కడికి వస్తున్నాము. అక్కడేమో కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. అధికారులను, ఈ రకంగా చెయ్యకూడదని చెబితే, వాళ్ల ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చి చెబుతున్నారు. అధికారులను ట్రాన్స్‌ఫర్ చెయ్యొద్దనే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంటే, ఈ రాష్ట్రంలో ప్రతిపక్షంలో .........

MR. SPEAKER: You have given notice. మీరు నోటీసు ఇచ్చారు కాబట్టి నేను ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్: నోటీస్ కాదు సార్. దయచేసి, మీరు మా రెస్క్యూకి రండి. శాసనసభ సమావేశాలు జరుగుతున్న కాలంలో శాసనసభ్యునికి ఇంటిమేట్ చెయ్యకుండా, భూమి పూజలు కాని శంఖుస్థాపనలు కాని చెయ్యవచ్చునా? ఆ రకంగా చెయ్యవచ్చని మీరు మాకు రూలింగ్ ఇవ్వండి. మాకు ఏమి అభ్యంతరం లేదు. అప్పుడు ఈ సభలో ఉండాలో బయట ఉండాలో తేల్చుకుంటాము. కాదు, ఆ రకంగా చెయ్యడానికి వీలు లేదంటే, మీరు మాకు ఏ విధంగా రక్షణ కల్పిస్తారో దయచేసి చెప్పండి. ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా, ప్రతిపక్షపార్టీలకు సంబంధించిన శాసనసభ్యులకు ఎలాంటి హక్కులు లేకుండా ప్రతిపక్షాలను ప్రజల దృష్టిలో చులకన చెయ్యడం కోసం ఈ చర్యలకు పాల్పడుతుంది. ఈ రాష్ట్రంలో అధికారులకు ప్రొటోకాల్ గురించి వివరించడమే నేరమా? అధికారుల లక్ష్యం ఏమిటి? దయచేసి మీరు చెప్పండి. సభ జరుగుతున్న కాలంలో శాసనసభ్యులకు ఏమైనా హక్కులున్నాయా? మా జిల్లాలో సామాజిక తరగతికి చెందిన వాడు నియోజకవర్గ ఎం.ఎల్.ఏగా ఉంటే, ఈ కార్యక్రమాలు చేసిన వాడు బ్రతికేవాడు కాదు. నేను మైనారిటీని కాబట్టి, రెండవ తరగతి పౌరుడిగా నన్ను చిత్రీకరిస్తున్నారు. నేను ఏమీ చెయ్యలేననే ఉద్దేశ్యంతో అడుగడుగునా అవమానం పాలు చేస్తున్నారు. దయచేసి మీరు మా రెస్క్యూకి రావాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు కాబట్టి సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: గఫూర్ గారు! మీరు చాలా బాధతో ఉన్నారు. దీంట్లో అనుమానం లేదు. గౌరవశాసనసభ్యులకు ప్రొటోకాల్ నియమాలు ఏ విధంగా ఉంటాయో మనకు స్పష్టంగా రూల్స్‌లో ఉన్నాయి. అంతేకాకుండా, దీనిపైన ప్రివిలేజెస్ కమిటీ కూడా ఉంది. ఆ కమిటీ అనేక సందర్భాలలో సమావేశమై ఈ ప్రివిలేజెస్‌ను ఎక్కడ ఏ విధంగా పాటించాలనేది జి.ఏ.డి వారితో మాట్లాడి తగిన రికమండేషన్స్ ఇవ్వడం జరిగింది. దీంట్లో మీరు స్పెసిఫిక్‌గా ఒక ఇన్సిడెంట్‌ని కోట్ చేశారు. మీ నియోజకవర్గంలో జరిగిన ....

శ్రీ ఎం.ఎ. గఫూర్: ఒకటి కాదు సార్ అయిదు ఇన్సిడెంట్స్ సార్.

మిస్టర్ స్పీకర్: మీరు ఏవైతే ఇన్సిడెంట్స్ కోట్ చేశారో దానికి సంబంధించి ఈరోజే నాకు నోటీసు ఇచ్చారు. Definitely, that will be examined and necessary action would be taken. That is enough.

( సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శ్రీ ఎం.ఎ.గఫూర్‌చే అంతరాయం)

నేను ఏమి చెప్పాను? మీరు ఇప్పుడే నోటీసు ఇచ్చారు.

( సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శ్రీ నోముల నర్సింహయ్య చే అంతరాయం)

నేను ఏమి చెప్పాను. నర్సింహయ్య గారు! that is enough. మీరు కూర్చోండి.

(ఈ సందర్భంగా సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్ద బైఠాయించారు)

Please go back to your seats. మీరు ఇప్పుడే నాకు నోటీసు ఇచ్చారు. దాని పైన ఏ విధంగా చెయ్యాలనేది that will be enquired. దానికి ఒక ప్రొసీజర్ ఉంది.

(ఈ సందర్భంగా సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శాసనసభ్యులచే తీవ్ర అంతరాయం)

All of you are senior Members. Kindly listen to me. శాసనసభ జరిగే సమయంలో ........

(ఈ సందర్భంగా సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శాసనసభ్యులచే తీవ్ర అంతరాయం)
మీరు వినండి. మీకు వినే ఓపిక లేకపోతే ఎట్లా? ఒక్క నిమిషం కూర్చోండి.

(ఈ సందర్భంగా సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శాసనసభ్యులచే తీవ్ర అంతరాయం)
When the House is in session......

(ఈ సందర్భంగా సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శాసనసభ్యులచే తీవ్ర అంతరాయం)
నర్సింహయ్య గారు! నేను చెప్పేది వినండి. When the House is in session, దీని పైన స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. అదేమిటంటే, మండలపరిషత్ మీటింగ్స్ గాని ...........

(ఈ సందర్భంగా సి.పి.ఐ (యం) పార్టీకి చెందిన శాసనసభ్యులచే తీవ్ర అంతరాయం)
ఉ.10.30

మండల పరిషత్ సమావేశాలు గానీ, జిల్లా పరిషత్ సమావేశాలు గానీ పార్లమెంటు, శాసనసభ సమావేశ సమయాల్లో జరపకూడదని, అందుకోసం శనివారం, ఆదివారాల్లో జరపాలని ఆదేశించారు. రెండో విషయం, అభివృద్ధి కార్యక్రమాల విషయంలో it is ongoing. అనేక సందర్భాల్లో గౌరవ శాసనసభ్యులు సభ పూర్తయిన తరువాత వారి నియోజకవర్గాలకు వెళ్లి అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. It is only up to the convenience of the Hon'ble Members. నియోజకవర్గాల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు గౌరవ శాసనసభ్యులను ఆహ్వానించాలని ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నాయి. ఇంకా స్పష్టతతో ప్రివిలెజ్ కమిటీనుంచి మనం కూడా సిఫార్సులు చేశాం. దానికనుగుణంగా సాధారణ పరిపాలనశాఖనుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయి. If there is a violation at any particular instance…….. మీరు ఇప్పుడే ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. This will be examined అని చెప్పాను. Kindly go back to your seats. That is enough.

శ్రీ ఎం .ఏ.గఫూర్: అధ్యక్షా, మాకు చెప్పకుండానే అనౌన్స్ చేస్తున్నారు. కర్నూలులో ఇద్దరు దళిత అధికారులున్నారు సార్.

MR.SPEAKER: It will be examined అని చెప్పాను. కానీ ఇప్పుడు మీరు ఏమి చేయమంటారు? The first thing we do is వారికి ఇన్విటేషన్ వచ్చిందా, రాలేదా అని తెలుసుకొంటామని చెప్పాను. That is enough.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మీరు ప్రభుత్వానికి డైరక్షన్ ఇవ్వండి.

MR.SPEAKER: Narsimhaiah garu, Venkat Reddy garu, there are standing instructions. దీనికి ప్రతిసారీ డైరక్షన్ ఇవ్వడం ఉండదు. Directions are already there. If there is any violation, that will be examined అని చెప్పాను. What more do you want?

(శ్రీ నోముల నర్సింహయ్య నుంచి అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: It is very clear. There is no need to examine. Straight away orders can be given for taking action. It is the privilege of Legislators…….

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, మీరు ఇరవై నాలుగు గంటల్లో సమాచారం తెప్పించుకోవచ్చు.

MR.SPEAKER: I have made it abundantly clear. ప్రతి ఒక్కరి నియోజకవర్గాలకు సంబంధించినంత వరకు మీ హక్కులు మీకున్నాయి. This is not good.

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, మీరు మాకు రక్షణ కల్పించలేకపోతే నేను రాజీనామా చేసి వెళ్లిపోతాను. మమ్మల్ని అవమానిస్తున్నారు. I have been insulted like anything.

మిస్టర్ స్పీకర్ః మీరు ఇప్పుడే నా దృష్టికి విషయాన్ని తీసుకవచ్చారు. దానిపైన యాక్షన్ తీసుకుంటామని చెప్పాను కదా. Please go back.

(INTERRUPTIONS)

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, మేం శాసనసభకు హాజరయ్యేందుకు రావడం తప్పా?

(సభ్యులు పోడియంనుంచి తమ తమ సీట్లకు వెళ్లారు)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ప్రోటోకాల్ వయలేషన్ గురించి సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు అర్థమవుతుంది. There are some set Rules for protocol observation. Wherever that set Rules are flouted, ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే we will definitely take action. శాసనసభ్యులకు సంబంధించి ఎక్కడైనా, ఏ విధమైన వయలేషన్ జరిగినా even privileges get attracted. శాసనసభ్యులతోపాటు కార్పొరేటర్లు కూడా ప్రజాప్రతినిధులే కావున అందరినీ ఇన్‌వాల్వ్ చేయవలసి వస్తుంది. వారి ప్రొటోకాల్ ప్రకారం వారికి తగిన విధంగా ప్రాధాన్యత ఉండడంతో, వారి రూల్ బుక్ ప్రకారం ఫాలో కావాలి. ఏ ఒక్క చోట అయినా వయలేషన్ ఉంటే దయచేసి నాకు చెప్పండి. శాసనసభ్యుల హక్కులకు భంగం కలిగితే ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకరావచ్చు. ప్రివిలెజ్ కమిటీకి తమరు రెఫర్ చేయవచ్చు. ప్రభుత్వంవల్ల ఏమైనా నష్టం జరిగితే, అధికారులవలన ఏమైనా తప్పిదం జరిగితే, ఆ విషయాన్ని మా దృష్టికి తీసుకొస్తే వారిమీద తప్పకుండా చర్యలు తీసుకుంటాం. కావున గౌరవసభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదు. వారి హక్కులు వారికి ఉంటాయని, వారి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తించుకుంటే సమస్య ఉండదు. ఏమైనా వయలేషన్ ఉంటే మా దృష్టికి తీసుకరండి.

(శ్రీ గఫూర్‌నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః గఫూర్‌గారూ, ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టతతో చెప్పడం జరిగింది.

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించాలి. శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పెట్టుకుంటున్నారు. ఆ మధ్యలో అధికారులు ఐదారు కార్యక్రమాలు జరిపారు.

(శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డినుంచి అంతరాయం)
కిరణ్‌కుమార్‌రెడ్డిగారూ, మీరు, నేను శాశ్వతం కాదు.

మిస్టర్ స్పీకర్ః దీనిని ఇంత పెద్ద విషయం చేయాల్సిన అవసరంలేదు. ఇది మీ నియోజకవర్గ సమస్య కాదు కదా. మిమ్మల్ని పిలవలేదని చెప్పలేదు. దానిపైన నేను ఇంతకు ముందుకు కూడా చెప్పాను. ప్రభుత్వంవైపు నుంచి ముఖ్యమంత్రిగారు స్పందించారు. As far as privileges are concerned, we will take action.

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, వరుసగా అనేక కార్యక్రమాలు జరుగుతుంటే మధ్యలో అధికారులు ఏమి చెప్పారంటే – ప్రోటోకాల్ ఇబ్బందులున్నాయి, అధికారులుగా మేం అడకత్తెరలో పడాల్సి వస్తుంది, దయచేసి శాసనసభ సమావేశాల సెలవు రోజుల్లో పెట్టండి, వారు కూడా వస్తారు, లేదంటే మీరు తేదీలు ఖరారుచేస్తే, వారికి సమాచారం అందిస్తామని చెబితే, నగరపాలక సంస్థ ప్రజాప్రతినిధులు తమను అధికారులు అవమానపరచారని రాజీనామా పత్రాలు తీసుకొచ్చిన వెనువెంటనే అధికారులను బదిలీ చేస్తే ఎలా? అధికారులు ప్రోటోకాల్ పాటించడం తప్పయితే, శాసనసభ్యులను సంప్రదించాలనడం తప్పు అయితే, శాసనసభ్యులను కూడా పిలవాలి అనడం తప్పు అయితే ఎలా సర్. గౌరవ ముఖ్యమంత్రిగారు సభా నాయకులు. ఈ రకంగా.........

మిస్టర్ స్పీకర్ః గఫూర్ సాబ్, మీరు చెప్పిన విషయాలపైన ముఖ్యమంత్రిగారు it will be examined అని చెప్పారు. Please leave it here.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి(వాయల్పాడు)ః అధ్యక్షా, ఆనవాయితీ ప్రకారం జీరో అవర్‌లో రియాక్ట్ కారు. శాసనసభ్యులకు సంబంధించి సభ్యులు ఆందోళనగా ఉన్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఇప్పుడు ఏదైనా సమస్య ఉంటే ప్రివిలెజ్ కమిటీకి పంపించండి. లేకపోతే మీరు చర్య తీసుకోండి. శాసనసభ్యులకు హక్కులు ఉన్నట్లే కార్పోరేటర్లకు, మండల ప్రెసిడెంట్లకు, జడ్పీటీసీలకు అందరికీ కూడా హక్కులు ఉంటాయి, ప్రోటోకాల్ ఉంటుంది. అవన్ని ఫాలో కావాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఏమైనా అతిక్రమణ ఉంటే మీ దృష్టికి తీసుకరమ్మనండి. It will be taken care of. Let us go into the business.

(శ్రీ నోముల నర్సింహయ్య మాట్లాడేందుకు అవకాశం ఇవ్వమని కోరసాగారు)

MR.SPEAKER: That is enough. The matter is over. Narsimhaiah garu, what is this? ఇంత స్పష్టత వచ్చిన తరువాత కూడా మీరు మాట్లాడితేనే ఫైనల్ అంటే ఎట్లా? We have to close it. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ఏమి చెప్పారు? He has made it very clear that if there is any violation that will be taken care of . ప్రివిలెజ్ అట్రాక్ట్ అయితే that will be examined. This is not a good practice. You are a senior Member. Is this the way? Where are we heading? మనం ప్రజల గురించే మాట్లాడడానికి ఇక్కడ ఉన్నాం . ప్రజాసేవకులుగా మన హక్కులు వయలేట్ అవుతున్న సందర్భంలో దానికి కావలసిన అధికారాలున్నాయి. అవన్నీ పరిశీలిస్తామని చెప్పారు. మీరు కూడా నోటీసు ఇప్పుడే ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు చర్య తీసుకుంటామని చెప్పారు. ఈ విధంగా ఆందోళన చేయడంవల్ల it serves no purpose.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఒక్క నిమిషం ఇవ్వమని కోరుతున్నాను.

MR.SPEAKER: You are so insisting……

(INTERRUPTIONS FROM SRI NOMULA NARSIMHAIAH)

It is not good……

SRI NOMULA NARSIMHAIAH: I am forced to do like this. మా ఆందోళనను మీరు గమనించాల్సిన అవసరముంది. గఫూర్‌గారు చెప్పినట్లు కార్పోరేటర్లను వారి ఇష్టం వచ్చినట్లు సమయం కేటాయించమని చెప్పారు. శాసనసభ్యులు నేను అసెంబ్లీలోనే కూర్చుంటాను అనడంలేదు. వారంరోజుల ముందుగా తెలియజేస్తే సమావేశాలకు వస్తానంటున్నారు. శనివారం, ఆదివారం పెట్టమని చెప్పడంలేదు. కార్పోరేటర్లు ఆంధ్రదేశం అంతా మాదే అన్నట్లుగా చెప్పుకున్న పరిస్థితుల్లో కార్పొరేషన్‌ను మేమే శాసిస్తామని చెప్పుకుంటున్నారు. ఎవరూ శాశ్వతం కాదు.

MR.SPEAKER: Now that is enough. Please sit down. మీరు చెప్పారు కదా!

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, ఇది ఒక వ్యక్తి సమస్య కాదు.

ఉ.10.40

ః ముఖ్యమంత్రిగారు కమ్యూనిస్టులు నాకు మిత్రులు అని చెబుతారు. వారికి మిత్రులమో కాదో ఈ చర్యలను బట్టి అర్థమవుతుంది. కేంద్రంలో మీ ప్రభుత్వాన్ని ఇప్పటికి కూడా కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని ముందు పెట్టి మీరు కొన్ని తూట్లు పొడుస్తున్నా ప్రజల కోసం అవమానాలు భరించి ప్రజా అవసరాల కోసం లౌకికవాదం కోసం పని చేస్తూ ఉంటే మా నియోజక వర్గాలలో కూడా ఈ రకమైన ద్వంద్వ నీతి ఏర్పాటు అవుతుంటే మీరు గమనించకుండా ఏమీ పట్టకుండా ఉన్నారు. దేశంలో కమ్యూనిస్టుల వల్ల మీరు అధికారంలో ఉన్న విషయం గమనించడం లేదా?

మిస్టర్ స్పీకర్ ః మీరు ఏ విషయానికి వెళుతున్నారు?

శ్రీ నోముల నర్సింహయ్య ః మాకు చాలా అవమానం జరుగుతున్నది. దామోదర్‌రెడ్డి గారు, నేను ఒక కార్యక్రమానికి వెళితే ......

MR.SPEAKER : Where are we heading? Narasimhaiah garu, I have taken note of it.

శ్రీ నోముల నర్సింహయ్య ః అక్కడ అవమానం జరిగిందని మేమంటే, జైపాల్‌రెడ్డిగారు రెండు చేతులు జోడించారు. ఏమిటి సార్ ఇదంతా? ఎవరి కోసం ఇది? అంటే కమ్యూనిస్టులను కూడా మీరు సహించలేరు. కమ్యూనిస్టుల వల్ల కేంద్రంలో అధికారంలో ఉన్నారు, రాష్ట్రంలోకి కూడా అధికారంలోకి వచ్చారు. మీరు మా తరువాత మేము లేకుండా అధికారంలోకి వచ్చి రాజ్యం ఏలండి, మీ ఇష్టమొచ్చిన పని చేయండి. ఇదేమి పద్ధతి సార్?

MR.SPEAKER : Narasimhaiah garu, please sit down. The matter is taken note of.

శ్రీ పల్లా వెంకటరెడ్డి (మునుగోడు0) : అధ్యక్షా, మా మునుగోడు నియోజక వర్గం పూర్తిగా మెట్ట వ్యవసాయం మీద ఆధారపడి, విద్యుత్తు మీద ఆధారపడ్డ నియోజక వర్గం. గత బడ్జెట్ సమావేశాల్లో కూడా విద్యుత్తు కొరత తీవ్రంగా ఉన్నది, ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కువగా ఉన్నాయి, వాటన్నిటికి కావలసిన ట్రాన్స్‌ఫార్మర్లు వేయాలని గత శాసనసభ సమావేశాల్లో కూడా విజ్ఞప్తి చేశాము. కానీ ఇప్పటికీ పూర్తి కాలేదు. చాలా ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి, వాటన్నిటిని రెగ్యులరైజ్ చేసి అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు కూడా ఇవ్వాలి. అలాగే ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అయిన తరువాత రిపేర్లు చేయడానికి వారం రోజులు పడుతున్నది. ఈ ట్రాన్స్‌ఫార్మర్లు కాలి పోయినప్పుడు వారం రోజుల పాటు ట్రాన్స్‌ఫార్మర్లు లేకపోతే రైతులు వ్యవసాయం నష్టపోతారు, పంటలు ఎండిపోతాయి. అందువలన అక్కడ రోలింగ్ స్టాక్ అదనంగా పెంచాలని గతంలో కూడా చెప్పాము. కానీ ఇంతవరకు పాటించలేదు. కాబట్టి రోలింగ్ స్టాక్ పెట్టాలి. నిన్న, మొన్న సంక్షేమ పాఠానికి మీరు పిలిపించారు. మండల హెడ్ క్వార్టర్లలో విద్యుత్తు లేక విద్యార్థులు పరీక్షల సమయంలో బాగా ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందువలన ఈ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని సాయంకాలం కరెంటు పోకుండా పిల్లలు చదువుకోవడానికి అవకాశం ఉండేలా ఈ విద్యుత్తు సమస్యను విద్యుత్ శాఖామంత్రిగారు సీరియస్‌గా ఆలోచించి ఈ మనుగోడ నియోజక వర్గంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు సూచించిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడతాము.

جناب محمد مقتدا ءخاں: اسپیکر صاحب! وائن شاپس کے بارے میں آپ سے میری درخواست ہے کہ حیدرآباد سٹی میں پان کے ڈبوں سے زیادہ وائن شاپس کھلتے چلے جارہے ہیں۔ عدالت، مسجد، تعلیمی ادارے، دواخانے، ایسی جگوں پر، اور کم سے کم مندر، مسجد کے دوسو میٹر دور وائن شاپس کو اجازت دینے کا قانون ہے اور گورنمنٹ کی پالیسی ہے، لیکن اس کو ignore کرکے مسجد، مندر اور تعلیمی اداروں کے قریب اس کی اجازت دی جارہی ہے۔ جیسا کہ پتھر گٹی مسجد کے بازو ایک شراب کی دوکان ہے اور ہائی کورٹ کے قریب قلی قطب شاہ اسٹیڈیم کے بازو ایک شراب کی دوکان ہے، وجے نگر کالونی میں اسکول کے پاس شراب کی دوکان ہے۔ آصف نگر میں ایک کالونی میں، جس سے قبل وہاں ایک فنکشن ہال تھا جس کا نام پریت فنکشن ہال تھا، اس کو بار اینڈ رسٹورنٹ میں تبدیل کردیا گیا۔ اس کی وجہ سے کالونی والوں کا بہت objection ہے کہ بار اینڈ رسٹورنٹ کی وجہ سے وہاں پر لوگوں کو بہت تکلیف ہورہی ہے، اور شام میں لوگ پی کر کالونی میں دھوم مچارہے ہیں، اور پولیس بھی وہاں ٹھہر کر تماشا دیکھ رہی ہے۔ لہذا میں آپ سے گذارش کروں گا کہ اس فنکشن ہال کی جگہ جو بار اینڈ رسٹورنٹ کی اجازت دی گئی ہے، اس کو cancel کیا جائے، کیونکہ اس مقام پر ایک پرائیویٹ اسکول اور کالونی ہے۔ اسی طرح سے گڈی ملکاپور کے پاس جو وائن شاپس ہیں ان کے سامنے پبلک کو بٹھا کر شراب پلائی جارہی ہے۔ وہاں پر سلم کی بنڈیاں رکھنے کی وجہ سے لوگوں کو آنے جانے میں دشواری ہورہی ہے، خصوصاً خواتین کو وہاں سے گذرنے میں بہت تکلیف ہورہی ہے۔ اسی طرح کا حال ملے پلی چوراستہ کا ہے۔ سبزی منڈی، کاروان میں بھی اسی طرح کا معاملہ ہے۔ میرے علاقہ میں تقریباً 25-30 دوکانیں ایسی ہیں جہاں پر اوپن بار ہیں، یعنی لوگ سڑک پر آزادی سے شراب پی رہے ہیں جس کی وجہ سے عوام کو آنے جانے میں تکلیف ہورہی ہے، اور خواتین کو وہاں سے گذرنے میں کافی دشواری کا سامنا کرنا پڑرہا ہے۔ بارہا نمائندگی کرنے کے بعد پولیس اور اکسائز ڈپارٹمنٹ اس سلسلہ میں کوئی دلچسپی نہیں لے رہے ہیں۔ اس لئے میری آپ سے گذارش ہے کہ آپ اس پر توجہ دیں اور جلد سے جلد اس مسئلہ کو حل کریں، اور غیر قانونی طور پر جو شراب خانے چل رہے ہیں، ان کو بند کرنے کے اقدامات کریں۔ میری آپ سے گذارش ہے کہ آپ ان شراب خانوں کے licences کو cancel کریں۔

جناب رام ریڈی دامودر ریڈی: اسپیکر صاحب! Hon'ble Member نے جو باتیں بتائیں ہیں، میں نے ان کو نوٹ کرلیا ہے، اور اکسائز منسٹر کو pass on کردوں گا۔ آصف نگر اور وجے نگر کالونی میں بار اینڈ رسٹورنٹ فنکشن ہال میں کھلا ہے کہہ کر بتارہے تھے۔ ایسے ہی پرائیویٹ اسکولس کے قریب وائن شاپس کے کھلے رہنے کے بارے میں بتارہے تھے، میں concerned اکسائز منسٹر صاحب کو بتادوں گا۔

శ్రీ జి.కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో హోమ్‌గార్డుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. హోమ్‌గార్డులు ఈనాడు వెట్టిచాకిరీ చేస్తున్నారు. పోలీస్‌శాఖలో సిబ్బంది కొరత, ఇతర సమస్యల పరిష్కారం కోసం హోమ్‌గార్డులను ఉపయోగించు కుంటున్నాము. పూర్తిస్థాయి పోలీస్ సిబ్బందిగానే వ్యవహరిస్తున్నారు. హోమ్‌గార్డులు చనిపోతే కంపెన్సేషన్ ఇవ్వడం లేదు, ఇన్స్యూరెన్సు లేదు, వారి మీద ఆధారపడిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారి జీతం రోజుకి రు.100/- వారికి సెలవులు ఉండవు, ఏ రోజైనా డ్యూటీకి హాజరు కాకపోతే ఆ వంద రూపాయలు కూడా కట్ చేస్తున్నారు. సెలవు పెట్టినా జీతంలో కోత విధిస్తున్నారు. వారిని పోలీస్ ఇన్‌స్పెక్టర్లు జీపు డ్రైవర్లుగా, ఇళ్లలో పని వారుగా, పోలీస్‌స్టేషన్లలో టీలు అందించే వారుగా ఉపయోగించుకుంటున్నాము. రాష్ట్రంలో 26 వేల మంది హోమ్ గార్డులు ఉన్నారు. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఈ హోమ్‌గార్డులు అందరినీ ఫోర్త్ క్లాస్ కేటగిరీ క్రింద రెగ్యులరైజ్ చేయాలి. వారు అదనపు డ్యూటీ చేసినప్పుడు అలవెన్సు కూడా ఇవ్వడం లేదు. బస్‌పాస్ వసతి లేదు. క్యాజువల్ లేబరుకి కూడా ప్రావిడెంట్ ఫండ్ అడుగుతున్నాం, మన ప్రభుత్వంలో పని చేస్తున్న హోమ్‌గార్డులకు పి.ఎఫ్. సౌకర్యం లేదు, షాపులలో పని చేస్తున్న వారిని పి.ఎఫ్. లేకుండా జీతాలు ఇవ్వడానికి లేదని మనం ఒత్తిడి చేస్తున్నాం. కాబట్టి ఈ వసతి హోమ్‌గార్డులకు కల్పించాలి. అంతేకాకుండా వారికి యూనిఫామ్‌లు కూడా లేవు. యూనిఫామ్‌లను కూడా ఇప్పించాలని కోరుతున్నాను. వారికి కనీసం సెలవులు ఇవ్వాలి. వారికి తెల్లరేషన్ కార్డు ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలి. స్పెషల్ డ్యూటీ టైములో టి.ఏ. ఇవ్వడం లేదు, డిస్పెన్సరీల్లో కూడా హెల్తుకి సంబంధించి వారికి అవకాశం కల్పించడం లేదు. కాబట్టి వీరికి ఒక సమగ్రమైన చట్టం తీసుకు వచ్చి, పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ఈ హోమ్‌గార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అన్నీ రకాలుగా వారికి ఆదుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు కిషన్‌రెడ్డి గారు చెప్పిన హోమ్‌గార్డుల విషయం నోట్ చేసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత హోమ్‌శాఖామాత్యుల దృష్టికి తీసుకు వెళ్లి వాటికి సరియైన పరిష్కారం చేసే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుంది.

ఉ. 10.50

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): ఇది స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌కి సంబంధించింది. కరీంనగర్ జిల్లాలో ఉర్దూ మీడియం స్కూళ్లలో దాదాపు 207 టీచర్ పోస్టులు అవసరం ఉన్నాయి. అవి భర్తీ చేయాలి. బండలింగాపురం గ్రామంలో ఎస్.ఎస్.సి సెంటర్ కావాలని అడిగాము. ముఖ్యమంత్రిగారికి చెప్పాము. సి.బి.ఎస్. వెంకట రమణగారితో, సుబ్బారావుగారితో మాట్లాడారు. పరీక్షలు త్వరగా ప్రారంభం అవుతాయి. ఎస్.ఎస్.సి సెంటర్ బండలింగాపురంలో వేయాలి. పెద్దాపూర్‌లో రెసిడెన్షియల్ స్కూల్ ఉంది. టీచర్స్ లేరు. క్రిస్టియన్ మైనారిటి విషయం గురించి చెప్పదలచాను. మైనారిటి స్కూల్ గురించి లాజరస్‌గారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్: జీర్ అవర్‌లో ఒక్కటే అడగాలి. ఇన్ని ఏమిటి?

శ్రీ కొమిరెడ్డి రాములు: అక్కడ టీచర్స్ లేరు. ఉన్న వారికి ఆరునెలల నుండి జీతాలు లేవు. ముఖ్యంగా బండలింగాపూరంలో సెంటర్ కావాలని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డిః గౌరవ సభ్యులు శ్రీ రాములుగారు స్కూల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి చెప్పారు. అవి నోట్ చేసుకోవడం జరిగింది సంబంధిత శాఖామంత్రిగారికి ఈ విషయాన్ని తెలియచేసి దానికి సరైన సమాధానం సభ్యులకు అందచేయడం జరుగుతుంది.

శ్రీ జి. ముకుందరెడ్డి (పెద్దపల్లి) కరీంనగర్ జిల్లాలో ఎస్ఆర్ఎస్‌పి ఆయకట్టు క్రింద ఉన్న 'డి-83, డి-86' కాలువల క్రింద చివరి ప్రాంతాలలో ఉన్న రైతులు అంతా నీటి వసతి లేక తీవ్రంగా బాధ పడుతున్నారు. అక్కడకి నీరు చేరకుండా ఇబ్బంది పడుతున్నారు. ఇది మేజర్ ఇరిగేషన్ శాఖామాత్యులకు సంబంధించిన విషయం. తమ ద్వారా వారికి మనవిచేసేదేమంటే, ఈ వాటర్ రెగ్యులరైజేషన్ లేనందువల్ల పంట పొలాలు దెబ్బతినే పరిస్థితి ఉంది. రెండు మూడు రోజులకు ఆన్ అండ్ ఆఫ్ సిస్టంలో అయినా నీరు ఇచ్చి పంటలు కాపాడుకునేలా చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకరరావుః ఇది మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించింది. ఎస్ఆర్ఎస్‌పి., ఆయకట్టుకి సంబంధించి మాట్లాడారు. సంబంధిత మంత్రిగారికి చెప్పి తగు చర్యలు తీసుకుంటాము.

Mrs Christine Lazarus : Thank you, Speaker Sir, there is influx of lot of Kashmir people particularly in Falaknuma and around the areas that have come into the city and they are also going around to begging in all the areas. I wish to submit through you, something should be done immediately. Particularly woman in that places they are having a lot of troubles. They are coming and meeting in my house. I said about bringing it to the notice of the House, and I request the Hon'ble Chief Minister to see that they are sent back to the Kashmir, and certainly make the right answer for it.

DR.J.GEETA REDDY: Sir, I noted it and certainly make sure that she will get the right answer for that.

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డి (నర్సపూర్) ః సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కి సంబంధించిన హమాలీ కార్మికుల సమస్య. దాదాపు రాష్ట్రంలో 430 మండలాలలో స్టాక్ పాయింట్స్‌లో 7,600 మంది హమాలీ కార్మికులు పని చేస్తున్నారు. 20 సంవత్సరాల నుండి పని చేస్తున్నప్పటికీ పండగలు, ప్రభుత్వ సెలవులతో నిమిత్తం లేకుండా రోజు 12 గంటలూ పని చేస్తున్నా కార్పొరేషన్ నుండి సరైన గుర్తింపు లేదు. తీవ్ర ఇబ్బందులకు గరవుతున్నారు. వీరికి ఏదైనా ప్రమాదం జరిగినా వైద్య సదుపాయాలు అందలేని పరిస్థితిలో వారున్నారు. ప్రైవేట్ కంపెనీల్లో ఇ.ఎస్.ఐ., గుర్తింపు కార్డులు ఉండి ప్రావిడెంట్ ఫండ్ మొదలైనవి ఉంటాయి. సివిల్ సప్లైస్ లో వీరు పని చేస్తున్నారు కాబట్టి ఆ విధంగా వీరికి గుర్తింపు కార్డులు ఇచ్చి ఇఎస్ఇ.,పిఎఫ్ వర్తింప చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. వీరికి కూలి లెక్క కట్టి ఇస్తున్నారు. ఆ విధంగా కాకుండా కార్పొరేషన్ ద్వారా అటెండర్‌కి జీతం ఉన్నట్లుగా ప్రతి నెలా జీతం ఇవ్వాలని కోరుతున్నాను. రోజూ బరువులు మోయడంవల్ల ఎక్కువ రోజులు పని చేయలేకపోతున్నారు. వారికి వృద్ధాప్య ఫించను, ఉండడానికి ఇళ్ల స్థలాలు కేటాయించి వారి సమస్యలు తీర్చవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, జీరో అవర్‌లో మాట్లాడిన అంశాలకు మాకు జవాబు రావడం లేదు. తప్పకుండా ఈ సమస్యలు పరిష్కరించి తిరిగి జవాబు వచ్చేటట్లు చూడాలని కోరుతున్నాను.

డా.జే. గీతారెడ్డిః వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తిలియచేస్తాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు): జనాభాలో 50 శాతం ఉన్న మహిళల సమస్య. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళల గురించి మాట్లాడదలచాను. మహిళల టాయిలెట్స్ విషయం. గతంలో గ్రామాల అవతల టాయిలెట్స్ కట్టేవారు. ఈ రోజు గ్రామాలు పెరిగి ఊరి మధ్యకు రావడం దాని వల్ల దు ర్వాధం రావడం వల్ల సుప్రీంకోర్టులో ఒకరు ఛాలెంజ్ చేస్తే, సుప్రీం కోర్టుఆర్డర్స్ పాస్ చేయడంవల్ల టాయిలెట్స్‌ని డెమాలిష్ చేయాలని అధికారులు చాలా ఉత్సాహంతో వాటిని కొట్టివేయడం జరిగింది. దాని ప్లేస్‌లో వేరే చోట రీప్లేస్‌మెంట్‌గా ఇండివిడ్యువల్ లెట్రిన్స్ శాంక్షన్ చేయడం లేదు. ముఖ్యంగా ఈ టాయిలెట్స్ కొట్టినా, వారికి కమ్యూనిటి లెట్రిన్స్ కట్టించలేదు. మహిళలు రోజూ ఉదయం చాలా బాధపడుతున్నారు. చాలా దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యంగా 8వ తేదీ ప్రపంచ మహిళా దినోత్సవం మనం సెలబ్రేట్ చేసుకుంటున్నాము. ఎంతో పెద్ద బడ్జట్ పెట్టాము. కర్నూలు జిల్లాలో 630 టాయిలెట్స్ పడగొట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి విన్నవించుకున్నాము. వారు ఇక్కడే ఉంటే బాగుండేది. ప్రస్తుతం సభలో లేరు. దీని మీద వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటే బాగుంటుంది. అసలు ఇది ఏ మంత్రిగారు చెప్పాలో తెలియడం లేదు. పంచాయితీరాజ్ డిపార్టమెంటో, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటో దేని క్రిందకు వస్తుందో అర్థం కావడం లేదు. ఆర్‌డబ్ల్యుఎస్.,డిపార్ట్‌మెంట్ అయినా దీనికి స్పందించాలని కోరుతున్నాను. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం రాంనారాయణరెడ్డి: గౌరవ సభ్యులు ప్రతాపరెడ్డిగారు అడిగింది, కమ్యూనిటి లెట్రిన్స్ ఆర్‌డబ్ల్యుఎస్., క్రిందకు వస్తుంది. సదరుమంత్రిగారికి ఈ సమాచారాన్ని తీసుకువెళ్ళి జవాబు చెప్పే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాము.

MR.SPEAKER: There are two subjects 1) Rajiv Arogya Sree scheme 2) Raising prices of Petrol, Diesel and Essential Commodities. Both these subjects are listed under Rule 344. But, they are postponed for tomorrow. So, it will be taken up on tomorrow. ఈ మూడవ రోజు వెల్ఫేర్ బడ్జట్‌ని మనం తీసుకుందాము. అయితే ఒక్కసారి ఈ బడ్జట్‌లో ఏ అంశాలు ఉన్నాయో చదివి వినిపిస్తాను. మూడవ రోజు వెల్ఫేర్ బడ్జట్‌లో ఈ రోజు, Housing, Social Welfare, Tribal Welfare, Back Ward Class Welfare, Minority Welfare, and Women Development and Child Welfare. ఇవన్నీ వెల్ఫేర్స్‌కి సంబంధించి చర్చ ఉంది.

## 2008-09 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై మూడవ రోజు ఓటింగు.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ): మా పార్టీ నుండి ఇద్దరం మాట్లాడతాము. కొన్ని విషయాల మీద నేను మాట్లాడతాను. తరువాత మా సభ్యులు మాట్లాడతారు. బడ్జట్‌లో ఇప్పుడు ప్రాజెక్టుల తరువాత హౌజింగ్‌కి రెండవ ప్రాధాన్యత ఉంది. బడ్జట్ కేటాయింపులలో మా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పి ప్రకటించడం జరిగింది. కానీ ఈ సంవత్సరం కేటాయించిన బడ్జట్‌లో చూసినట్లయితే కేటాయింపులు తగ్గించారు. దీనిని ఈప్రభుత్వం గమనించవలసిన అవసరం ఉంది. గృహ నిర్మాణానికి సంబంధించి 2007-08లో నాన్‌ప్లాన్ బడ్జట్ క్రింద రు.6,50,91,026 కోట్లు కేటాయించారు. ప్లాన్ క్రింద రు.4,793 కోట్లు కేటాయించారు. మొత్తం రు.5,444 కోట్లు బడ్జట్‌లో కేటాయించారు.

ఉ. 11.00

2007 వసంవత్సరం నుండి 2008 జనవరి వరకు మొత్తం ఖర్చు చేసినటువంటి డబ్బు రు. 1839.69 కోట్లు మాత్రమే. ఈ సంవత్సరం ఇంకా రెండు మాసాలలో ముగుస్తుంది. ఈ రెండు నెలలో మిగతా డబ్బు ఏ విధంగా ఖర్చు చేస్తారు? ఎందుకని ఈ పనులు నత్తనడక నడుస్తున్నాయి? మేము అడిగేదానికి సమాధానం చెప్పవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది. ఇందిరమ్మ ఫేజ్ 1 లో రూరల్ ఏరియాలకు 17.85 లక్షల గృహాలు, అర్బన్ ప్రాంతాలలో 1.90 లక్షల గృహాలు మొత్తం 19.75 లక్షల ఇళ్లు మంజూరు ఐతే 2008 వసంవత్సరం 5 ఫిబ్రవరి నాటికి 11.86 లక్షల గృహాలు మాత్రమే పూర్తి అయినాయని బడ్జెట్‌లో తెలియజేశారు. 7.89 లక్షల ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయని చెబుతున్నారు. ఈ 11.86లక్షలలో కూడా పూర్తిఅయినాయని చెబుతున్నారు కానీ అది సరైనది కాదు. ఇందులో చాలా అవకతవకలు ఉన్నాయి. మీరు చెప్పిన లెక్కల ప్రకారం ఎందుకు 7.89 లక్షల ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయి?దానికి తగిన కారణాలేమిటని మీరు ఎప్పుడైనా సీరియస్ గా ఆలోచించారా? రోజు కూలీమీద ఆధారపడి పని చేసే పేదవారు ఇండ్ల నిర్మాణం చేసుకోలేకపోతున్నారు. కొద్దో గొప్పో ఆర్థిక స్తోమత ఉన్నవారు అప్పోసొప్పో చేసి ఇండ్లు కట్టుకొంటున్నారు తప్ప నిజంగా అర్హులైనటువంటి పేదవారు మాత్రం ఇండ్ల నిర్మాణం చేసుకోలేని పరిస్థితి వస్తోంది. ఇందిరమ్మ ఫేజ్ 2 లో రూరల్ ఏరియాలో 22.92 లక్షలు, అర్బన్ ఏరియాలో 2.79 లక్షలు మొత్తం 25.71 లక్షల గృహాలు మంజూరు చేస్తే , ఇప్పటివరకు 38,308 గృహాలు మాత్రమే పూర్తయినాయని చెబుతున్నారు. మీరు ఎంతో ప్రతిష్టాత్మకంగా చెబుతున్న ఈ పథకంలో ఇంకా వివిధ నిర్మాణ దశలలో 5,68,656 ఇండ్లు ఉన్నాయి. మూడవ దశ ఇందిరమ్మ గృహాలు కూడా ప్రారంభమయినాయి. ఇవి ఎప్పటికి పూర్తవుతాయి? దీనికి గల కారణాలేమిటనేది మీరు ఆలోచించవలసి ఉంది. ఇందిరమ్మ గృహాల నిర్మాణం పూర్తవ్వాలంటే మోడల్ హౌసెస్ కట్టించాలి అని అనేక సందర్భాలలో డి.డి .ఆర్.సి మీటింగులలో, శాసన సభలలో పదే పదే ప్రతిపక్ష శాసనసభ్యులము, అధికారపక్షంలో కూడా కొందరు శాసనసభ్యులము చెప్పాము. ఈ మోడల్ హౌసెస్ కట్టడానికి గ్రామాలలో 85వేల రూపాయలైతే, పట్టణ ప్రాంతాలలో లక్ష రూపాయలవుతున్నాయి. కేంద్రప్రభుత్వం సూచనలు కూడా చేసింది. సిమెంటు , స్టీలు , ఇసుక, ఇటుక, లేబర్ ఛార్జీలు పెరిగాయి. పెరుగుతున్న ధరలకనుగుణంగా యూనిట్ కాస్ట్ పెంచే విషయంలో పది వేల రూపాయలు ఇస్తామన్నారు. తరువాత 20శాతం, 30 శాతం ఇప్పిస్తామన్నారు. కానీ ఎక్కడా కూడా బ్యాంకర్లు ముందుకు వచ్చి 10,15 శాతానికి మించి లోన్ ఇచ్చిన పరిస్థితి కనిపించడంలేదు. ఈ కారణంగానే ఇండ్ల నిర్మాణమనేది పూర్తిగా వెనుకబడుతోందనే విషయం గమనించవలసి ఉంది. ఇందిరమ్మ ఫేజ్ 3 లో 2008-09 సంవత్సరంలో ఇండ్లు లేని వారందరికీ సంపూర్ణంగా ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. కానీ 2008-09 వసంవత్సరపు బడ్జెట్ లో ఈ రంగానికి కేటాయింపులు చాలా తగ్గించారు. అంతకు ముందు సంవత్సరం, గత సంవత్సరం బడ్జెట్ తో పోల్చుకుంటే ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఇళ్ల నిర్మాణానికి, ఇళ్ల స్థలాలను కేటాయించడానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించడం జరిగింది. రూరల్ పర్మినెంట్ హౌసింగ్ ప్రోగ్రామ్, అర్బన్ పర్మినెంట్ హౌసింగ్ స్కీము, ఇందిరా ఆవాస్ యోజన, జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ డెవలప్‌మెంట్ , ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ అండ్ స్లమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఇలా అనేక పేర్లతో ఈ స్కీమును అమలు చేస్తున్నారు. అయితే యూనిట్ కాస్ట్ పెంచకుండా, బ్యాంకర్లతో లోన్ ఇప్పించకుండా ఉంటే ఏ స్కీముకూడా ముందుకు తీసుకువెళ్లలేరు. 2007-08 బడ్జెట్‌లో ఇండ్ల స్థలాల కొరకు రు.500 కోట్లు, కాలనీల అభివృద్ధి కొరకు రు.500 కోట్లు మొత్తం వెయ్యి కోట్లు కేటాయించారు. కానీ ఈ సంవత్సరం 2008-09 బడ్జెట్‌లో చూస్తే ఇండ్ల స్థలాల అభివృద్ధికి

రు.454 కోట్లు మాత్రమే కేటాయించారు. రు.546 కోట్లు కత్తిరించారు. దీనిపై బడ్జెట్‌ను పెంచాలి తప్ప తగ్గిస్తే ఈ స్కీము ఎలా ముందుకు పోగలగుతుందో మీరే ఆలోచించాలి. భవిష్యత్తులో ఇండ్ల స్థలాలను ఇచ్చేటువంటి పరిస్థితిఈ ప్రభుత్వానికి ఉందో లేదో అని అనుమానించే పరిస్థితి వస్తోంది. పక్కాగృహాల నిర్మాణంలో కూడా తీవ్రమైన అవినీతి చోటు చేసుకుంటోంది. అనేక ప్రాంతాల నుండి, అనేక జిల్లాల నుండి అవినీతి ఆరోపణలు వచ్చాయి. రాష్ట్రం మొత్తం మీద ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో వివిధ స్థాయిలలో సుమారు వంద కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని సమాచారం ఉంది. ఈ అవినీతిని అదుపు చెయ్యకపోతే ఈ పథకం ముందుకు వెళ్లదని ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ నాడు ప్రభుత్వం ఇచ్చే డబ్బు నిర్మాణ వ్యయంలో సగానికి సగం కూడా సరిపోదు. ఉదాహరణకు మా మిర్యాలగూడ మండలంలో 1500 ఇళ్లు మంజూరైతే కేవలం 70,80 ఇళ్ల కంటే ఎక్కువ కట్టుకునే పరిస్థితి లేదు . కేవలం బేస్‌మెంట్ లెవల్ వరకు రు. 25 నుండి రు.30 వేల రూపాయలు ఖర్చు కావడం జరుగుతోంది. బేస్‌మెంట్ లెవల్ వరకు కట్టుకొని పేదవాళ్లు అయ్యా, మీకో దణ్ణం, మీ ఇండ్లకో దణ్ణం, ప్రభుత్వం ఇచ్చే డబ్బు ఏమాత్రం సరిపోవడం లేదు ఇంతకుమించి మాకు శక్తి లేదు అని అంటున్నారు. మేము ఏ విధంగా నచ్చజెప్పినా కూడా వారు ఇండ్లు కట్టుకోడానికి ముందుకు రావడం లేదు. ప్రస్తుతం ఈ గృహ నిర్మాణాలకయ్యేటువంటి ఖర్చు కూడా లెక్క వేస్తే సిమెంటు బస్తా ధర రు.115 నుండి 220 రూపాయలవరకు పెరిగింది. ఇనుము టన్నుకు రు.22,000 నుండి రు. 34,000రూపాయల వరకు పెరిగింది.

ఉ.11.10

గ్రనైట్ మెటల్ 750 రూపాయలు నుంచి 1020 రూపాయల వరకు పెరిగింది. ఇటుక ఒక్కింటికి 1.50 నుంచి 2.50 రూపాయలకు పెరిగింది. ఎనామిల్ పెయింట్ లీటర్ 120 రూపాయలు నుంచి 180 రూపాయల వరకు పెరిగింది. మేస్త్రీ కూలి 125 రూపాయల నుంచి 160 రూపాయలకు పెరిగింది. ఇతర కూలీలకు 80 రూపాయల నుంచి 120 రూపాయల వరకు పెరిగాయి. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ మాత్రం ఇవాళ పెంచలేదు. ప్రభుత్వం 25 వేల రూపాయలు ఇస్తున్నారు ఇప్పుడు 51 వేల రూపాయలు అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి 3,200 రూపాయలు ఇప్పిస్తున్నాము అన్నారు. 7 వేల రూపాయలు సబ్సిడీ ఇప్పిస్తామని అన్నారు. ఇవి అన్ని కరెక్టుగా వచ్చినా కూడా సరిపోదు అనేటటువంటి పరిస్థితి వున్నది. ఈ ఇళ్ల నిర్మాణం ఈ రాష్ట్రంలో మొదటి దశ, రెండవ దశ, మూడవ దశ అని పెట్టుకున్నారు. ఈ లక్ష్యం నెరవేరాలంటే ఖచ్చితంగా యూనిట్ కాస్టు పెంచాలి. గ్రామీణ ప్రాంతాలలో అయితే 80 వేలరూపాయలు, పట్టణ ప్రాంతాలలో అయితే లక్ష రూపాయలకు పెంచాలి. బ్యాంకర్సు నుంచి ఇప్పించే రుణాలు అన్నీ కూడా సక్రమంగా సరైన టైమ్‌లో వాళ్లకు అందించే ఏర్పాటు చేయాలి. అదే విధంగా పేమెంట్సుకు మీరు 3 డిపార్టుమెంట్సు పెట్టారు. ఎంపిడిఒ, ఎంఆర్ఒ, హౌసింగ్, వీళ్ల నుంచి పేమెంట్సు చేస్తావున్నారు. ఈ డిపార్టుమెంట్సు దగ్గర సమన్వయం లేక పేమెంట్సు సరిగా జరగడం లేదు. పేమెంట్సు ఇచ్చే దగ్గర అవినీతికి పాల్పుడుతున్నారు. అందుకని వాళ్లకి టైమ్ టు టైమ్ ఏ విధంగా పనులు చేస్తారో ఆ విధంగా పేమెంట్సు కూడా సక్రమంగా చేయాలి . ఇళ్ల స్థలాలు కేటాయించిన దగ్గర అక్కడ మౌలిక సదుపాయలు లేవు. నీరు, రోడ్లు , కరెంటు సౌకరాలు లేక 20,30 ఎకరాలు ఎక్వైర్ చేసి ప్లాట్సు చేసి మీరు ఇళ్లు మంజూరు చేసి ఇళ్లు కట్టుకోండని మీరు పంపిస్తున్నారు. ఊరికి 2,3 కిలో మీటర్ల దూరంలో, పట్టణాలలో అయితే 4,5 కిలోమీటర్ల దూరంలో మీరు ఈ కాలనీలు ఇవ్వడం అనేది జరుగుతోంది. అక్కడ నీరు లేకపోతే గోడలు ఎట్లా కట్టుకోగల్గుతారు? క్యూరింగ్ ఏ విధంగా చేయగల్గుతారు. అక్కడకు మెటీరియల్ తీసుకోవడానికి రోడ్ల సౌకర్యం లేకపోతే ఏ విధంగా తోలుకోగల్గుతారు. అందుకని తక్షణమే నీరు, రోడ్డు, కరెంటు సౌకర్యం ఏర్పాటు చేస్తే వాళ్లు ఇళ్ల

నిర్మాణం చేసుకోడానికి అవకాశం వుంటుంది. ఆ రంకంగా మీరు ఏర్పాటు చేస్తే అక్కడ మాత్రమే ఇళ్ల నిర్మాణం జరుగుతుంది తప్ప ఇంకొకటి కాదు. మీరు ప్రాజెక్టుల తరువాత ఇళ్ల నిర్మాణానికి మేము ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నారు. దానికి అనుగుణంగా చిత్తశుద్ధితో ఇళ్ల నిర్మాణం ,పూర్తి కావాలంటే మీరు అందరు కూడా ఆలోచించాలి. నిజమైన కూలి మీద ఆధారపడేటటువంటి కూలివాడు ఇళ్ల నిర్మాణం చేసుకోలేకపోతున్నాడు. కొద్దోగొప్పో ఆర్థిక స్తోమత ఉన్న వాళ్లు మాత్రమే ఇళ్లు కట్టుకోల్గుతున్నారు తప్ప మరొకటి కాదు. కాబట్టి మీరు చాలా సీరియస్‌గా ఆలోచించుకోవాలి. ఈ సంవత్సరం ఎన్నికలు రాబోతున్నాయి. ఈ మొదటి దశ ఇళ్లు పూర్తి కాలేదు. రెండవ దశ ఇళ్లు మొదలు కాలేదు. మూడవ దశ ఇళ్లు అనేది ఎన్నికల తరువాత అయ్యేటటువంటి పరిస్థితి వుంటుంది తప్ప ఇంకొటి కాదు. ఈ మొదటి దశ, రెండవ దశ, మూడవ దశ, ఈ ఇళ్ల, నిర్మాణం అనేది సమగ్రంగా జరగాలంటే వాళ్లకి సరైనటువంటి సరిపోయేటటువంటి పద్ధతిలో మీరు యూనిట్ కాస్టు పెంచండి, బ్యాంక్ రుణాలు ఇప్పించండి, టైమ్ టు టైమ్ వాళ్లకి పేమెంట్సు మీ అధికారులతోటి ఇప్పించండి, వాళ్లకి మౌలిక సదుపాయలు కల్పించండి. అప్పుడు మాత్రమే ఇళ్ల నిర్మాణం ముందుకు పోతుంది తప్ప ఇంకొకటి కాదు. దీని విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. మీరు ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అంత అప్రదిష్టపాలయ్యే అటువంటి పరిస్థితి కూడా వుంటుంది. ఇళ్ల నిర్మాణ విషయంలో మీరు అప్రద్రిష్ట పాలవుతారా? లేకపోతే ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించి ప్రతిష్టతెచ్చుకుంటారా? ప్రభుత్వమే ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. గత 20,25 సంవత్సరాల క్రితం పెంకుటిళ్లు ప్రభుత్వ పరంగా మంజూరు అయినాయి ఇళ్ల నిర్మాణం కూడా జరిగింది. ఎన్.టి.ఆర్ ప్రభుత్వంలో వెయ్యి, రెండు, 5 వేలరూపాయలకు పెంకుటిళ్లను పేద వాళ్లు కట్టుకున్నారు. వాళ్లు ఏమంటారు అంటే మాకు కొత్త ఇళ్లు అవసరం లేదు, గోడలు అన్ని గట్టిగా ఉన్నాయి, పెంకులు అన్నీ పగిలిపోయాయి పెంకులు అన్నీ తీసి వేసి స్లాబ్ వేసుకుంటాము. ప్రతి ఇంటికి 20 వేల రూపాయలు ఇచ్చినట్లయితే పెంకులు తీసివేసి స్లాబ్ వేసుకుంటామని పేద వాళ్లు అందరు అంటున్నారు. మొత్తం ఇల్లు పడగొట్టుకోండి మీకు కొత్త ఇల్లు ఇస్తామని ప్రభుత్వం చెబుతావున్నది. మేము కూలి మీద ఆధారపడే వాళ్లము మాకు కొత్త ఇల్లు అవసరం లేదు ఇంజనీర్లను పంపించండి మా గోడలు స్టాండర్డుగా వుంటేనే వాటి రిపేరు కొరకు ప్రతి ఇంటికి 20 వేలరూపాయలు మీరు ఇప్పించండి అని పేద వాళ్లు కోరుకుంటున్నారు. ఈ విషయం గౌరవ మంత్రి బొత్సా సత్యనారాయణ దృష్టికి అనేక సార్లు మేము తీసుకువెళ్లడం జరిగింది. దీంట్లో ఫ్రాడ్ జరుగుతుందని మేము ఇవ్వడం లేదని చెబుతూవున్నారు. ఫ్రాడ్ జరగడం అనేది ఎక్కడైనా వుంటుంది, మన బుద్ధి బాగుండాలి. మనం చిత్తశుద్ధితో పనిచేస్తే ఎక్కడ ఫ్రాడ్ జరగకుండా మనం చూసుకోగల్గుతాము. బుద్ధి బాగా లేకపోతేనే ఎక్కడైనా కూడా ఫ్రాడ్ జరగడానికి అవకాశం వుంటుంది. కాబట్టి మీరు ఆ పేరుతోటి ఆపకుండా తక్కువ ఖర్చుతోటి ఎక్కువ మంది పేద వాళ్లకి న్యాయం జరిగేటటువంటి పద్ధతులో ఆ నిర్మాణం జరుగుతోంది. ఒక నెల రోజుల లోపలే కప్పు తీసివేసి స్లాబ్‌వేసుకొని ఇల్లు పూర్తి చేసుకోగల్గుతారు, మీ ప్రభుత్వానికి పేరు వస్తుంది. పే ద వాళ్లకి ఎంతో ఉపయోగం జరుగుతుంది. ఇళ్ల నిర్మాణం విషయంలో నెలకు ఒకసారి 15 రోజులకు ఒకసారి అధికారులు, శాసన సభ్యులతోటి రెవ్యూ సమావేశాలు చేయవలసిన అవసరం వున్నది. తరచుగా రెవ్యూ జరపడంవల్ల ఇళ్ల నిర్మాణం ఎందుకు కుంటుపడుతుందో ఏమిటి అని చెప్పి అర్థం చేసుకొని వాటిని సరిదిద్దినట్లయితే అవి పూర్తి కావడానికి అవకాశం వుంటుంది. దాంట్లో అవినీతి జరగకుండా అరికట్టడం మౌలిక సదుపాయలు కల్పిచండి, ఈ రకమైన చర్యలు చేపట్టడంవల్ల ఇళ్ల నిర్మాణం అనేదీ పూర్తి అవుతుంది. లేకపోతే ఇళ్లనిర్మాణం మీరు అనుకున్న ప్రకారంగా ముందుకుపోయే పరిస్థితి వుండదని చెబుతున్నాను.

ఉ. 11.20

ఈ లోపాలను సవరించి, వీటిని సరిదిద్ది ముందుకు తీసుకొని వెళ్లినప్పుడే ఇళ్ల నిర్మాణం ముందుకు పోతుంది, తప్ప నిజమైనటువంటి పేద వారికి న్యాయం జరగాలంటే మీరు సూచించినటువంటి చర్యలు చేపట్టడం ద్వారానే న్యాయం జరుగుతుంది తప్ప ఇంకొకటి కాదు. మీరు గుర్తించి మీరు ఆ రకంగా చేపడుతారని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తున్నాను. అదే విధంగా ఈ రోజు మైనారిటీ ప్రజల సమస్యల విషయానికి వస్తే సిక్కులు గాని, ముస్లింలు గాని, క్రైస్తవులు గాని, వీళ్ల సంక్షేమానికి కావాలసినటువంటి పద్దతులలో వాళ్ల యొక్క సమస్యలు పరిష్కరించడానికి బడ్జెటులో కేటాయింపులు ఆ రకంగా కనిపించడం లేదు. చాలా తక్కువగా బడ్జెటులో కేటాయింపులు చేయడం జరిగింది. వాళ్ల ఆస్తులు మాత్రం మనం ప్రభుత్వ అవసరాల కోసం అమ్ముకుంటున్నాము. వక్ఫ్ బోర్డు సంస్థల ఆస్తులు గాని, ఇతర సంస్థలు గాని, మన ప్రభుత్వ అవసరాలకు ఆ ఆస్తులు అమ్ముకొని వేల కోట్ల రూపాయలు ఈ రోజు ఖజానా మనం ఏర్పాటు చేసుకొని ఇతర అవసరాలకు ఖర్చు చేయడమనేది జరుగుతుంది. కాని, మైనారిటీ ప్రజల యొక్క సంక్షేమం కొరకు, వాళ్లకు కావలసినటువంటి లోన్స్ ఇప్పించే విషయంలో గాని, సబ్సిడీలు ఇచ్చే దానిలో గాని, ఈ బడ్జెటులో ఏ రకమైనటువంటి అదనపు కేటాయింపులు లేవు. పైగా తగ్గించినట్లుగా కనిపిస్తుంది తప్ప ఇంకొకటి కాదు. రాష్ట్ర జనాభాలో 11 శాతం మంది మైనారిటీ ప్రజలు మన రాష్ట్రంలో వున్నారు. 2008-2009వ సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులు చూస్తే, ప్లానింగ్ బడ్జెటు చూస్తే రూ. 177 కోట్లు ప్లాన్‌లో చూపించారు. రూ. 4,02, 85,000 నాన్ ప్లాన్ బడ్జెటు చూపించారు. మొత్తం రూ. 1,81,02,85000. మీరు మొత్తం బడ్జెటులో చూపించడం జరిగినది. మైనారిటీల విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు రూ. 80 కోట్లు. ట్యూషన్ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ రూ. 35 కోట్లు. మైనారిటీ బాలికల రెసిడిన్షియల్ స్కూల్స్‌కు రూ. 10 కోట్లు. మసీద్, చర్చిల రిపేర్లకు రూ. 5 కోట్లు. క్రిస్టియన్స్ బిల్ గ్రేట్‌మిల్ ఏజెన్స్‌కు రూ. 2 కోట్లు. ముస్లీం సమూహిక వివాహాల కొరుకు రూ. 5 కోట్లు. ముస్లీం ఆర్థిక, సామాజిక పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రజల యొక్క వారిని రూ. 40 కోట్లు. ఈ విధంగా మీరు బడ్జెటులో చూపించారు. రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు సంస్థలు 35,000 వున్నాయి. వీటి రిపేర్లు, రెమ్యూనరేషన్ గాని, పొటెన్షియల్ కానివ్వండి అభివృద్ధికి కేవలం రూ. 12.50 కోట్లు కేటాయించడం జరిగింది. చాలా పెద్ద ఎత్తున వీళ్లకి అవసరం వున్నది. యంఎల్ఏలు కూడా సంబంధింత మంత్రులకు లెటర్స్ పెట్టుకొవడం జరిగింది. వాళ్ల మసీద్ నిర్మాణం కొరకు గాని, చర్చిలకు గాని, షాదిఖానాలకు కానివ్వండి అనేక చోట్ల డిమాండు వున్నది. మైనారిటీలు ప్రజలు 11 శాతం మంది వున్నారు. మంత్రి గారిని ఎప్పుడు అడిగినా కూడా బడ్జెటు లేదని చెప్పడం జరుగుతుంది. మైనారిటీ ప్రజల యొక్క సంక్షేమం కొరకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. గత ప్రభుత్వాల కంటే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పుతున్నారు. కాని, ఈ కేటాయింపులు చూస్తే, మరి అరకొరగా వున్నాయి. వాళ్ల యొక్క సంక్షేమం వాళ్లకు అవసరం వున్నవి అన్ని కూడా అభివృద్ధి చేయాలంటే, ఈ రకమైనటువంటి కేటాయింపులతో సరిపోయేది కాదు. అదనంగా మీరు ప్రత్యేకంగా కేటాయించవలసి వుంది. ప్రతి నియోజక వర్గంలో కూడా మైనారిటీ ప్రజలు వున్నారు. యంయల్ఏలు అడుగుతున్నారు. వాళ్ల సంక్షేమం కొరకు, వాళ్ల జీవన పరిస్థితులు మెరుగుపరడానికి కావలసినటువంటి పద్దతులలో బడ్జెటులో అదనంగా కేటాయించవలసిన అవసరం వుంది. చర్చిలు, గురుద్వారాలకు కేవలం రూ. 3 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ రూ. 3 కోట్ల ఎక్కడ సరిపోతాయి? అనేక ప్రాంతాల నుంచి డిమాండ్ వున్నది. అనేక మంది ఆడుగుతున్నారు. దీన్ని రూ. 3 కోట్లు కాకుండా రూ. 10 కోట్లు అయినా అదనంగా పెంచవలసినటువంటి అవసరం వుంది. వక్ఫ్ బోర్డు ఆస్తుల అభివృద్ధికి కేవలం రూ. 1.30 కోట్లు మాత్రమే కేటాయించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్ముకోవడం

మన పని. వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్ముకొన్న దానిలో నుంచి కనీసం 10 శాతమైన కేటాయించండి. వేల కోట్ల రూపాయలు ఈ రోజు వాళ్ల ఆస్తులు అమ్ముకొని ప్రభుత్వం ఖజానాని తయారు చేసుకోవడం జరుగుతున్నది. ఇతర అవసరాలకు వాడుకుంటున్నాము. వాళ్లు ఆస్తులు ఎక్కడెక్కడైతే అమ్మారో, దానిలో 10 శాతమైన వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడానికి మరి ఆ రకంగా కేటాయించినట్లైతే చాలా వరకు న్యాయం జరుగుతుంది. రూ. 1.30 కోట్లు అయితే ఏ మాత్రం సరిపోవు. కనీసం ఇంకా రూ. 10 నుంచి 15 కోట్లు అయిన దీనికి కేటాయించవలసినటువంటి అవసరం వుంది. షాదిఖానాలకు రూ. 3 కోట్లు కేటాయించారు. ఎక్కడ సరిపోతాయి సార్? తెలంగాణా జిల్లాల్లో, కోస్తా జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ముస్లీం మైనారిటీలు వున్నారు. షాదిఖానాలు వారికి తప్పనిసరిగా అవసరం. ప్రతి నియోజక వర్గంలో కూడా యంయల్ఏలను అందరు అడుగుతున్నాను. కాబట్టి ఈ షాదిఖానల కొరకు ప్రత్యేకంగా ఏమంటే ఇప్పుడు వున్నటువంటి పరిస్థితులలో వారికి ఉపయోగపడే పద్ధతులలో వారికి నిర్మాణం చేయాలంటే కనీసం రూ. 20 కోట్లు అయినా కేటాయించవలసిన అవసరం వుంది. మిగతా మైనారిటీ ప్రజలకు కూడా వారి యొక్క సంక్షేమం కొరకు రోజు మైనారిటీ ముస్లీం మహిళలకు కొన్ని లోన్స్ ఇప్పిస్తున్నామని చెబుతున్నారు. కాని, ఎక్కడ లోన్స్ ఇవ్వడం లేదు. వాళ్లు ఆఫీసుల చుట్టు తిరుగుతున్నారు. వాళ్లకు ఇవ్వవలసినటువంటి సబ్సిడీలు ఇవ్వడం లేదు. మైనారిటీ ప్రజలను ఉద్ధరిస్తున్నామని చెప్పి గత ప్రభుత్వాలు గాని, ఈ ప్రభుత్వం గాని, పదే పదే చెప్పడం తప్ప ప్రాక్టికల్‌గా వచ్చేసరికి వాళ్ల యొక్క సంక్షేమం కొరకు వారి అవసరాలు తీర్చడానికి విద్య విషయంలో గాని, ఉద్యోగాలు ఇప్పించే విషయంలో గాని, బ్యాంక్ రుణాలు ఇప్పించే విషయంలో గాని, వారికి సబ్సిడీలు ఇప్పించే విషయంలో గాని, వాళ్లకు సంబంధించిన ఆస్తులు కాపాడేటటువంటి విషయంలో గాని, ఏ మాత్రం కూడా శ్రద్ధ చూపించడం లేదు. మీరు ఈ విధంగా కాకుండా, ప్రత్యేకంగా ముఖ్య మంత్రి గారు ఆ మైనారిటీ ప్రజలకు సంబంధించినటువంటి సమస్యలపైన ఎప్పటికప్పుడు ఆ సంబంధిత మంత్రులతోటి, అధికారులతోటి సమావేశం జరిపి వారికి నిజంగా న్యాయం జరుగాలంటే, ఏ విధమైనటువంటి చర్యలు చేపట్టాలి? ఏ విధంగా బడ్జెటు కేటాయింపులు చేయాలి. ఒక ప్లాన్ ప్రకారంగా, ఒక చిత్తశుద్ధితోటి, మాటలు చెప్పి, చేతులు దులుపుకోవడం కాకుండా, ఏదో ఉపన్యాసాల వరకే మనం పరిమితం కాకుండా, ఆచరణలో ఖచ్చితంగా మైనారిటీ ప్రజలకు న్యాయం జరగడానికి వారి సంక్షేమం కార్యక్రమాలకు తగిన ప్రాముఖ్యత ఇచ్చి, ఆ విధంగా చూడవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం బడ్జెటులో ఆ రకమైనటువంటి కేటాయింపులు కని పించడం లేదు. చాలా తక్కువగా కేటాయించారు. ఒక సంవత్సరంలో ఎన్నికలు రాబోతున్నాయి. మైనారిటీ ప్రజలను నిర్లక్ష్యం చేస్తే, మీరు కూడా మైనారిటీలో పడిపోతారు.

అందుకనే మైనారిటీ ప్రజలను ఏ మాత్రం కూడా నిర్లక్ష్యం చేయకండి.. వాళ్లందరూ కూడా ఈ రోజు ఆలోచిస్తున్నారు. మా ఆస్తులు అయితే అమ్ముకుంటున్నారు. మా బాగోగులు చూడడం లేదని చేప్పేసి, ఈ రోజు ఆ రకంగా ఆలోచిస్తున్నారు. ఇప్పటికైనా మీరు దానిని దృష్టిలో పెట్టుకొని, గమనించి మీరు మైనారిటీ ప్రజల యొక్క సమస్యలను, వారి సంక్షేమం గురించి మీరు ఆలోచించి, వారికి కావలసినటువంటి వారి అవసరాలు తీరేటటువంటి పద్ధతులలో పెద్ద ఎత్తున బడ్జెటు కేటాయించవలసినటువంటి అవసరం వుంది. దీనిని కూడా మీరు సీరియస్‌గా ఆలోచించాలని కోరుతూ, ఈ మిగుతా డిమాండ్స్ మా గౌరవ సభ్యులు తర్వాత మాట్లాడుతారు. మేడమ్, నేను ఈ రెండింటి వరుకే పరిమితమై, నేను మట్లాడుతూ ముగిస్తున్నాను.

ఉ.11.30

శ్రీమతి ఎస్.స్వర్ణ సుధాకర్ (అమరచింత)ః అధ్యక్షా, బడ్జెట్ ప్రవేశపెడుతున్నారంటేనే, ఖచ్చితంగా ఎంతోకొంత భారం ప్రజలపై పడటమన్నది ఎన్నో సంవత్సరాలుగా జరుగుతున్న ప్రక్రియ. కానీ, కాంగ్రెస్ పార్టీ 2004లో అధికారం చేపట్టిన తరువాత అందుకు భిన్నంగా జరగడం రాష్ట్ర ప్రజలందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతుందన్నది ఎవ్వరూ కాదనలేని నిజం. ఒకసారా? రెండుసార్లా? వరుసగా ఐదవసారి కూడా ఎటువంటి కొత్త పన్నులు విధించకుండా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత మన ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ కొణిజేటి రోశయ్య గారికే దక్కింది. అధ్యక్షా, అక్షయ పాత్ర రోశయ్యగారి చేతిలో ఉందో లేక ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి చేతిలో ఉందో తెలియదు కానీ, దశాబ్దకాలంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిపై దుష్ప్రభావాన్ని చూపిన రెవెన్యూ లోటును పూడ్చి అభివృద్ధిని రెండంకెల సంఖ్యకు అంటే 10.37 శాతానికి పెంచి రాష్ట్ర ప్రజలకు ఎంతో ఊరట నిచ్చినందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రిగారికీ, గౌరవనీయ ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ రోశయ్య గారికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. బడ్జెట్‌లో డిమాండ్స్ పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

హౌసింగ్ విషయానికి వస్తే ఒక సామెతను గుర్తుంచుకోవాలి. ఇల్లు కట్టి చూడు. పెళ్లి చేసి చూడు. అంటే ఇల్లు కట్టడమన్నా, పెళ్లి చేయడమన్నా ఈ రెండూ కూడా చాలా శ్రమతో మరియూ ఖర్చుతో కూడుకున్న పనులే. సామాన్యుడికి ఇల్లు కట్టుకోవడమనేది ఓ అందమైన కల. ఆ కలలను నిజం చేసే బాధ్యతను ముఖ్యమంత్రిగారు స్వీకరించి రాష్ట్రంలో ఏ ఒక్క గుడిసె కన్పించకూడదని, అందరికీ పక్కాగృహాలు కావాలన్న చక్కని కాన్సెప్ట్‌తో ఇందిరమ్మ ఆదర్శగృహాల పేరిట ఓ బృహత్ కార్యక్రమాన్ని చేపట్టారు.

అధ్యక్షా, గతాన్ని మర్చిపోయిన వారికి భవిష్యత్ ఉండదని ఓ మహానుభావుడు చెప్పారు. ఇక్కడ సభలో ఉన్న సభ్యులందరూ ఒక్కసారి గతంలోకి తొంగిచూస్తే 2004 లో జరిగిన ఎన్నికల్లో గెలిచిన తరువాత ఏ గ్రామానికి వెళ్లినా, మాకు ఇళ్లు కావాలి, పెనన్స్ కావాలీ అంటూ వందలమంది చుట్టుముట్టి రిప్రజెంటేషన్స్ ఇచ్చేవాళ్లు. ఆ ప్రజల మధ్య నుంచి బయటపడటమంటే జనసంద్రంలోంచి బయట పడినట్లే ఉండేది. ఇల్లు కావాలన్న వాళ్లందరితోనూ తప్పకుండా ఇళ్లిస్తాం, ముఖ్యమంత్రి గారికి చెప్తాం అంటూ హామీలను గుప్పించేవాళ్లం . కానీ మనసులో ఒకే అనుమానం మాత్రం మదిలో ఉండేది. 60 సంవత్సరాలుగా ఎందరో ముఖ్యమంత్రులు మరారు. ఇన్ని సంవత్సరాలుగా జనాభాలో సగభాగానికి కూడ ఇళ్లివ్వలేక పోయారు. ఇప్పుడు ఒక్కసారిగా ఇన్ని లక్షల మందికి ఇళ్లను ఎలా ఇవ్వడం అనిపించింది. ప్రజల అవసరాన్ని గుర్తించిన మన ముఖ్యమంత్రిగారు మనసున్న మంచి మనిషిగా స్పందించి, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పేరిట పక్కాగృహాలు మంజూరు చేసి ముఖ్యమంత్రి అంటే ఇలా ఉండాలి సుమా, అని అందరిచే ప్రశంసలందుకుంటున్న మాట ఎవరూ కాదనలేని నిజం .

అధ్యక్షా, దశాబ్దాలుగా జరిగిన నష్టాన్ని ఒక్కసారిగా పూడ్చడం ఎవ్వరి తరమూ కాదు. అందుకే మూడు విడతలుగా విభజించి, అర్హులైన అందరికీ ఇళ్లు అందించే ప్రయత్నం చేశారు మన ముఖ్యమంత్రిగారు. దీనివల్ల మొదటి విడతగా రూ.19,75,000 రెండవ విడతగా రూ 25,71,000 మంజూరు చేసి 2008-09 సంవత్సరంలో ఈ గృహాలన్నింటిని పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఉండడమే కాక మూడవ విడతగా ఈ

ఆర్థిక సంవత్సరంలో 30 లక్షల గృహాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొని గృహనిర్మాణానికి రూ.5,850 కోట్లు కేటాయించడం జరిగింది

అధ్యక్షా, ఇందిరమ్మ పథకం క్రింద కేవలం గృహనిర్మాణమే కాకుండా అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాల మంజూరు క్రింద 4,24,724 మంది బలహీన వర్గాలకు చెందిన వారికి ఇళ్లస్థలాలు కూడ ఇవ్వడం జరిగింది. సాగునీటి ప్రాజెక్టుల తరువాత, ఎక్కువ మొత్తాన్ని అనగా 5,850 కోట్ల రూపాయల్ని ఇందిరమ్మ గృహనిర్మాణానికి ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

రాజకీయాలంటేనే మాయమాటలతో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టడమనేది ఒకనాటి మాటగా ఉండేది. ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు అధికారం చేపట్టిన తరువాత రాజకీయాలంటే వట్టి ప్రగల్బాలు పలకడం వేదికలెక్కి ఉపన్యాసాలివ్వడం కాదు. చేసే పనులను మాత్రమే చెప్పడం, ఇచ్చిన మాటలను, చేసిన వాగ్దానాల్ని నిలబెట్టుకోవడ మనేది ఈనాటి మాటగా మార్చిన ఘనత మన ముఖ్యమంత్రి గారిది. ఇంత గొప్పగా పథకాలను రూపొందించి పెద,బీద, బడుగు వర్గాల ప్రజలకు మంచి చెయ్యాలని ముఖ్యమంత్రి గారు శ్రమిస్తుంటే, ప్రతీ పథకంలోనూ తప్పులు పట్టాలని చూడటం ఎంతవరకూ సమంజసమో విజ్ఞులందరూ ఆలోచించాలి.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. మంచి మనసుతో చూస్తే అంతా మంచే కన్పిస్తుంది. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగానే కన్పిస్తుందన్న సామెత ఊరికే రాలేదు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నెన్నో అవకతవకలు జరిగాయి. అది ఎవ్వరూ కాదనలేని నిజం . ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే మన ముఖ్యమంత్రి గారు అటువంటి అవకతవకలు జరగకూడదన్న ఉద్దేశ్యంతోనే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి వాటిపైన ఎమ్‌హెచ్ఓలను కూడా తనిఖీకి పంపిస్తున్నారంటే ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి కనిపిస్తుంది. గృహనిర్మాణానికి ఒకప్పుడు ఒక్కో ఇంటికి రూ. 17,500 ఇచ్చేవారు. అది సరిపోదంటే రూ.25,000 లకు పెంచారు. సిమెంట్ ధర, మెటీరియల్ ధర పెరిగిందంటే రు.31,205 కు పెంచారు. ఇంకొంచెం సహాయం చేస్తే బాగుంటుందంటే, మహిళాగ్రూప్స్‌లో వాళ్లు సభ్యురాళ్లై ఉండుంటే, పావలావడ్డీకే రూ.20,000 ఋణం ఇచ్చేలా ఏర్పాటు చేశారు.

ఇక్కడ ఇంకో విషయం చెప్పాలి. ప్రతిపక్షాల వారు ప్రభుత్వం ఎంత పెంచినా కూడా ఇంకా, ఇంకా పెంచాలి అంటున్నారు. మీరేమంటారని కొందరిని అడిగితే గవర్నమెంట్ ఇచ్చినంతవరకూ ఇస్తుంది దానికి మాకష్టాన్ని కూడా కొంత జోడించి కడితే మాకు తృప్తి ఉంటుంది. రేపు మా పిల్లలు అడిగితే కూడా అంతా ఫ్రీగా గవర్నమెంట్ ఇచ్చిందే కాదు మాకష్టం కూడ కలిసిందీ అంటే మా పిల్లలు మమ్మల్ని గౌరవంగా చూడడం జరుగుతుంది. కనుకే మా కష్టాన్నీ కొంత చేర్చుతున్నామన్న సమాధానం ప్రజలనుంచి వస్తుందంటే, ప్రజల్లో ఎంత గొప్ప మార్పు వచ్చిందో అంతా ఆలోచించాలి.

సిమెంట్ ధర పెరిగింది, ఇనుము ధర పెరిగింది అన్నది ప్రతిపక్షాల వాదన. ఇక్కడ ఒక విషయం గుర్తించాలి. ఎప్పుడైతే డిమాండ్ పెరుగుతుందో, అప్పుడు రేట్లు కూడా పెరగడం సహజం. అందుకే యూనిట్ ధర కూడా పెంచారు. ఎటొచ్చీ ఇసుక విషయంలోనే కొంత ఇబ్బంది కలుగుతుంది. ఈ విషయంలో అధికారులకు సూచనలిచ్చి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

అధ్యక్షా, ప్రతిపక్షాలు ఎలాగూ మంచి చేయలేక పోయారు. కనీసం మంచిని మంచిగా గుర్తించే ప్రయత్నమైనా చేయమని మీ ద్వారా ప్రతిపక్షాలకు తెలియచేస్తున్నాను. ప్రతిపక్షాల పార్టీల వారు ముఖ్యమంత్రిగారి సహనాన్ని పరీక్షిస్తున్నట్లుగా ప్రతీ విషయంలోనూ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు.

ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. సామాన్యులు ఓ మంచిపని చేయాలనుకుంటారు కానీ అడుగుముందుకేయరు. మధ్యములు మంచిపని చేయాలని మొదలుపెడ్తారు కానీ ఏవైనా అడ్డంకులొస్తే మధ్యలోనే ఆగిపోతారు. కానీ ఉత్తములు మాత్రం ఎన్ని అడ్డంకులైదురైనా వాటన్నింటినీ అధికమించి అనుకున్న లక్ష్యాన్ని చేరగలుగుతారు. ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు పేద, బీద, బడుగు వర్గాల వారికోసం ఎంతగా శ్రమిస్తున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ప్రతిపక్షాల వారు, అటువంటి వ్యక్తికి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఐనా సరే ఆత్మస్థైర్యాన్ని వీడక చెదరని చిరునవ్వుతో ముందుకు సాగుతూ ఆంధ్రప్రదేశ్‌ని అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలిపే ప్రయత్నం చేస్తున్నారు మన ముఖ్యమంత్రిగారు. ఇది ఆయనకి ఒక్కరికే సాధ్యం కూడా.

ముఖ్యమంత్రిగారి దృష్టిలో సంక్షేమం అంటే ఆకలితో అలమటించే ప్రతి అన్నార్తి కడుపు నింపడం, పనిలేక దారిద్ర్యం అనుభవించే నిర్భాగ్యులందరికీ ఉపాధి కల్పించడం, ప్రతీ పిల్లవాడు విద్యాబుద్దులు నేర్చుకొనే వాతావరణం సృష్టించడం కాదు ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఆ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రాంతాల ప్రజలపై సమదృష్టి సారించి ఆర్థికంగా వెనుకబడిన వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించవలసిన అవసరం చాల ఉంటుందని నమ్ముతున్న వ్యక్తి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు. గత ప్రభుత్వం సంక్షేమ రంగంపె శీత కన్ను పెట్టడం వల్ల సంక్షేమరంగం కాస్తా సంక్షోభ రంగంగా మారింది. దీనివల్ల పేద, బీద, బడుగు వర్గాల ప్రజలు పూర్తిగా నిరాశ చెందిన పరిస్థితి వచ్చింది. ఈ నిజాన్ని గుర్తించడం వల్లే ముఖ్యమంత్రిగారు సంక్షేమరంగంపై ప్రత్యేకదృష్టి పెట్టి సాంఘిక సంక్షేమానికి ప్రణాళికలో 2007-08 సంవత్సరంలో 826 కోట్ల రూపాయలు కేటాయించగా, 2008-09 సంవత్సరంలో దీన్ని 1,293 కోట్లు రూపాయలకు, వెనుకబడిన సంక్షేమానికి 199 కోట్ల రూపాయల నుంచి 353 కోట్ల రూపాయలు, అల్పసంఖ్యాక వర్గాలకు 120 కోట్ల నుంచి 177 కోట్ల రూపాయలకూ పెంచడం జరిగింది. అంతేకాదు దేశంలోనే మొట్టమొదటిసారిగా కుల,మత, వర్గ రహితంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్స్ ఇచ్చే ఒక నూతన విధానాన్నీ ప్రవేశపెట్టి ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థుల స్కాలర్‌షిప్స్ కోసం 25 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.
ఉ.11.40

అంతేకాదు, షెడ్యూల్డు కులాల విద్యాభివృద్ధి, సాంఘిక ఆర్థికాభివృద్ధి , వారి సంక్షేమం, పరిరక్షణ, ఇవే సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకొని ....ఎన్నెన్నో అభివృద్ధి కార్యక్రమాలనూ చేపట్టడం జరిగింది.

అధ్యక్షా ! అన్నింటా వెనుకబడిన వాళ్లు, సమాజంలో మిగిలిన వారితో సమాన స్థాయికి ఎదగాలంటే, షెడ్యూల్డు కులాల బాలబాలికలకు మంచి విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలను సమకూర్చడమే కాక, షెడ్యూల్డు కులాల వారికి ఇళ్ల స్థలాలు కేటాయించడం, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు ఇలా ఎన్నో కార్యక్రమాల్ని చేపట్టడం జరిగింది. వీటితోపాటుగా, వాళ్లు స్వయం కృషితో

పైకి రావాలన్న ఆలోచనతో స్వయం ఉపాధి పథకాలు, పశు సంవర్థక పథకాలు వంటి వాటిని ప్రవేశపెట్టి బడుగు, బలహీన వర్గాల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని మరోసారి చాటుకున్నారు.

అధ్యక్షా, ఇక వికలాంగుల సంక్షేమ విషయానికి వస్తే, సమాజంలో అందరి కంటే ధీన స్థితిలో ఉన్న వాళ్లు వికలాంగులు. పని చేయాలన్నా చేసే శక్తి లేక, బ్రతుకు బరువై, ప్రేమ కరువై దిన దిన గండంగా బ్రతుకులీడుస్తూ .....తల్లిదండ్రులకే శాపాలుగా మారిన వికలాంగుల ధీనస్థితికి స్పందించిన ముఖ్యమంత్రిగారు వారి సంక్షేమానికై తీసుకున్న చర్యల్లో ముఖ్యమైనది ప్రతి నెలా ఇచ్చే రూ. 200 ల పెన్షన్. అయితే దీన్ని మరింత పెంచాలన్న వాళ్ల అభ్యర్థనల్ని ప్రభుత్వం మానవతా దృష్టితో పరిశీలిస్తుంది. అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం చెప్పుకోవాలి. గత ప్రభుత్వ హయాంలో 18 సంవత్సరాలు నిండిన వికలాంగులకు మాత్రమే అదీ కొందరికీ మాత్రమే కేవలం రూ. 75 లు పెన్షన్ ఇచ్చేవాళ్లు. మేం గ్రామాల్లోకి వెళ్తే, ఎందరో న్న పిల్లల్ని తీసుకుని *తల్లిదండ్రులు* వ్వ బాధ పడుతుంటే, 18 సంవత్సరాలు పై బడిన వాళ్లకే పెన్షన్ ఇస్తామని ఎంతో ఆవేదనతో చెప్పాల్సి వచ్చింది. ఇప్పుడు అంగ వైకల్యం ఉన్న వాళ్లకి వయసుతో సంబంధం లేకుండా అందరికీ పెన్షన్ ఇవ్వమనడం వల్ల ఎందరికో మేలు జరిగింది. గత మూడేళ్లలో 2,329 పోస్టుల్ని వికలాంగులతో భర్తీ చేసిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కింది. వికలాంగులకు కృత్రిమ పరికరాలు, అవయవాల కోసం 2006-07 సం.లో రూ. 65.47 కోట్లు కేటాయించగా, 2007-08 సం.లో దీన్ని రూ. 297.47 కోట్లకు పెంచడం జరిగింది. వారి రవాణా సదుపాయంగా ప్రస్తుతం ఏపిఎస్ఆర్‌టిసి సంస్థ వారు ప్రయాణ ఖర్చులో 50 శాతం, భారతీయ రైల్వేలు 75 శాతం దాకా రాయితీలు ఇస్తున్నాయి. వికలాంగులకు మ్యారెజ్ ఇంటెన్సివ్ అవార్డ్ కింద ప్రస్తుతం అందిస్తున్న రూ. 3 వేల మొత్తాన్ని రూ. 10 వేలకు పెంచింది. వికలాంగుల కోసం రూ. 621 లక్షల ఖర్చుతో 40 హాస్టళ్లు, మూడు హోమ్‌లను నిర్వహించడం జరుగుతోంది. వీటి ద్వారా 4,080 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు.

అలాగే, 513 లక్షల రూ.లతో 11 రెసిడెన్షియల్ పాఠశాలలు, 2 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్ని నిర్వహించడం జరుగుతోంది. అంతేకాకుండా, వికలాంగ విద్యార్థులకు సంవత్సరానికి పుస్తకాలు, స్టేషనరీకి రూ. 400, యూనిఫామ్ కోసం రూ. 200 లు, రవాణ అలవెన్సు రూ. 50, ఎస్కార్ట్ అలవెన్స్ కింద రూ. 75 ప్రతి నెలా చెల్లిస్తున్నారు.

2001 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 13, 64,000 మంది వికలాంగులున్నారు. వారికి విద్యా, ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వపరంగా గత ప్రభుత్వం కంటే ఎన్నో రెట్లు అధికంగా కొత్త పథకాల్ని చేపట్టడం జరిగింది. ఇంకా కూడా వారి సంక్షేమానికై ఎన్నో చర్యలు చేపట్టడం జరుగుతోంది.

రాజకీయ లబ్ది కోసం కొందరు నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మకుండా ముఖ్యమంత్రిగారు చేస్తున్న మంచిపనులను సహృదయంతో వారు అర్థం చేసుకుని తమ పూర్తి మద్ధతును ఆయనకు అందివ్వాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇక మైనార్టీల సంక్షేమ విషయానికి వస్తే, 2001 సం.పు జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మైనార్టీల జనాభా దాదాపుగా 82.32 లక్షలు. ఎప్పుడూ ఏ ముఖ్యమంత్రీ కూడా ఆలోచించనంతగా ఈనాడు మన ముఖ్యమంత్రిగారు వారి సంక్షేమం పట్ల ఆలోచించి మైనార్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించారు. మైనార్టీల్లో విద్యా పరంగా అభ్యున్నతిని ప్రోత్సహించడానికి అధిక జనాభా గల జిల్లాల్లో మైనార్టీ విద్యార్థుల కోసం 12 ప్రీ మెట్రిక్ హాస్టళ్లను మంజూరు చేసింది. 2007-08 సం.లో 16 పోస్టు మెట్రిక్ హాస్టళ్లనూ మంజూరు చేసి ఈ ప్రయోజనం కోసం రూ. 11 కోట్ల మొత్తాన్ని కేటాయించింది. మైనార్టీల విద్యా వికాసానికి మైనార్టీ జనాభా ఎక్కువగా ఉన్న జిల్లాల్లో రెండవ భాషగా ఉర్దూ భాషను, 12 ఇంగ్లీషు మీడియం నైవాసిక పాఠశాలలనూ మంజూరు చేసింది. మైనార్టీ బాలికల కోసం 5 నైవాసిక పాఠశాలల ఏర్పాటునూ ప్రతిపాదించి, ఈ ప్రయోజనం కోసం రూ. 10 కోట్ల మొత్తాన్ని కేటాయించింది. వెనుకబడిన తరగతుల విద్యార్థులతో సమానంగా మైనార్టీ విద్యార్థులకూ ట్యూషన్ ఫీజు రీఇంబర్స్ చేయడం ద్వారా విద్యాపరమైన రాయితీలను వర్తింపచేస్తుంది. మైనార్టీలో ఆర్థికంగా వెనుకబడిన యువత కోసం శిక్షణ, ఉపాధి కల్పన అమలు చేస్తోంది. ఇదివరకే మంజూరైన ఉర్దూ ఘర్, షాదీఖానాలను పూర్తి చేసి, వాటిని మైనార్టీ వర్గం వాడుకునే దిశగా పూర్తి చేసి, ఈ పథకం కోసం రూ. 3 కోట్లు మొత్తాన్ని కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, ఇక మహిళ సంక్షేమ విషయానికి వస్తే, రాష్ట్రంలోని మహిళాభ్యుదయం, శిశు, వికలాంగులు, బాల నేరస్తుల సంక్షేమం కోసం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పని చేస్తోంది. సమాజంలో నిర్లక్ష్యం చేయబడిన వారు, సమాజం చేత తిరస్కరించబడిన వారు, బహిష్కరించబడిన వారందరూ ఈ శాఖ పరిధిలోకే వస్తారు. అందువల్ల సామాజికపరంగా ఈ శాఖ ఎంతో కీలకమైనది. ఆపన్నులను ఆదుకోవడంలో ఎంతో బాధ్యతతో, జవాబుదారీతనంతో వ్యవహరించవలసిన శాఖ ఇది. దురదృష్టం ఏమిటంటే, గత తెలుగుదేశం ప్రభుత్వం తన తొమ్మిదేళ్ల పాలనలో ఈ శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఫలితంగా మహిళాభివృద్ధి కుంటుపడింది. వికలాంగులు ఎన్నో అవస్థలకు గురయ్యారు. బాలనేరస్తుల సంక్షేమం మూలపడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ శాఖ ప్రాధాన్యతను గుర్తించి, స్త్రీ, శిశు, వికలాంగుల, బాల నేరస్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యల్ని చేపట్టడం జరిగింది.

గత నాలుగేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. స్వయం ఉపాధి పథకాల ద్వారా వారి కాళ్లపై వారు నిలబడగలుగుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేయడం వల్ల స్త్రీలు సాధికారిత వైపునకు ముందడుగు వేస్తున్నారు. వికలాంగులకు చేయూత ఇచ్చి, వారి సంక్షేమం కోసం పాటుపడటం జరుగుతోంది. బాల నేరస్థుల కోసం ప్రత్యేక సదనాల్ని ఏర్పాటు ఏసి వారిని సంస్కరించడానికి కృషి జరుగుతోంది. గత ప్రభుత్వం కాగితాలపై కాకి లెక్కలు చూపి ప్రచారం చేసుకుంటే, ఈ ప్రభుత్వం ఆచరణలో అక్షరాలా ఫలితాల్ని చూపి ముందుకు పోతోంది. గత ప్రభుత్వం కేవలం మాటలతో కాలక్షేపం చేస్తే, ఈ ప్రభుత్వం చేతలతో పని చేసి చూపిస్తోంది. విజన్ 2020 అంటూ గత ప్రభుత్వం వర్తమానాన్ని విస్మరించి భవిష్యత్తు కోసం కలలుగంటూ సమయాన్ని వృధా చేస్తే, ఈ ప్రభుత్వం వర్తమానంలో అభివృద్ధి కార్యక్రమాల్ని చేపడుతూ భవిష్యత్ సౌధాన్ని నిర్మించడానికి కృషి చేస్తోంది.

గత ప్రభుత్వ కాలంలో ఈ శాఖకు అతి తక్కువ మొత్తాన్ని బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

2003–04 వ సం.లో తెలుగుదేశం ప్రభుత్వం గరిష్టంగా రూ. 560.36 కోట్లు కేటాయించగా, 2007–08 లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1043 కోట్లు కేటాయించింది. అంటే ఈ శాఖకు అదనంగా రూ. 483 కోట్లు కేటాయించడం జరిగింది. 2008–09 బడ్జెట్‌లో ఈ శాఖకు మొత్తం రూ. 1328 కోట్ల 39 లక్షలకు పెరిగింది. రాష్ట్రంలో మహిళాభ్యుదయ, శిశు సంక్షేమ శాఖ ఏర్పాటైన నాటి నుంచి ఇంత పెద్ద మొత్తంలో బడ్జెట్‌ను కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది.

ఉ. 11 . 50

రాష్ట్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టుల క్రింద అంగన్‌వాడి కేంద్రాలను నిర్వహించడం జరుగుతోంది . గత ప్రభుత్వ హయాంలో నామమాత్రంగా నడిచిన అంగన్‌వాడీలకు గత నాలుగేండ్లుగా కొత్త చైతన్యాన్ని నింపి నిర్వహించడం జరుగుతోంది .

2003 04 లో రాష్ట్రంలో 363 ఐ సి డిఎస్ ప్రాజెక్టుల క్రింద 56,539 అంగన్‌వాడీ కేంద్రాలుంటే ప్రస్తుతం 385 ప్రాజెక్టుల క్రింద 73,944 అంగన్‌వాడీలు పనిచేస్తున్నాయి . ఇవి కాకుండా ఈ ఏడాది అదనంగా మరో 7 వేల అంగన్‌వాడీ కేంద్రాలు, 7,700 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు మంజూరయ్యాయి . అంటే గత ప్రభుత్వకాలంలో 56,539 అంగన్‌వాడీ కేంద్రాలుంటే నాలుగేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో వీటి సంఖ్య 88,644కు చేరబోతోంది .

గత ప్రభుత్వకాలంలో ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రంలో 58 మంది మాత్రమే లబ్ధిదారులుండాలన్న నిబంధన ఉండగా, ఈ ప్రభుత్వం వచ్చాక ఈ నిబంధనను ఎత్తివేసి ఎంతమంది వస్తే అంతమందిని అంగన్‌వాడీల్లో చేర్చుకోవడం జరుగుతోంది . గత ప్రభుత్వకాలంలో అంగన్‌వాడీ వర్కర్లకు నెలకు రు . 1000 వంతున అంగన్‌వాడీ హెల్పర్లకు రు . 500 ల వంతున భృతి చెల్లించడం జరిగింది . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ వర్కర్లకు రు.. 1000 నుండి రు . 1400 లకు, హెల్పర్లకు రు . 500 ల నుండి రు . 700 ల కు భృతిని పెంచడం జరిగింది . ఈ ఏడాది ఈ మొత్తాన్ని మరింత పెంచాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బాలికల సంరక్షణ కోసం ప్రత్యేక బీమా పథకాన్ని అమలుచేయాలని నిర్ణయించడం జరిగింది . దీనిప్రకారం రాష్ట్రంలోని లక్షమంది బాలికలకు బీమా చేయిస్తారు . గత ప్రభుత్వం కనీసం ఇటువంటి ఆలోచనైనా చేయలేదు . మాతాశిశు ఆరోగ్యానికి రాష్ట్రంలో గ్రామీణ ఆరోగ్య జాతీయ మిషన్‌ను ఈ ఏడాది నుండి అమలుచేయడం జరుగుతోంది . 2010 నాటికి ఈ పథకం పూర్తవుతుంది . ఈ పథకం ద్వారా రాష్ట్రంలో వెయ్యిమంది శిశు జననాలకు ప్రస్తుతం వున్న శిశు మరణాల రేటును 54 నుండి 25కు తగ్గించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది . పునరుత్పాదక మరియు శిశు కార్యక్రమాల కింద రాష్ట్రంలోని 22 వేల గ్రామ పంచాయతీల్లో 55,400 మంది మహిళా ఆరోగ్య కార్యకర్తలను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది . రాష్ట్ర మహిళా ఆర్థిక సంస్థ ద్వారా 2006 మే నెలనుండి మహిళల స్వయం ఉపాధి పథకాలకు తక్కువ వడ్డీకి రుణాలను అందజేయడం జరుగుతోంది . గత సంవత్సరం నుండి ఇప్పటిదాకా ఈ సంస్థ ద్వారా రు . 12 . 41 కోట్ల మొత్తాన్ని 1218 మందికి రుణాలుగా అందజేయడం జరిగింది .

రాష్ట్రంలో బాలనేరస్థుల, వీధిబాలల సంక్షేమం కోసం 2007-08వ సంవత్సరంలో రు . 13 . 25 కోట్ల ను కేటాయించడం జరిగింది . బాల నేరస్థుల న్యాయచట్టం క్రింద, బాల నేరస్థుల సంక్షేమ సర్వీసుల కింద ప్రస్తుతం 22 సదనాలు పనిచేస్తున్నాయి . ఈ సదనాలలో 18 సంవత్సరాలలోపు వయస్సు వుండి, నిర్లక్ష్యం చేయబడిన పిల్లలకు, అపరాధులైన బాలలకు సంరక్షణ, భద్రత, చికిత్స, అభివద్ధి పునరావాస సేవల్ని సమకూర్చడం జరుగుతోంది . ప్రస్తుతం వున్న 22 సదనాలకు అదనంగా ఈ ఏడాది మరో 6 సదనాలను ప్రారంభించబోతున్నాం .

ఎపి ఫుడ్స్ సంస్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో లాభాల బాట పట్టింది . 2005-06 లో ఈ సంస్థ రు . 4 .5 కోట్ల లాభాన్ని ఆర్జించగా, 2006-07 లో రు . 12 కోట్ల లాభాలను సంపాదించి పెట్టింది . ఈ సంస్థ ద్వారా ఉత్పత్తి అయ్యే రెడీమేడ్ ఫుడ్ను అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేయడం జరుగుతోంది . మహిళా శిశి సంక్షేమ శాఖ సాధించిన ముఖ్యమైన విజయాలు ఈ విధంగా వున్నాయి . 15,50,092 మంది పిల్లలు పూర్వవిద్య ద్వారా లబ్ధి పొందుతున్నారు . పాఠశాల సంసిద్ధత కార్యక్రమం క్రింద 2,67,413 మంది పిల్లలు అంగన్వాడి కేంద్రాల నుండి విద్యాకేంద్రాల్లో చేర్పించబడుతున్నారు . అంగన్వాడి కార్యకర్త బీమా యోజన పథకం ప్రవేశపెట్టబడింది . రాష్ట్రంలో 35,3888 అంగన్వాడి కార్యకర్తలు మరియు 31,897 అంగన్వాడి సహాయకులు మొత్తం కలిపి 67,285 మంది బీమా చేయించుకున్నారు . రు .13 .61 కోట్లతో ఆదిలాబాదు, మహబూబ్ నగర్ జిల్లాల్లో కిశోరప్రాయంలో ఉన్న బాలికలకు జాతీయ కేంద్ర సహాయ కార్యక్రమం ప్రారంభించబడింది . మానభంగానికి గురైన బాధితులకు ఒక్కొక్కరికి రు . 50,000 లు వంతున మొత్తం 20 మందికి ఆర్థికసహాయాన్ని అందజేయడమైనది . వరకట్న మరణాల క్రింద ఒక్కొక్క బాధిత కుటుంబానికి రు . 25,000ల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది . ఈ ఏడాది రాష్ట్రంలో షెడ్యూలుకులాలు, షెడ్యూలు తెగలు, మైనారిటీ పిల్లల సంక్షేమం కోసం కొత్తగా అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతోంది . సార్వత్రిక అంగన్వాడీల పథకం క్రింద ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒక అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలన్నది రాష్ట్రప్రభుత్వ లక్ష్యం . అలాగే అంగన్వాడీ కేంద్రాలను పాఠశాలల ఆవరణలో ఏర్పాటుచేసి అంగన్వాడీల నుండి పిల్లలను నేరుగా బడిలో చేర్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది . దీనివలన పిల్లలలో డ్రాపవుట్స్ రేటు బాగా తగ్గి రాష్ట్రంలో అక్షరాస్యత పెరుగుతుంది . డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేండ్లలో ఈ శాఖాపరరగా గణనీయమైన అభివద్ధిని సాధించింది . వచ్చే రెండేండ్లలో మరింత ప్రగతిని సాధించడానికి శాఖాపరంగా అన్నిచర్యలు తీసుకుంటోంది .

ముఖ్యమంత్రిగారు చేస్తున్న ఈ పథకాల గూర్చి ప్రజాస్పందన తెలుసుకోడానికి సామాన్యుడి గుండెతలుపు తడితే ఆ స్పందన వారి మాటల్లోనే " అడిగినవారికి నై అనకుండా ఎస్ అంటూ, మందివూసుల తలుపులు తెరుస్తూ, బీడుభూములకు ఆకుపచ్చ రంగేస్తున్న రాజశేఖరుడు తన నవ్వుల్లాగే ప్రాజెక్టుల గేట్లెత్తి నీళ్లను పొంగించిన నేటి మేటి కాటన్, పావలా వడ్డీతో కూటికి అల్లాడుతున్న కోటిమంది మహిళల్ను కోటీశ్వరులుగా చేసే స్త్రీజన పక్షపాతి, పెన్షన్లు, రిజర్వేషన్లుతో వికలాంగుల పాలిట కొండంతఅండ, క్షామంతో వున్నల రాష్ట్రాన్ని సంక్షేమం బాట పట్టించి పాతికవేల కోట్ల బడ్జెట్ను నాలుగేళ్లలో నాలుగింతలుచేసి లక్షకోట్లకు పెంచిన ఘనుడు , మేలైన రాజ్యానికి మేటినేత అని

సంబరపడుతుంటే, ఇటువంటి ముఖ్యమంత్రిగారి హయాములో శాసనసభ్యులమైనందుకు గర్వపడుతున్నాము .

శ్రీ ఆర్ రవీంద్రకుమార్=(దేవరకొండ) : అధ్యక్షా, గత నాలుగు సంవత్సరాల బడ్జెట్ విషయానికి వచ్చినపుడు సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లు ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మొట్టమొదటిసారిగా డిమాండ్స్‌పైన మాట్లాడడానికి అవకాశం వచ్చింది . గత మూడు సంవత్సరాలలోను వెల్ఫేర్ డిమాండ్స్ అన్నీ పక్కకుపోయి, మామూలు బడ్జెట్ పాస్‌చేసుకునే సందర్భాలు ఉన్నాయి . ఈ విషయంలో గౌరవ స్పీకరుగారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . ఈ రాష్ట్రప్రభుత్వం వచ్చినతరువాత ప్రాజెక్టులు తమ మొదటి ప్రాధాన్యతగా గుర్తించి, తరువాత రెండవ ప్రాధాన్యత ఈ ఇందిరమ్మ ఆదర్శగ్రామాల పేరుమీద నిర్మిస్తున్న పథకాలకు సంబంధించి ఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న మంచి పథకం . దీనిని సిపి ఐ పార్టీగా మేము కూడా ఆదర్శగ్రామాలకు సంబంధించి దానిని బలపరుస్తున్నాము . దానికి సంబంధించి ఎంపికలో, మనం శాంక్షన్ చేసిన తరువాత క్రిందిస్థాయిలో ప్రాక్టికల్‌గా పేదవాళ్లు కట్టుకునే దాంట్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి . వాటిని కొంతవరకు తాము గమనించి, ఈ ప్రభుత్వం సవరించితే, గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేదవాళ్లకు, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు వెనుకబడిన అన్ని వర్గాలవారికి కూడా ఈ నిర్మాణం చేసుకోడానికి పూర్తిగా అవకాశం ఉంటుంది . రాష్ట్రప్రభుత్వం మూడు విడతలుగా ఆదర్శగ్రామాల పేరుమీద 80 లక్షల ఇండ్లు నిర్మాణం చేయాలనే ఆలోచనతో మంచి ఆలోచనతో ఉన్నారు . మొదటి ఫేజులో 19 .75 లక్షలు ఇండ్లకుగాను మీరు ఇప్పటివరకు బడ్జెట్ ప్రసంగంలో చెప్పింది 11 . 86 లక్షల ఇండ్లు నిర్మాణం ప్రారంభమయిందని మనకు తెలుస్తున్నది .

మ.12.00

ఇంకా ఇందిరమ్మ మొదటి దశ గ్రామాలలో వున్న ఇళ్ల నిర్మాణానికి సంబంధించి 7000 లకు పైగా నిర్మాణం పూర్తి కాలేదని అధికారులు ఇచ్చిన లెక్కల ప్రకారం తెలుస్తున్నది. దానితోపాటుగా ఫేజ్-2 లో 25.71 లక్షల ఇళ్లు మంజూరు ఇస్తే గత నెల వరకూ 38,308 ఇళ్లు పూర్తి చేసుకున్నట్లుగా లెక్కలను బట్టి తెలుస్తోంది. మొదటి ఫేజ్‌లో 7000 ఇళ్లు కట్టలేదు, 2వ దశలో 25.71 లక్షల ఇళ్లు మంజూరు చేస్తే, 38000 మాత్రమే పూర్తి చేసుకున్నట్లుగా తెలుస్తోంది. దీనితోపాటు ఇందిరమ్మ ఫేజ్ 3 ఆదర్శ గ్రామాలకు సంబంధించి ఎంక్వైరీ చేసి, ఫోటోలు తీయించి అర్హులను గుర్తించడం జరిగింది.

ఇందిరమ్మ కార్యక్రమం 1, 2, 3 దశలలో ఆదర్శ గ్రామాలను ప్రభుత్వం మంజూరు చేసింది. మీరు చూపించిన లెక్కల ప్రకారం చూస్తే, ఇంకా చాలా మంది శాంక్షన్ అయిన వారు ఇళ్లను కట్టుకోలేని పరిస్థితులలో వున్నారు. దీనికి గల కారణాలను గుర్తించవలసిన అవసరం వుంది. 2006-07 లో ఇందిరమ్మ మొదటి దశ ఆదర్శ గ్రామాలకు సంబంధించి, రు.5,141.26 కోట్లను మనం మంజూరు చేస్తే దీనికి దాదాపుగా రు.2000 కోట్లను మాత్రమే ఖర్చయినట్లుగా మన ప్రభుత్వ అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం వుంది. ఇంత పెద్ద మొత్తంలో భారీగా నిధులు కేటాయించినా కేవలం రు.2000 కోట్లను మాత్రమే ఖర్చు చేయడానికి గల కారణాలను ప్రభుత్వం గుర్తించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

2008-09 బడ్జెట్‌లో రు.5850 కోట్లను ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలకు సంబంధించి, ప్రయారిటైజ్ చేస్తూ కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలకు సంబంధించి, బడ్జెట్ కేటాయింపులలో పెద్దగా మార్పు లేదు. గత సంవత్సరం ఎంత కేటాయించారో, రమారమి ఈ సంవత్సరం కూడా అంతే కేటాయించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణానికి సంబంధించి పెరిగిన ఖర్చులను దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను ఈ మధ్య మొదటి దశ ఇరిరమ్మ గ్రామ సంబరాల కార్యక్రమాలకు వెళ్లడం జరిగింది. గ్రామాలలో గ్రామస్తులందరూ అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వం కొన్ని వేలకు వేలు ఇళ్లు ఇవ్వడం వల్ల తాపీ మేస్త్రీల సమస్య వచ్చింది. ఒక్కొక్క ఇల్లు కట్టడానికి ఒక మేస్త్రీ రు.30 వేల నుంచి రు.35 వేల వరకూ తీసుకుంటున్నాడు. ఆ మొత్తం ఇస్తేనే కాని వారు వచ్చే పరిస్థితి లేదు. పెరిగిన ఇసుక, సిమెంట్, స్టీలు ధరలను కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ఇసుక ఒక ట్రాక్టర్ లోడ్ గ తంలో రు.200 వుంటే ఇప్పుడు రు.700 లకు చేరుకుంది. రాయి బాగా కాస్ట్లీ అయిపోయింది. గతంలో రు.2, రు.2.50 వుండే రాయి ఇప్పుడు లబ్దిదారుని ఇంటికి చేరుకునేందుకు రు.7.00 అయిపోతోంది.

ప్రభుత్వం మూడు ధఫాలుగా 80 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టినపుడు క్షేత్ర స్థాయిలో ప్రాక్టికల్‌గా ఎదురయ్యే సమస్యలను, పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఒక ఆలోచన చేస్తే తప్ప, ఇండ్ల నిర్మాణం చేసే పరిస్థితి లేదు. నేను మనవి చేసేది ఏమిటంటే, ప్రభుత్వానికి సంబంధించి, రు.25000 గ్రాంటుగా ఇస్తున్నది. ఆ తరువాత రు.3200 ఇజిఎస్ ప్రోగ్రామ్ ద్వారా ఇస్తున్నాము. దానితోపాటుగా రు.3000 టాయిలెట్స్ కట్టుకోవడానికి హడ్కో ద్వారా ఇస్తున్నాము. మొదటి దఫా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రు.10000 బ్రిడ్జ్ లోన్ క్రింద ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

ముఖ్యంగా తమరి దృష్టికి తీసుకొచ్చే విషయం ఏమిటంటే, వెలుగు సి.సి. లు బ్రిడ్జి లోన్ సహకార సంఘ సభ్యులను కూర్చోబెట్టి లోన్స్‌ను ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వెలుగు సిసిలు కాని, ఎంపిడిఒలు కాని దగ్గర కూర్చోబెట్టుకుని బ్యాంకు వారితో మాట్లాడితే తప్ప బ్రిడ్జ్ లోన్స్ ఎక్కడా వచ్చే పరిస్థితి లేదు. ఉదాహరణకు నా దేవరకొండ నియోజక వర్గంలో మొదటి దఫా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో 10000 ఇళ్లు మంజూరైతే 1200 మందికి మాత్రమే బ్రిడ్జ్ లోన్స్ ఇచ్చారు.

అక్కడ వుండే వారందరూ గిరిజనులు, వ్యవసాయ కూలీలు, హైదరాబాదు లాంటి పట్టణాలలో కూలీ పనులు దొరికితే తప్ప పొట్ట గడవని పరిస్థితి వున్న వారికి 1200 మందికి బ్రిడ్జ్ లోన్స్ ఇచ్చి 10000 ఇళ్లు కట్టమంటే ఏ విధంగా సాధ్యమవుతుందనే విషయం ఆలోచించవలసిన అవసరం వుంది. అదే విధంగా రెండవ దఫా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో రు.20000 బ్రిడ్జ్ లోన్స్ ఇప్పిస్తామని అంటున్నారు. ఈ బ్రిడ్జ్ లోన్స్ విషయంలో పకడ్బందీగా ప్రభుత్వమే కలెక్టర్లకు కాని, ఎంపిడిఒలకు కాని, మండల స్థాయిలో అధికారులకు కాని ఆదేశాలిచ్చి బ్యాంకర్లతో మాట్లాడి, ఎలిజిబిలిటీ వున్న సహకార సంఘాలలో వుండే మహిళలకు అందరికీ బ్రిడ్జ్ లోన్స్ తప్పకుండా ఇప్పించే ఏర్పాటు చేస్తే తప్ప, ఇళ్ల నిర్మాణం జరిగే పరిస్థితి లేదు. దానితోపాటుగా ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో కాని, రెండో దశలో కాని, మూడో దశలో కాని ఇళ్లను ఇచ్చిన సందర్భంలో సర్వే చేసినపుడు

కాని, ఫోటోలు తీసినపుడు కాని, గ్రామీణ ప్రాంతాలలో వుండే లబ్దిదారులు పనుల కోసం, బ్రతుకు తెరువు కోసం పట్టణాలకు వలసలు వెళ్లడం వల్ల వారు చాలా మంది మిస్ అయ్యారు.

ఆ విధంగా మిస్ అయిన లబ్దిదారులకు ఇళ్లను ఇచ్చేందుకు గాను గ్రామాలలో వెరిఫై చేయించి, వారికి గృహాలను మంజూరు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దానితోపాటు రెండవ దఫా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల ఎంపిక తరువాత ఆన్‌లైన్ పేమెంట్ అంటున్నాను. ఆన్‌లైన్‌లో వారికి పేమెంట్ ఇవ్వాలంటే, లబ్దిదారునికి తెల్లరంగు రేషన్ కార్డ్ వుండాలి, ఆ కార్డు నంబర్ ఫీడ్ చేస్తే తప్ప వారికి పేమెంట్ అయ్యే అవకాశం లేదు. కాని చాలా గ్రామాలలో క్యాంప్స్ పెట్టి రేషన్ కార్డులను ఇచ్చేందుకు ఫోటోలు తీసినపుడు లేనివారు కొంత మంది. ఫోటోలు దిగిన తరువాత కంప్యూటర్లు కాలిపోయి కాని లేక ఫెయిల్ అయిపోయి వారికి రేషన్ కార్డులను ఇవ్వకపోతే, రేషన్ కార్డులు లేక వారికి బిల్స్ పేమెంట్ రావడం లేదు.

ఈ విషయంలో మళ్లీ గ్రామాలలో క్యాంపులు పెట్టి ఐరిష్ కెమెరాల ద్వారా మళ్లీ ఫోటోలు తీసుకుంటే కాని, వారికి ఆన్‌లైన్ ద్వారా పేమెంట్స్ వచ్చే పరిస్థితి లేదు. అట్లాగే కుటుంబంలో వుండే సభ్యులందరికీ ఒకటే రేషన్‌కార్డు వుంది. తండ్రి పేరు మీద కార్డు వుంటే, కొడుకు పేరు మీద ఇల్లు వచ్చి వుంటే, ఆ కొడుకుకు పేమెంట్ చేయాలంటే కొడుకుకు వేరే నెంబరు వున్న రేషన్ కార్డు కావాలి కాబట్టి తండ్రి, కొడుకు, పిల్లలు, అందరినీ బైఫర్‌కేట్ చేసి రేషన్ కార్డులను ఇప్పించడం ద్వారా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల ద్వారా మంజూరయ్యే ఇళ్లన్నీ గ్రౌండ్ చేయడానికి అవకాశం వుంది. ఆ విధరగా పేమెంట్ చేయడానికి చర్యలుం తీసుకోమని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

దానితోపాటుగా పేమెంట్స్ విషయానికి వచ్చినపుడు ఎంపిడిఓలు, ఎంఆర్‌ఓలు, హౌజింగ్ అధికారులు, ముగ్గురునీ మూడు భాగాలుగా విభజించి కొన్ని కొన్ని గ్రామాలను వారికి అలోకేట్ చేయడం జరిగింది. ఎంఆర్‌ఓ ఆయనకు అలోకేట్ చేసిన గ్రామాలకు పోయి ఇల్లు పూర్తయిందని సర్టిఫై చేస్తే హౌజింగ్ డిపార్ట్‌మెంట్ వారు పేమెంట్ చేయాలి. ఎంపిడిఓలకు, ఎంఆర్‌ఓలకు ఎన్నో పనులు వుంటాయి. వారు వారానికి ఒకసారి కూడా ఆ గ్రామానికి వెళ్లలేని పరిస్థితి వుంది. వారు పోకపోవడం వల్ల, వారు సర్టిఫై చేయకపోవడం వల్ల పేమెంట్ చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోంది.

మా నల్గొండ జిల్లాలో మేము గమనించింది ఏమిటంటే, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలకు సంబంధించి బేస్‌మెంట్ బిల్స్ పే చేయడానికి అవకాశం వుంది. ఇజిఎస్‌లో రు.3500 లకు బిల్స్ రాలేదని, డబ్బులు లేక, ఇల్లు కట్టలేక ఇబ్బంది పడిన పరిస్థితి వుంది. ఈ మధ్య కాలంలో ఇజిఎస్ డబ్బులు వచ్చాయి కాబట్టి ఇప్పుడు పేమెంట్ చేస్తామని కలెక్టర్ గారు అంటున్నారు. అందువల్ల ఇజిఎస్ ద్వారా వచ్చే రు.3200 సకాలంలో రాకపోవడం వల్ల చాలా ఇబ్బంది జరుగుతోంది కాబట్టి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టే గ్రామాలలో ప్రత్యేకమైన చొరవ తీసుకుని, ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయవలసిన అవసరం వుంది.

దానితోపాటుగా ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే, ప్రభుత్వం ఇచ్చే రు.25000 గ్రాంట్‌తోపాటు ఇంకొక రు.25000 అదనంగా ప్రభుత్వం గ్రాంటును ఏర్పాటు చేయడం ద్వారా రు.50000 లకు పెంచి, మరొక రు.25000 బ్రిడ్జ్ లోన్ ఇచ్చి, దానికి ఇజిఎస్ అమౌంట్ కూడా కలుపుకుని, మొత్తం రు.80000 ఒక్కొక్క ఇంటికి చేస్తే తప్ప, పేదవారు ఇళ్లు కట్టుకునే పరస్థితి లేదు కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి, ఇంటి నిర్మాణానికి కావలసిన

యూనిట్ కాస్ట్ పెంచడం ద్వారా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో ఇళ్లు పూర్తయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ఉ. 12.10

దానితోబాటు ముఖ్యంగా ఈ రోజు బిసిల సంక్షేమానికి సంబంధించి 2007-08లో రు.530 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం 2008-09లో రు.892 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ రాష్ట్రంలో బిసి జనాభా సగానికిపైగా ఎక్కువగా ఉన్నారు. మన రాష్ట్రంలో బిసి జనాభాలో 52 శాతం ఉన్నా, క్రితం సారి రు.530 కోట్లు ఉంటే దానిని రు.892 కోట్లు అంటే దాదాపు రు.300 కోట్లు ఎక్కువ చేశారు. బిసిల సంక్షేమం కోరుతున్నాము, బిసిల పక్షపాతి ప్రభుత్వం, బిసిలకు ఏదో చేస్తామనడం సరయినది కాదు. బడ్జెట్ కేటాయింపులో చాలా తక్కువ మొత్తంలో కేటాయించారు. ఆ విధంగా వారి సంక్షేమానికి చదువులకు పిల్లలకు సంబంధించిన విషయాలలో చాలా వెనకబడి ఉన్నారు. బడ్జెట్ కేటాయింపు సరిగ్గా జరగలేదు. ఈ రోజు ఎస్సి,ఎస్టి విద్యార్థులతోబాటు సమానంగా అర్హులైన బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ట్యూషన్ ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ ఇస్తామన్నారు. ఈ రోజు బిసి విద్యార్థులకు, బిసి వెల్ఫేర్‌కి సంబంధించి కేటాయించిన డబ్బు బడ్జెట్‌లో లేకపోవడంవల్ల ఏ విధంగా స్కాలర్‌షిప్స్ అందచేస్తారో, ఫీజులు రీ-ఇంబర్స్ చేస్తారో, ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఈ రోజు బిసి విద్యార్థులకు సంబంధించి ట్యూషన్ ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్‌కి 2007-08 లో రు.50 కోట్లు కేటాయించగా, 2008-09లో రు.185 కోట్లు కేటాయించారు. కొంతమేరకే పెంచారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా చదువుకునే విద్యార్థులకు పర్సంటేజ్ చూస్తే, నిధులు సరిపోయే అవకాశం లేదు. దీని మీద ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. బి.సి విద్యార్థులకు సంబంధించిన వార్షిక ఆదాయ పరిమితి పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ విధంగా చేస్తే ఎక్కువ మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ , ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలరో ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉంది అటువంటి పరిస్థితిలో బడ్జెట్ అలోకేషన్ చేయకుండా అందుకు డబ్బు ఇవ్వకుండా ఇలా చేయడం సరైనది కాదు. బి.సిలకు సంబంధించి చేతి వృత్తులు, గ్రామీణ ప్రాంతాలలో ఉండే వృత్తిదారులకు సంబంధించి ప్రభుత్వం రాజీవ్ అభ్యుదయ పథకం ప్రవేశపెట్టింది. దానికి సంబంధించిన కుల వృత్తులకు సంబంధించి నిధులు కేటాయంచడంలో తక్కువ కేటాయింపు చేసి కుల వృత్తులు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చేతి వృత్తుల వారిని ఆదుకుంటామని చెప్పడం, నిధులు తక్కువ కేటాయించడంవల్ల బిసిలకు కొంత అన్యాయం జరిగిందని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ బడ్జెట్ సమావేశంలో గవర్నర్‌గారి ప్రసంగంలో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి బిసి కాలేజ్ హాస్టల్ అమ్మాయిలకు ఏర్పాటు చేస్తామని నిధులు కేటాయించారు. రు.20 కోట్లు మాత్రమే కేటాయించారు. 294 నియోజకవర్గాలుంటే, రు.20 కోట్లు కేటాయించి ప్రతి నియెజకవర్గంలో బిసిలకుసంబంధించి కాలేజీ హాస్టల్ నిర్మాణం చేస్తామంటే ఒక్కో దానికి దాదాపు రు.60 నుండి 70 లక్షలు ఖర్చు అవుతుంది. తక్కువ నిధులు కేటాయించి నియోజకవర్గాల్లో కాలేజ్ హాస్టల్ సగం నిర్మించి ఆపుతారు. సగంలో విద్యార్థులు ఎక్కడ ఉంటారో ఆలోచించాలని కోరుతున్నాను. మైనారిటి వెల్ఫేర్‌కి సంబంధించి చూసినట్లయితే, మన రాష్ట్రంలో 11 శాతం వారు అంటే 82,32,000 మంది ఉన్నారు. వారి పరిస్థితి దారుణంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న పట్టణాల్లో, నగరాల్లో వారు చిన్న చిన్న తోపుడు బండ్లు పెట్టుకొని టైర్ పంక్చర్‌లు చేసుకుంటున్నారు. చిన్న చిన్న వ్యాపారం చేసుకొని జీవిస్తున్నారు. లేకుంటరే పెట్రోల్ బంక్‌లలో క్లీనర్స్, ఇతర పనులు చేసుకుంటూ చాలా దారుణంగా బ్రతుకుతున్నారు. ఈ బడ్జెట్‌లో మొత్తం మీద రు.181.2 కోట్లు కేటాయించారు. 11 శాతం జనాభాకి ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు అందరికి కావలసిన బడ్జెట్‌లో 11 శాతం అంటే చాలా తక్కువ కేటాయించారు. దీనికి సంబంధించి

వారికి కావలసిన సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చాలా ఇబ్బందులు పడవలసి ఉంది 2007-08కన్నా 2008-09 బడ్జట్‌లో చాలా పెరిగింది. వారి జనాభాకి అనుగుణంగా బడ్జట్ లేదు. మైనారిటి సంక్షేమం గురించి ప్రభుత్వం ఆలోచన చేయవలసి ఉంది. దీనికి సంబంధించి తగిన పద్ధతిలో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఉర్దూ అకాడమి ఉంది. దానికి సంబంధించి ఎక్కడా స్పష్టంగా చెప్ప లేదు. ఉర్దూ అకాడమి మెయిన్‌టెనెన్స్ అభివృద్ధిలోకి తేవడానికిగాను ప్రత్యేకంగా కేటాయింపులు చూపలేదు. దానితోబాటు వక్ఫ్‌బోర్డ్ ఆస్థులు ప్రత్యేకంగా ఈ రాష్ట్రంలోఅవి అన్యాక్రాంతం అవుతున్నాయి. వాటిని కాపాడాలి. ప్రభుత్వం వేలం వేసే పద్ధతిలో ఇతర కార్యక్రమాలకు ఉపయోగించుకున్న సందర్భాలు ఉన్నాయి వాస్తవంగా ముస్లిం మైనారిటీలకు సంబంధించి, చేతి వృత్తుల వారి సంక్షేమానికి అవసరమయిని వాటికి వాటిని వాడాలి. ప్రభుత్వ ఖజానా కోసం ఇతర పెద్దల చేతుల్లో అన్యాక్రాంతమవుతున్నాయి. వక్ఫ్ ఆస్థుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి ప్రత్యేకంగా కమిటి ఏర్పాటు చేసి కాపాడవలసిన అవసరం ఉంది. ఇప్పటికీ కమిటీలు ఉన్నాయి. అధికారులు ఉన్నారు. వారికి కావలసిన స్టాఫ్ లేకపోవడం వల్ల భూములు ఐడెంటిఫై చేసి వాటిని కాపాడే స్థోమత, ధైర్యం లేకపోవడంవల్ల వక్ఫ్ బోర్డ్ ఆస్థులు పెద్ద పెద్ద వారి చేతుల్లో వెళ్లడం, ఇతరులు వాడుకోవడం జరుగుతోంది. వక్ఫ్‌బోర్డ్ అధికారులను నియమించడంతోబాటు ఆ కమిటీలను పరిపూర్ణం చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాము. ఉర్దూ అకాడమికి వక్ఫ్ బోర్డ్ ఆస్థులకు సంబంధించిన బడ్జట్ కేటాయింపు రు.5.13 కోట్లు గత సంవత్సరం ఉంటే ఈ సంవత్సరం రు.5.83 కోట్లు మాత్రమే పెంచారు. దీనిలో కొన్ని లక్షల తేడా మాత్రమే ఉంది. కేటాయింపులో ఏ విధంగానూ పెరగలేదు. భవిష్యత్తులో వక్ఫ్ బోర్డ్ ఆస్థులు ఉర్దూ అకాడమిని ముందుకు తీసుకువెళ్లడం కోసం ఈ బడ్జట్‌లో కేటాయింపులు సక్రమంగా లేదు. మైనారిటిలకు సంబంధించి స్కాలర్‌షిప్స్‌కి రు.90కోట్లు గతంలో ఉందో, అదే విధంగా ఈ సంవత్సరం బడ్జట్‌లో కేటాయించారు. మైనారిటీలకు సంబంధించి చాలా మంది విద్యార్థులు చాలా బాగా చదువుతున్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మీడియంలలో చదువుతున్నారు. విద్యలో ముందుకు రాణిస్తున్నారు. గత సంవత్సరంకన్నా ఈసంవత్సరం బడ్జట్ కేటాయింపులు పెరగగపోవడం చాలా దురదృష్టకరం. దానితోబాటు అసెంబ్లీ సమావేశాల్లో పాత బస్తీకి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాల గురించి అంటున్నాము. పాత బస్తీకి కావలసిన ప్యాకేజ్ ప్రకటన చేయాలని ప్రతిసారి మెజారిటి ముస్లిం సోదరులు హైదరాబాద్‌లో పాత బస్తీలో నివసిస్తున్నారు. వారికి కావలసినది ఎంఐఎం సోదరులు పాత బస్తీ ప్యాకేజ్‌ని ప్రకటించాలని డెవలప్‌మెంట్ కోసం నిధులు కావాలని చాలాసార్లు గట్టిగా అసెంబ్లీ సమావేశంలో మాట్లాడారు. మేము అందరం సహకరించాము. కానీ ఈ బడ్జట్‌లో పాత బస్తీకి సంబంధించి ప్యాకేజ్ కోసం ప్రత్యేకంగా నిధులు ఎక్కడా కేటాయించలేదు. ఈ విషయంలో ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలి. మైనారిటిలను విస్మరిస్తే, భవిష్యత్తులో చాలా ప్రమాదం. పాత బస్తీకి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు ప్యాకేజ్ విషయంలో ప్రభుత్వం తగు జాగ్రత్త తీసుకోవాలని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. సచార్ కమిటికి సంబంధించి ఎన్నోసార్లు మాట్లాడాము. ఈ అసెంబ్లీ సమావేశంలో ప్రతిసారి అంటాము. రెండు సంవత్సరాల నుండి కమిటిని వేశాము, ఏర్పాటు చేస్తామన్నారు. ,దీనికి సంబంధించి నివేదిక వచ్చింది. అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయింది. సచార్ కమిటి నివేదిక వెంటనే అమలుచేయడం కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

**మ. 12.20**

అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో మసీదులకు, శాదీఖానాలకు, చర్చిలకు మొదలైన వాటి రిపేర్ల కోసం కాని, కొత్త వాటి నిర్మాణం కోసం కాని కేటాయించిన మొత్తం రు. 5 కోట్లు చూస్తే చాలా దారుణంగా వుంది. ముఖ్యంగా మేము మా నియోజకవర్గాలలో తిరుగుతున్నప్పుడు ముస్లిం సోదరులు కాని క్రిస్టియన్ సోదరులు కాని తమ

తమ మసీదులకు లేదా చర్చిలకు రిపేర్ల కోసమోఅలాగేస్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్స్ కోసమో లేక కొత్తగా వాటిని నిర్మింటడం కోసమో పదే పదే మా దృష్టికి తీసుకువస్తుంటారు. వాటి కోసం ప్రతిసారి మమ్మల్ని నిలదీసిన సందర్భాలున్నాయి. మేం వారి ఓట్లతో గెలిచిన వాళ్లం. వారు పవిత్రంగా భావించే వారి వారి మసీదులు, చర్చిలు మొదలైన వారి మతానికి సంబంధించిన లేదా వారి మత విశ్వాసాలతో ముడిపడిన వాటికి సంబంధించిన మరమ్మత్తుల కోసం లేదా కొత్తగా నిర్మాణం చేయాల్సిన వాటి కోసం కేవలం రు. ఐదు కోట్లు కేటాయించి మమ్మల్నందర్నీ ఇబ్బంది పెట్టే పరిస్థితి సరైనది కాదని, ఈ విషయంలో ఆలోచన చేయాలని కోరుతున్నాను. నేను గత రెండు, మూడు సంవత్సరాలుగా వక్ఫ్ బోర్డు మంత్రి గారిని, మైనారిటీ వెల్ఫేర్ మంత్రి గారిని చాలా సందర్భాలలో కలిసి మాట్లాడడం జరిగింది. నా దేవరకొండ నియోజకవర్గంలో చాలా మంది ముస్లిం సోదరులున్నారు. వారికి సంబంధించిన మసీదుల మరమ్మత్తుల కోసం, కొత్తగా నిర్మాణం చేయాల్సిన మసీదుల కోసం అట్లాగే ఖబరస్తాన్‌లకు గోడలు నిర్మించడం కోసం గత నాలుగు సంవత్సరాలుగా తిరిగినా ఇంతవరకు మంజూరు ఇచ్చే పరిస్థితి లేదు. మేం విఫలమయ్యామని అందరూ మమ్మల్ని ఒక రకంగా చూసే పరిస్థితి వచ్చింది. మీరేమో బడ్జెట్‌లో ఐదు కోట్లు కేటాయిస్తే వాటికి ఏవిధంగా సరిపోతుందని మనవి చేస్తున్నాను. గత తెలుగుదేశం ప్రభుత్వం శాంక్షన్ చేసిన మసీదుల మరమ్మత్తులు లేక కొత్తగా నిర్మాణం చేపట్టిన వాటికి సంబంధించి డబ్బులు లేవన్న సాకుతో పేమెంట్స్ ఇంతవరకూ జరపని పరిస్థితి వున్నది. మైనారిటీ వర్గాలకు కావలసిన బడ్జెట్ అలోకేషన్ గత సంవత్సరం కంటే కొంత పెరుగుదల వున్నప్పటికీ ఆ పెరుగుదల వారి జనాభా దామాషాకు తగిన రీతిలో లేదు కాబట్టి దానిపై ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః త్వరగా ముగించండి........

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ః మేడమ్ స్పీకర్, మా పార్టీ తరపున నేనొక్కణ్ణే మాట్లాడుతున్నాను. పైగాఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ మొదలైన అన్నింటి వెల్ఫేర్‌కు సంబంధించిన డిమాండ‌పై మాట్లాడాలి కాబట్టి నాకు కొంత ఎక్కువ టైం కావాలి.

మేడమ్ డెప్యూటీస్పీకర్ః ఎక్కువ టైం అంటే ఎంత టైం?

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ః మేడమ్, ఇంకా అరగంట టైం ఇవ్వండి.....

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః ఇంకా పది నిమిషాల్లో ముగించండి.....

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ః అధ్యక్షా, గిరిజన సంక్షేమానికి 2007-08 బడ్జెట్‌లో రు.719 కోట్లు కేటాయించారు. కాని ఈ సంవత్సరం 2008-09లో రు. 894.15 కోట్లు కేటాయించారు. మా గిరిజన ఎమ్మెల్యేలు కాని గిరిజన సంఘాలు కాని ప్రతి రోజూ మేం జనాభా ప్రాతిపదికనఅంటే 2001 సెన్సస్ ప్రకారం 6.6 శాతం మేరకు వున్నారు. కాని ఇప్పుడు అది కొంత పెరిగి వుండొచ్చు. కనుక ఆ మేరకు మాకు బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతునేవున్నాము. కాని వారిపై ఎంత ప్రేమ చూపించారంటే గత సంవత్సరంలో రు. 719 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రు. 894.15 కోట్లు అంటే వంద కోట్లకంటే కొంచెం ఎక్కువగా కేటాయించారు. దీని ప్రకారం గిరిజనులకు ఏం న్యాయం చేస్తారు? వీళ్లేమో నిధులు కేటాయించడమే తక్కువ. కేటాయించిన తక్కువ నిధులు కూడా పూర్తిస్థాయిలో ఖర్చు చేసిన దాఖలాలు గత పది సంవత్సరాలలో లేవు. ఈ అరకొర నిధులతో ఏజన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు మీరేం న్యాయం చేస్తారు? ఏజన్సీ ప్రాంతాలలోని గిరిజనులు గుట్టల్లో గుడిసెల్లో నివసిస్తూ అడవుల్లో దొరికే దుంపలు, కాయగూరలు, పండ్లు మొదలైన వాటిని

భుజించి జీవిస్తున్నారు. ప్రతి సంవత్సరమూ మనం చూస్తూనే వున్నాము. వర్షాకాలం వచ్చిందంటే ఏజెన్సీ ప్రాంతాల్లో వున్న గిరిజనులు వేల సంఖ్యలో విషజ్వరాల బారిన, మలేరియా, డయేరియా లాంటి వ్యాధుల బారిన పడి చనిపోతున్నారు. అలాంటి వారి వైద్య సౌకర్యం కోసం ఖర్చు చేయడానికి ఈ నిధులు ఏ మూలకు సరిపోతాయో ఒక్కసారి ఆలోచించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పైగా కేటాయించిన ఈ తక్కువ బడ్జెట్ను కూడా ఎలాంటి కోతలు లేకుండా సక్రమంగా, పకడ్బందీగా ఖర్చు పెట్టే విధంగా వారి యొక్క health point of viewలో ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. దానితోపాటు మనందరం కూడా ఎంతో బాధపడాల్సిన విషయమేమంటే మైదాన ప్రాంతాలలో గిరిజన ఆడశిశువులను అమ్ముకునే దుస్థితికి మన సమాజం చేరుకుందంటే మన పరిపాలన కాని, మన ప్రభుత్వం కాని ఏవిధంగా వుందో మనందరం ఆలోచించాల్సిన అవసరమున్నది. ముఖ్యంగా నా నియోజకవర్గంలో ఏడెనిమిది సంవత్సరాల క్రితం నల్గొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గంలోనే మొదలయ్యాయి. అక్కడ నుంచి మొదలై రంగారెడ్డి, మెదక్,వరంగల్,మహబూబ్నగర్ జిల్లాలలో ప్రతి రోజూ మనం పత్రికల్లో మెయిన్ పేజీల్లో చూస్తున్నాము. అమ్మకానికి ఆడశిశువు లేకుంటే ఆడశిశువులను అంతమొందించారు....... లేదా గర్భాలు తీయించుకున్నారు........ లేదా ఇతరత్రా పద్ధతుల్లో ఏవిధంగా జరుగుతున్నదో ప్రతి రోజూ పత్రికల్లో మనం చదువుతూనే వున్నాము. దానికి సంబంధించి మేము మొట్టమొదటిసారిగా 2004వ సంవత్సరం బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక క్వశ్చన్ వేయడం జరిగింది. దానికి గౌరవ గిరిజన శాఖామాత్యులైన శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్గారు సమాధానమిచ్చారు. ఆడశిశువుల అమ్మకాల నిరోధానికి నల్గొండ జిల్లాకు రు. 26 కోట్ల 40 లక్షలు కావాలంటూ మాకు జిల్లా కలెక్టర్గారు ప్రతిపాదనలు పంపించారు. దానిని మేము ఇస్తున్నాము. కాబట్టి ఆ రు.26 కోట్ల 40 లక్షలతో నల్గొండ జిల్లా మొత్తం అభివృద్ధి చెందుతుందన్న రీతిలో చెప్పారు. రు. 26 కోట్లు లేవూ రు. 40 లక్షలూ లేవు. అందులో ఒకసారి కోటిన్నర వచ్చింది. తరువాత ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో గిరిజనుల సంక్షేమానికి సంబంధించిన మాడా పథకం క్రింద మొన్ననే రు. 63 లక్షలు వచ్చింది. కాబట్టి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దీనిపై ఒకసారి ఆలోచించాలి. ఇక రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం జిల్లాలో గిరిజన అమ్మాయిలు ఒళ్లమ్ముకుని బ్రతికే వేశ్యా వృత్తిలోకి వెళ్లిపోయే దుస్థితికి చేరుకుంటున్నారు. మహారాష్ట్ర మరియు ఇతర రాష్ట్రాలలోపడుపు వృత్తి చేసుకుని వారి కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితికి వారొచ్చారంటే దానిపై ప్రభుత్వం ఆలోచన చేయాలి. మంత్రి గారు స్వయానా గిరిజనులు కాబట్టి దానికి తగిన పరిష్కారం ఆలోచించాలని కోరుతున్నాను. ఈనాడు ట్రైబల్ ప్రాంతాలలోని స్కూళ్లలో అసలు క్వాలిఫైడ్ టీచర్లు లేరు. మారుమూల, గిరిజన ప్రాంతాలలో పని చేస్తున్న కొద్దోగొప్పో క్వాలిఫైడ్ టీచర్లు నేడు ప్రభుత్వం అనుసరిస్తున్న కౌన్సెలింగ్ పుణ్యమా అని పట్టణ ప్రాంతాలకు బదిలీచేయించుకొని వెళ్లిపోతున్నందువలన గిరిజన తాండాలలోని స్కూళ్లలో పంతుళ్లు లేని పరిస్థితులు నెలకొన్నాయి. విద్యా వాలంటీర్ల ద్వారా స్కూళ్లను నడపాల్సిన పరిస్థితులేర్పడ్డాయి. ఈనాడు ITDA ల ద్వారా ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా నడిచే పాఠశాలల్లో చదువు రాని టీచర్లు పని చేస్తున్నారు. వాళ్లకు ఆస్కూళ్లల్లో కూర్చోవడానికి టేబుల్ లేదు, బెంచీలు లేవు. అందువల్ల వాళ్లు పిల్లలతో పాటుగా నేల మీద చాప పరచుకొని కూర్చునే పరిస్థితి వుంది. ఆ టీచర్లకు ఎక్కాలు రావూ లెక్కలూ రావు. మొన్ననే నేను సంక్షేమ బాటలో ఒక ఏడెనిమిది హాస్టళ్లను విజిట్ చేసినప్పుడు పదవ తరగతి విద్యార్థిని ఏడో ఎక్కం చెప్పమంటే చెప్పలేకపోయింది. పోనీ ఏడూ మూడూ కలిపితే ఎంతో కూడా చెప్పలేకపోయింది.

కాబట్టి ఏజన్సీ ప్రాంతాలలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించలేని పరిస్థితి వుంది. ఇక హాస్టళ్లలో ట్యూటర్లు లేరు. అమ్మాయిలకు సరైన అకామడేషన్ లేదు. బాత్రూమ్స్, టాయిలెట్స్ సరైన

సంఖ్యలో లేవు. కాంపౌండ్ వాల్స్ లేవు. వాచ్‌మెన్ లేరు. రోజూ పేపర్లలో చూస్తున్నాము. ఫలానా హాస్టల్లోఅమ్మాయికి ఫలానా విధంగా జరిగిందని, ఫలానా హాస్టల్లో ఫలానా హెడ్‌మాస్టర్ ఆవిధంగా చేశారని, ఫలానా హాస్టల్లో ఫలానా పంతుళ్లు ఈ విధంగా చేశారని ప్రతి రోజూ వార్తాపత్రికల్లో రకరకాలుగా చదువుతున్నాము.

మ. 12.30

దీని మీద నిఘా లేదు. దీన్ని **pursue** చేసే పరిస్థితి అసలే లేదు. మరీ ముఖ్యంగా గిరిజన అమ్మాయిల చదువేమోగానీ మా ప్రాంతంలో మా కులాలకు సంబంధించి దారుణమైన స్థితి గురించి చెప్పుకోలేని పరిస్థితుల్లో వున్నాం . ప్రభుత్వం దీన్ని ఆలోచించవలసిన అవసరం వుంది. మొన్న బడ్జెటులో రూ. 200 కోట్లు కేటాయించి, యస్టీ, యస్సీ, బిసి హాస్టళ్లన్నింటిలో కూడా అందరికీ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. మొన్న మేము ' సంక్షేమ బాట ' లో చూశాం, ఈ రెండు వందల కోట్ల రూపాయలు ఒక్క జిల్లాకు కూడా సరిపోని పరిస్థితులున్నాయి, మరి రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని హాస్టళ్లలో ఏవిధంగా మౌలిక సదుపాయలు కల్పిస్తారు, ఏవిధంగా బాతురూములు, టాయిలెట్స్ , ప్రహరీగోడలు కడతారో తెలియదు. వాచ్‌మెన్‌ను పెడితే పనికి రాని ముసలి వాణ్ణి పెడుతున్నారు, అతణ్ణి ఏ ఒక్క అమ్మాయి కూడా లెక్క చేసే పరిస్థితి లేదు, బయట నుంచి ఎవడైనా వచ్చి దొబ్బితే పడిపోతాడు. వాచ్‌మెన్లు సరిగా లేరు, పోలీసు నిఘా లేదు. అమ్మాయిల హాస్టళ్లలో దుర్మార్గమైన పరిస్థితి కనబడుతోంది. దీనిమీద మంత్రిగారు ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ట్రైబల్ వెల్ఫేర్ అంశం చాలా పెద్ద ఇష్యూ . ఒకసారి మంత్రిగారు ఆలోచన చేయాలి. గత పది సంవత్సరాల లెక్కలు తీస్తే, ట్రైబల్ వెల్ఫేర్‌కు కేటాయించిన నిధులలో రూ. 4వేల కోట్లు ఖర్చు పెట్టకుండా దారి మళ్లించబడ్డాయి. పరిస్థితి ఈవిధంగా వుంటే ఇక గిరిజన సంక్షేమం ఎలా జరుగుతుంది? మాడా ఆఫీసుల్లో అవినీతి, ఐటిడిఏ ఆఫీసుల్లోనూ అవినీతి . గతంలో గిరిజనులకు వ్యక్తిగత రుణాలు ఇచ్చే వారు. ఈరోజు ఏ బ్యాంకర్ కూడా గిరిజనులకు అప్పు ఇచ్చే పరిస్థితి లేదు. మాడా ఆఫీసుల్లో డబ్బులు ఇవ్వనిదే ఎప్పుడూ పని చేసే పరిస్థితి లేదు. ఐటిడిఏ లలో కూడా అదే పరిస్థితి వుంది. మరీ ముఖ్యంగా ట్రైబల్ వెల్ఫేర్ అంటేనే క్రింది నుంచి పై వరకు ఆఫీసర్లలో ఎవ్వరికీ బాధ్యత లేదు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి పోయినా స్పందించి పని చేసే పరిస్థితుల్లో లేరు. కాబట్టి దయచేసి మంత్రిగారు ఈ గిరిజన సంక్షేమానికి సంబంధించి ప్రత్యేకమైన చొరవ తీసుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

తర్వాత సోషల్ వెల్ఫేర్ అధ్యక్షా . 2007-08 బడ్జెటులో రూ. 1710 కోట్లు యస్సీ సంక్షేమానికి కేటాయించారు. 2008-09 లో రూ. 2253 కోట్లు కేటాయించారు. దీంట్లో అంకెలు బాగా చూపించారు. దాదాపుగా ఒక ఆరేడు కోట్ల రూపాయలు పెంచినట్లు అంకెలలో చూపించారు. కానీ అదంతా ఖర్చు అవుతుందని మాత్రం మేము నమ్మడం లేదు. కేటాయింపులు అంకెలలో చూపిస్తున్నారే తప్ప ఖర్చు చేయడం లేదు. వివక్షత చూపిస్తున్నారు. ఈ విషయాలను ఆలోచించవలసిన అవసరం వుంది. స్కాలర్‌షిప్పులకు సంబంధించి 2008-09 లో రూ. 550 కోట్లు కేటాయించారు. యస్సీ పిల్లలకు ఇది సరిపోతుందా? ఎంతో మంది యస్సీ పిల్లలు ఈనాడు చదువుకుంటున్నారు. వారికి కావలసిన స్కాలర్‌షిప్పులను సకాలంలో అందజేయవలసిన బాధ్యత మన మీద వుంది. 2001 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 1,23,39,496 మంది యస్సీలున్నారు. వీరిలో యాభై శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారే. రాష్ట్ర జనాభాలో

16.2 శాతం వున్న యస్సీలకు ఈరోజు కేటాయించేది రెండు వేల రెండు వందల యాభై మూడు కోట్ల రూపా యాలా? 16.2 శాతం వున్న జనాభాకు రూ. 2253 కోట్లు కేటాయిస్తూ, మీ అందరికీ బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పిస్తాం, మీ సంక్షేమం కొరకు పని చేస్తున్నాం, స్కూల్స్ , కాలేజీలు కట్టిస్తున్నాం, స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాం అని చెబుతున్నపుడు ఈ కేటాయింపుల సరిపోతాయా? అని అడుగుతున్నాను. ఈ విషయంపై మంత్రిగారు ఆలోచిన చేయాలని కోరుతున్నాను. యస్సీలకు సంబంధించి భూమి కొనుగోలు పథకం ఒకటి వుంది అధ్యక్షా . ఎకరాలకు రూ. 60 వేలు ఇచ్చి భూమిని కొనమంటున్నారు. ఈరోజు చూస్తున్నాం, గ్రామీణ ప్రాంతాలలో ఎకరం లక్ష రూపాయలకు పైగానే రేటు పలుకుతోంది. రెండు, మూడు లక్షలు పెడితేగానీ ఎకరం భూమి దొరికే పరిస్థితి లేదు. బడ్జెటులో మాత్రం ఎకరం రూ. 60 వేలకు కొనండని కేటాయింపులు చేస్తూ, కలెక్ట ర్లకు, యస్సీ కార్పోరేషన్ ఇ.డి. లకు అప్పజెప్పుతున్నారు. ఎకరం రూ. 60 వేలకు ఎవ్వడూ ఇవ్వడు , వాళ్ల పేద యస్సీలకు భూమి కొనుగోలు చేసి ఇచ్చే పరిస్థితి లేదు. ఆవిధంగా ఈ నిధులను మురగబెట్టి, చివరకు ల్యాప్స్ చేసి వేరే దానికి మళ్లించి, కేవలం గొప్పగా చేశామని అంకెలు చూపించి, వాస్తవంలో వారి అభివృద్ధి కొరకు పని చేసే పరిస్థితుల్లో లేరు. దీని మీద ఆలోచన చేయాలి, భూమి కొనుగోలు పథకం క్రింద ఎకరాకు రూ. 2 లక్షల కంటె తక్కువ ఇస్తే , ఈ పథకం నిర్వీర్యమైపోతుంది, ఉపయోగపడకుండా పోతుంది. కనుక ప్రభుత్వం ఎకరాకు రూ. 2 లక్షలు ఈ ల్యాండ్ పర్చేజింగ్ స్కీముకు ఎలోకేట్ చేయాలని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొ స్తున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి యస్సీ కార్పోరేషన్‌కు రావలసిన సెంట్రల్ ఫండ్ రూ. 150 కోట్లు రాకుండా పోయింది. సకాలంలో వీళ్లు లెక్కలు చెప్పకపోవడం వల్లగానీ, లేక పోతే , కేంద్రం నుంచి తీసుకరావడంలో విఫలమం కావడం వల్లనేమో గానీ మొత్తం మీద సెంట్రల్ గవర్నమెంటు నుంచి యస్సీ కార్పోరేషన్‌కు రావలసిన రూ . 150 కోట్లు రాకుండా పోయాయని మా సర్వేలో తేలింది. కేంద్రం నుంచి రావలసిన రూ. 150 కోట్లు తీసుకరారు, ఈ బడ్జెటులో కేటాయింపులు అధికంగా చేయరు, కేటాయించిన నిధులను ఖర్చు చేయరు. పరిస్థితి ఈ విధంగా వుంటే మరి ఏవిధంగా యస్సీ సంక్షేమం చూస్తారో ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గత పది సంవత్సరాల కాలంలో యస్సీల సంక్షేమం కోసం సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించిన రూ. 13200 కోట్ల నిధులను వేరే డిపార్టు మెంట్లకు డైవర్ట్ చేశారు. దానిమీద గౌరవ మంత్రిగారు ఆలోచన చేసి, యస్సీ పేదల సంక్షేమం కోసం కేటా యించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు పెట్టేలా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

1980 వ సంవత్సరంలో శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధాన మంత్రిగా వున్నపుడు యస్సీ, యస్టీలను దృష్టిలో పెట్టుకుని స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్‌ను తెచ్చారు. జనభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి ఖర్చు చేయాలని చెబుతూ అన్ని రాష్ట్రాలకు సర్క్యులర్ పంపించడం జరిగింది. యస్‌సిపి ప్రకారం యస్సీలకు సంబంధించి 16.2 శాతం గానీ, యస్టీలకు సంబంధించి 6.6 శాతం గానీ, వీరి జనాభా దామాషా ప్రకారం డబ్బులు ఖర్చు చేయమని ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధీగారు సూచిస్తే, ఈ ప్రభుత్వాలలో ఎవ్వరూ కూడా సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవు. యస్సీలకు సంబంధించి 16.2 శాతం ప్రకారం లెక్కలు చూస్తే, 2007-08 బడ్జెటులో రూ. 5340 కోట్లు రావాలి. యస్సీ జనాభా దామాషా ప్రకారం బడ్జెటు కేటాయింపులు చేయవలసి వుంది. కానీ ఆ జనాభా దామాషా పద్ధతిని పక్కనబెట్టి ఏదో సంక్షేమం కోసం చేస్తున్నామని తోచింది కేటాయించారు. వారి ప్రయారిటీస్ వారికి వున్నాయి, జలయజ్ఞం, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు అంటూ , యస్సీ జనాభా దామాషాకు అనుగుణంగా నిధులు కేటాయించకుండా చేస్తున్నారు. జనాభా దామాషా ప్రకారం

యస్సీలకు రూ. 5340 కోట్ల నిధులు కేటాయించవలసి ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించలేదు , కేటాయించిన నిధులను కూడా పూర్తి స్థాయిలో ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. పోయిన సంవత్సరం అంటే 2007-08 బడ్జెటులో మనకు రావలసిన వాటా రూ. 5340 కోట్లయితే కేవలం రూ. 826 కోట్లు మాత్రమే కేటాయించారు. జనాభా దామాషా ప్రకారం రావలసిన నిధులు కేటాయించే పరిస్థితుల్లో లేరు.

అలాగే యస్టీలకు సంబంధించి 2007-08 లో రూ. 1200 కోట్లు కేటాయించవలసివుంటే రూ. 312 కోట్లు మాత్రమే కేటాయించారు. జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించడం లేదు, కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. 2008-09 సంవత్సరం బడ్జెటులో జనాభా దామాషా ప్రకారం ప్లాన్ గానీ, నాన్ ప్లాన్ క్రింద గానీ యస్సీలకు రూ. 7768 కోట్లు కేటాయించాలి, కానీ ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ. 1293 కోట్లు . అంటే సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వానికి ఎంత వివక్షత వుందో మనకు అర్థం అవుతోంది. దీన్ని జాగ్రత్తగా గమనించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, యస్సీ, యస్టీలకు సంబంధించి ఆర్థికాభివృద్ధితో బాటు వారికి సామాజిక భద్రత కల్పించడం కూడా చాలా ముఖ్యం . ఏ ఆఫీసులో చూసినా, ఏ రంగంలో చూసినా, ప్రజాప్రతినిధులలో చూసినా, యస్సీ యస్టీలకు చెందిన వాళ్లకు ఎక్కడా కూడా సామాజిక భద్రత లేదు. ఎవరి స్థాయిలో వారికి వివక్షత వుంది. అనేక సందర్భాలలో అనేక రకాల వివక్షతకు గురవుతున్నాం . యస్సీ, యస్టీలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, అవమానాలు జరుగుతున్నాయి. కావున యస్సీ, యస్టీలకు సంబంధించిన సామాజిక భద్రత విషయంపై ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఇప్పటికీ కూడా యస్సీ, యస్టీలకు సంబంధించి రాష్ట్రంలో 25 వేల కేసులు పెండింగులో వున్నాయి. గ్రామాలలో ఎక్కడైనా ఒక యస్సీ - ఫలానా వ్యక్తి నన్ను కులం పేరుతో దూషించాడు, కేసు బుక్ చేయండని అడిగితే, ఏ పోలీసు అధికారి కూడా కేసును బుక్ చేసి ఎంక్వైరీ చేసే పరిస్థితిలో లేడు . పలుకుబడి గల వ్యక్తులైతే కలెక్టర్ దగ్గరకో, యస్పీ దగ్గరకో పోతే తప్ప క్రింది స్థాయిలో అధికారులు కేసులు బుక్ చేసి యస్సీలకు న్యాయం చేసే పరిస్థితులు లేవు. కాబట్టి ఈ సామాజిక భద్రత విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.
మ. 12.40

మనం అంతా ప్రైవేట్ రంగం వైపు వెళ్తున్నాము. గత ప్రభుత్వాన్ని అన్నాము. ఈ ప్రభుత్వం కూడా అదే మార్గంలో వెళ్తుంది. ప్రైవేట్ రంగంలో కూడా ఎస్.సి, ఎస్.టిలకు రిజర్వేషన్స్ ఇవ్వాలని కోరుతున్నాము. మన ప్రాంతాలలో ప్రభుత్వం కారుచౌకగా ఇతరులకు భూములిస్తుంది. ప్రభుత్వ రంగంలో ఏ విధంగా ఎస్.సి, ఎస్.టిలకు రిజర్వేషన్స్ కల్పిస్తున్నామో, ఆ విధంగా ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్స్ కల్పించవలసిన అవసరం ఉందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఎస్.సిలకు సంబంధించి ఉపాధికల్పన విషయంలో ప్రతి జిల్లాలో లెథర్ ఇండస్ట్రీస్‌ని ఏర్పాటు చేసి, వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని, ఆ విధంగా స్థానికంగా ఉండే ఎస్.సిలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తమ దృష్టికి తీసుకొస్తున్నాను. ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చెయ్యమని వామపక్ష పార్టీలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాయి. వారికి సంబంధించిన సమస్యలన్నీ నోడల్ ఏజెన్సీ ద్వారానే పరిష్కారం అవుతాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాము. దీనిపై అసెంబ్లీలో కూడా చర్చ జరిగింది. గౌరవముఖ్యమంత్రి గారు కూడా నెల రోజులలో నోడల్ ఏజెన్సీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అది ఏర్పాటు చేశారు. ఉన్న దాని పేరు మార్చారు తప్ప ఇంకొకటి చెయ్యలేదు. గతంలో ఏ విధంగా ఉందో అదే విధంగా చేశారు. దానికి స్వయంప్రతిపత్తి కలిగిన ఒక శాఖ ఉండాలి. ఎస్.సి, ఎస్.టి జనాభా ప్రాతిపదికన వచ్చే

డబ్బును ఒకే గొడుగు క్రిందికి తీసుకొచ్చి దానికి ప్రత్యేకమైన బాడీని ఏర్పాటు చెయ్యాలి. ఆ విధంగా మేము అడిగాము. ఈ ప్రభుత్వం వేసిన నోడల్ ఏజెన్సీ ఏమిటంటే, మంత్రి గారు దానికి ఛైర్మన్‌గా ఉంటారు, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఒక మెంబర్‌గా ఉంటారు, ఫైనాన్స్ సెక్రెటరీ ఇంకొక మెంబర్‌గా ఉంటారు, సంక్షేమ శాఖకు సంబంధించిన సెక్రటరీ కూడా మెంబర్‌గా ఉంటారని చెప్పారు. ఇది గతంలో లేదా? సంబంధిత శాఖా మంత్రి ఆ శాఖకు సంబంధించి ఎప్పుడైనా రెవ్యూ చేసుకోవచ్చు, డబ్బు ఎందుకు ఖర్చు కాలేదని ఎప్పుడైనా అడగొచ్చు. వారికి ఆ అజమాయిషీ ఉంటుంది. మేము అడిగింది ఏమిటి? పాత దానికే పేరు మార్చి ఇదే నోడల్ ఏజెన్సీ అన్నారు. జనాభా ప్రకరంగా వచ్చే డబ్బుని ఒక గొడుగు క్రిందికి తీసుకొచ్చి, రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకూ దాని కొరకు ప్రత్యేకమైన బాడీని ఏర్పాటు చేసి మాకు కేటాయించిన డబ్బును ఖర్చు చెయ్యమని అడిగాము. ఆ విధంగా కాకుండా మంత్రిని ఛైర్మన్‌గా వేసాము, ఇవన్నీ చెబుతున్నారు. మేము చెప్పిన పద్ధతిలో నోడల్ ఏజెన్సీ ఉండాలి. అప్పుడే ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన బడ్జెట్ వారికి ఖర్చు చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఆలోచించాలని తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, మహిళా శిశు సంక్షేమం మరియు వికలాంగుల సంక్షేమం గురించి చెబుతాను. దీంట్లో ప్లాన్ క్రింద 1259.87 కోట్ల రూపాయలు, నాన్ ప్లాన్ క్రింద 68.52 కోట్ల రూపాయలు మొత్తం కలిపి 1328.39 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇది చాలా ఇంపార్టెంట్ శాఖ. అంత పెద్దగా మనకు కనిపించదు. దాని ప్రాధాన్యత చాలా పెరిగిపోయింది. గ్రామాలలో అంగన్‌వాడీ వర్కర్స్, ఆయాలు, గ్రామీణ ప్రాంతంలో సంక్షేమానికి ఉపయోగపడే కార్యకర్తలు వీళ్లందరూ ఈ శాఖ పరిధిలోకి వస్తారు. మొత్తం 1328.39 కోట్ల రూపాయలు మహిళా శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమానికి కేటాయించామని చెబుతున్నారు. అందరినీ కలిపేసారు. అది కరెక్ట్ కాదు. ఈ శాఖకు సంబంధించి సరైన బడ్జెట్ కేటాయింపు జరగలేదు. మేము అంగన్‌వాడీ వర్కర్స్ గురించి చాలా రోజుల నుండి పోరాటం చేస్తున్నాము. అంగన్‌వాడీ వర్కర్స్‌కు జీతాలు పెంచమని అడిగాము. గతంలో వెయ్యి రూపాయలు ఉండేది. మేము చేసిన పోరాటం వల్ల వారికి, రెండు వందల రూపాయలు, ఆయాలకు రెండు వందల రూపాయలు, వర్కర్స్‌కి నాలుగు వందల రూపాయలు పెంచారు. వాళ్లు పొద్దున నుండి సాయంత్రం వరకూ అన్ని పనులూ చేస్తారు. గ్రామాలలో సర్పంచ్ మొదలుకొని ఎం.ఎల్.ఏలు, ఎం.పీలు అందరూ అంగన్‌వాడీ వర్కర్స్ మీద అజమాయిషీ చేస్తారు. గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లల సంరక్షణలో వాళ్లు చాలా కష్టపడి చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం లో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు ఎనభై రూపాయల కూలీ అని చెబుతున్నాము. ముప్పై రోజులకు ఇరవై నాలుగు వందల రూపాయలిస్తుంటే, వీళ్లకు 1400 రూపాయలు ఇస్తున్నాము. 1400 రూపాయలచ్చి పొద్దున నుండి సాయంత్రం వరకూ పనిచెయ్యమని చెబుతున్నాము. మొన్న సెంట్రల్ బడ్జెట్ అనౌన్స్ చేశారు. వీళ్లకు కొంత బడ్జెట్ పెరిగింది, జీతాలు పెరిగాయని చెప్పారు. సంతోషం. అది కూడా పూర్తి స్థాయిలో పెంచడం లేదు. ఆడవాళ్లతో పనిచేయించుకుంటున్నాము. వాళ్లు ఉసురు మంచిది కాదు. వాళ్లకు సరైన వేతనం ఇవ్వవలసిందే. ఆ విధంగా ఆలోచన చెయ్యాలి.

అధ్యక్షా, చివరిగా వికలాంగుల గురించి చెబుతాను. వికలాంగులంటే, చెవుడు, మూగ వంటి వాళ్లు. ఈ మధ్యన నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ వాటర్ తాగి చాలా మంది వికలాంగులైపోయారు. మనం పెన్షన్స్ ఇస్తున్నాము. యాభై రూపాయల నుండి రెండు వందల యాభై రూపాయలు చేసారు. సంతోషం. వికలాంగులకు కూడా అంతే ఇస్తామనడం అన్యాయం. వాళ్లు ఏ వృత్తి చెయ్యలేరు. వాళ్లకు అయిదు వందలు కాదు, పన్నెండు వందల రూపాయల పెన్షన్ ఇవ్వాలని మేము కోరుతున్నాము. ఆ విధంగా చేస్తే వారి జీవనం గడుపుకోడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. హౌసింగ్‌కు సంబంధించి

ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలకు సంబంధించి కొన్ని సమస్యలు తమరి దృష్టికి తీసుకొచ్చాము. వీటి మీద ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలకు సంబంధించి యూనిట్‌కాస్ట్‌ను పెంచకపోతే వాళ్లు ఇళ్లు కట్టుకోలేరని, ఆ దిశలో ప్రభుత్వం ఆలోచన చెయ్యాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, కేంద్రప్రభుత్వం ఫిబ్రవరి, 29వ తేదీన 2008-09 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను, భారతదేశ ప్రభుత్వం తరపున, దేశానికి సంబంధించిన బడ్జెట్ పార్లమెంట్‌కు ప్రెజెంట్ చేశారు. ప్రత్యేకంగా రైతాంగం యొక్క సమస్యలను తీర్చడం కోసమై, రైతులు ఆర్థికసంక్షోభంలో ఉన్నారని ,గడచిన నాలుగు సంవత్సరాలుగా, ఎన్నో రకాలుగా రైతాంగానికి ఎంతో మేలు చేసినా ఇంకా మరింత మేలును చెయ్యాలని, ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని అరవై వేల కోట్ల రూపాయల ఓవర్ డ్యూ బకాయిలను రద్దు చేసి ఒక చరిత్ర సృష్టించే ఏర్పాటు చేసాము. ఇంత గొప్ప రిలీఫ్ కేంద్రప్రభుత్వం ఇవ్వగలుగుతుందని చాలా మంది ఊహించలేదు. ఒకేసారి 60 వేల కోట్ల రూపాయల మేలు అది. ఒకసారి వెనక్కి తిరిగి చూస్తే, 2004 వ సంవత్సరంలో మే మాసంలో అధికారంలోకి వచ్చిన రాష్ట్రప్రభుత్వం కాని, కేంద్రప్రభుత్వం కాని రైతాంగానికి సంబంధించి మేలు చేసే విషయంలో ఏమాత్రం వెనకాడగ, ఎప్పుడు ఏ విధమైన మేలు చెయ్యాలో, ఆ విధంగా మేలు చెయ్యడానికి ముందుకు వచ్చాము. కేంద్రప్రభుత్వం మన్మోహన్‌సింగ్ గారి నాయకత్వంలో, యు.పి.ఎ ఛైర్‌పర్సన్‌గా శ్రీమతి సోనియా గాంధి గారి ఆధ్వర్యంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యు.పి.ఎ పార్టీ అధికారంలోకి వచ్చినతరువాత ప్రతి నిత్యం రైతాంగానికి సంబంధించిన ప్రత్యేకమైన మేలు చెయ్యడానికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపించారు.

మ.12.50

రైతాంగానికి సంబంధించి ఇచ్చే అప్పులు మూడు సంవత్సరాల్లో రెట్టింపు చేయాలనే నిర్ణయం తీసుకున్నాం. అంతకు ముందు సంవత్సరాల్లో ఎప్పుడు కూడా వ్యవసాయానికి సంబంధించిన అప్పులు బ్యాంకులు ఇచ్చింది కేవలం పన్నెండు నుంచి పదమూడు శాతం కన్నా ఎక్కువ లేకపోతే కేంద్ర ప్రభుత్వం మొదటి మూడు సంవత్సరాల్లో రెట్టింపు చేసే విధంగా ఏర్పాటుచేసింది. సంవత్సరానికి సగటున ఇరవై ఐదు శాతం చొప్పున రుణాలు పెంచే ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా చేశాం కాబట్టే మొదటి మూడు సంవత్సరాల్లో వ్యవసాయరుణాలు రెట్టింపు అయ్యాయి. మన రాష్ట్రంలో వ్యవసాయ రుణాలు మూడు సంవత్సరాల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలనుంచి ఇరవై రెండు వేల కోట్ల రూపాయలకు పెరిగాయి.

వ్యవసాయరుణాలకు విధించే వడ్డీ కూడా గతంలో పదమూడు నుంచి పదిహేను శాతం ఉండడంతో అంత వడ్డీ కట్టలేని పరిస్థితిలో రైతులున్నారని కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేటును తొమ్మిది శాతానికి తగ్గించే ఏర్పాటు రిజర్వ్ బ్యాంకు ద్వారా చేసింది. గ్రామీణ బ్యాంకులు కానీ, వాణిజ్య బ్యాంకులు గానీ లేకపోతే సహకార సంస్థలు ద్వారా ఇప్పించే అప్పులు అన్ని కూడా తొమ్మిది శాతానికి తగ్గించే ఏర్పాటు ముందు చేసింది. కానీ ఆ తొమ్మిది శాతం కూడా రైతాంగం భరించలేరనే ఉద్దేశంతో మరో రెండు శాతం కూడా కేంద్రప్రభుత్వం బ్యాంకులకు సబ్సిడీద్వారా ఇప్పించి కేవలం ఏడు శాతం వడ్డీ వసూలు చేసే ఏర్పాటుచేసింది. మన రాష్ట్ర ప్రభుత్వం మరికొంత ముందుకు వెళ్లి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి సంవత్సరంలోనే కోఆపరేటివ్ రుణాలను ఐదు శాతానికి తగ్గించడం జరిగింది. వచ్చే సంవత్సరంనుంచి అన్ని

రుణాలకు పావలా వడ్డీ వర్తింపజేసే ఏర్పాటు చేస్తున్నాం. ఏ ఒక్క చోట కూడా రైతులకు ఏ విధమైన మేలు చేసే విషయంలో కూడా మేం వెనక్కు పోలేదు.

(అధికారపక్షనుంచి చప్పట్లు)

కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిటీని నియమించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరలా పునరుజ్జీవింప చేయడానికి ఏమి మార్గాలున్నాయో, ఆ ప్రతి మార్గాన్ని కూడా అన్వేషించాలని ఆదేశించింది. ఆ మేరకు స్వామినాథన్ కమిటీ రిపోర్టును కూడా సీరియస్‌గా పరిగణనలోకి తీసుకొని, ఆ మేరకు రైతులకు సంబంధించిన మేలు చేసే ప్రక్రియ కార్యక్రమం మొదలుపెట్టింది. మన రాష్ట్రానికి సంబంధించి ఇంతకు ముందు కూడా చెప్పడం జరిగింది. 2004వ సంవత్సరంలో మే నెలకు ముందున్న ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలో ఉన్నా, లేదని చెప్పడానికి ప్రయత్నం చేసింది. ఏదైనా జబ్బు, రుగ్మత ఉంటే దానిని దాచుకొంటే దాగదు. దానికి అవసరమైన వైద్యం చేయించవలసిన అవసరముంది. 2004వ సంవత్సరంలో రాష్ట్రంలో చాలా ఎక్కువగా అనగా 600కు పైగా ఆత్మహత్యలు రికార్డ్ అయ్యాయి.

మా ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు రైతుల ఆత్మహత్యలు ఎన్ని జరిగాయో, అవన్నీ ఎప్పటికప్పుడు రిపోర్టు ఇప్పించే ఏర్పాటుచేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, అంతకు ముందు ప్రభుత్వంలాగా ఆత్మహత్యల విషయాన్ని దాచిపెట్టుకోకుండా ఎందుకు జరుగుతున్నాయని పరిశీలించాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాల్లో మొదటిది ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రత్యేక ప్యాకేజి ఇప్పించాం. అది ఒక్కటే కాదు. కేంద్ర ప్రభుత్వం కూడా భారతదేశంలో తీవ్రమైన సంక్షోభం ఉండి ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్న జిల్లాలను 31 గుర్తిస్తే, అందులో మన రాష్ట్రంలోని 16 జిల్లాలు ఉన్నాయి. ఈ పదహారు జిల్లాలకు సంబంధించి తొమ్మిది వేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజి ఇచ్చారు.

అందులో 1962 కోట్ల రూపాయలు పూర్తిగా వడ్డీకి సంబంధించి రాయితీ ఉంది. ఆ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరించే విధంగా ఏర్పాటుచేసింది. ఇదే కాకుండా సీడ్ రీప్లేస్‌మెంట్‌కు, హార్టికల్చర్‌కు ప్రత్యేకమైన డబ్బు ఇవ్వడంలాంటి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడం జరిగింది. ఇవన్నీ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం 2004లో అధికారంలోకి వచ్చిననాటినుంచి నిత్యం రైతులకు మేలు చేయాలనే ఉద్దేశం తప్ప మరొకటి లేదు. అధికారంలోకి వచ్చిన మొదటిరోజునే తెలంగాణ ప్రాంతంలోని వెనుకబాటుతనాన్ని గుర్తించింది. ఈ ప్రాంతంలోని రైతులు అత్యధికంగా బావులకు, బోరుబావులకు మోటార్లు, పంపుసెట్లు పెడుతున్న విషయాన్ని కూడా గమనించింది. గత ప్రభుత్వం హార్స్ పవర్‌కు యాభై రూపాయలు వసూలుచేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ మొత్తాన్ని 250 రూపాయలకు, ఆ తరువాత 500 రూపాయలకు పెంచిన పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మేరకు అధికారంలోకి వచ్చిన మొట్టమొదటిరోజునే రాష్ట్రంలో రైతాంగానికి కరెంటు ఇచ్చిన ఘనత మాది అని సవినయంగా మనవిచేస్తున్నాను. ఆ రోజు నుంచి ఈ రోజువరకు నిర్విఘ్నంగా ఉచిత కరెంటును ఇచ్చే ఏర్పాటుచేస్తున్నాం. అంతకు ముందు ఉన్న ప్రభుత్వం రైతులకు వ్యవసాయంకోసం ఏ విధంగా ఇచ్చిందో, అదే విధంగా ఒక్క గంట సరఫరా కూడా తేడా లేకుండా నాణ్యమైన కరెంటు, వారిచ్చిన దాని కంటె మేలైన కరెంటు ఇచ్చిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది.

ఉచితంగా రైతులకు కరెంటు ఇవ్వడమే కాకుండా, మేం అధికారంలోకి వచ్చిన మరు క్షణమే గడచిన నాలుగు సంవత్సరాలుగా ఉన్న రైతులు చెల్లించవలసిన 1230 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను రద్దుచేసిన ఘనత మా ప్రభుత్వానిదని మనవిచేస్తున్నాను. ప్రతి విషయంలో రైతులకు ఎక్కడ, ఏవిధమైన ప్రయోజనం కావాలంటే ఆ ప్రయోజనం కల్పిస్తున్నాం. వ్యవసాయశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయడం, పొలంబడి ఏర్పాటు చేసి వ్యవసాయానికి సంబంధించిన ప్రతి మెలకువను రైతాంగానికి నేర్పించే ఏర్పాటుచేయడం, రైతు సదస్సులు, రైతు చైతన్యయాత్రలు ఏర్పాటుచేయడం చేశాం. ఇంతకు ముందు వ్యవసాయాధికారులు గ్రామాలకు వెళ్లేవారు కాదు, వారు గ్రామాలను చూసి ఉండరు. ప్రతి గ్రామానికి కూడా వ్యవసాయాధికారులను తీసుకొని వెళ్లడమే కాకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన అధికారులు కూడా గ్రామాలకు వెళ్లడం, ఆ గ్రామాలలోని పరిస్థితులను కూలంకషంగా అధ్యయనంచేసి ఎటువంటి పైర్లు వేయడానికి అవకాశాలున్నాయో రైతులకు తెలియజేయడం జరిగింది. ఇవన్నీ మేం చేశాం కాబట్టే మేం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగానికి సంబంధించి దిగుబడులు బాగా పెరిగాయి.

ఈ రాష్ట్రంలో ఇప్పటికీ కూడా బోరుబావుల కింద, బావులకింద, భారీ, మధ్య తరహా, చిన్నతరహా సేద్యపు ప్రాజెక్టులకింద రాష్ట్రంలో కేవలం మూడున్నర కోట్ల ఎకరాలకు మాత్రమే అనగా మొత్తం వ్యవసాయ భూమిలో 45 శాతం మాత్రమే మేలు జరుగుతుందని, మిగిలిన 55 శాతం భూమికి నీటి సదుపాయం లేదని, కావున ఆ ప్రాంతాలకు కూడా నీరందించాలనే ఉద్దేశంతో మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఇరిగేషన్ మిషన్ (జలయజ్ఞం)ను సుమారు లక్ష కోట్ల రూపాయలతో కోటి ఎకరాలకు నీరు అందించేందుకు చాలా పెద్ద ఎత్తున ప్రారంభించాం. ఆ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే పదహారు లక్షల ఎకరాలకు నీరందించే ఏర్పాటు చేశాం కాబట్టే వ్యవసాయ దిగుబడులు గణనీయంగా పెరిగాయి.

రాష్ట్రంలో వర్షాలు కూడా ఇంతకు ముందు కంటె ఇప్పుడు బాగా పడ్డాయి. 2004వ సంవత్సరం కంటె 2005లో మంచి వర్షాలు పడడంతో మంచి వ్యవసాయ దిగుబడులు వచ్చాయి. 2005 కంటె 2006లో, 2006 కంటె 2007లో వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురవడంతో దిగుబడులు బాగా వచ్చాయి. ప్రస్తుత సంవత్సరం ఎవరూ ఊహించని విధంగా 190 లక్షల టన్నుల ఆహారధాన్యాల దిగుబడి వచ్చింది. గతంలో ఎప్పుడు కూడా ఇంత ఎక్కువ దిగుబడి రాలేదు. కనీసం దరిదాపులో కూడా ఎక్కడా లేదు. అటువంటి దిగుబడి ప్రస్తుత సంవత్సరంలో వచ్చింది.

గత ప్రభుత్వం అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాల్లో ఏడు సంవత్సరాలు పూర్తిగా కరవు వచ్చింది. ఆ ఏడు సంవత్సరాలను పక్కనపెట్టితే మిగిలిన రెండు సంవత్సరాలలో వర్షాలు బాగా కురిశాయి, మంచి పంటలు కూడా పండాయి. అందులో 2000వ సంవత్సరం చెప్పుకోదగ్గది. ఆ సంవత్సరంలో 160 లక్షల టన్నుల ఆహారధాన్యాల దిగుబడి వచ్చింది. తరువాత 2002వ సంవత్సరంలో దిగుబడి 160 లక్షల టన్నుల నుంచి 106 లక్షల టన్నులకు వచ్చింది. ఆ సంవత్సరంలో తీవ్రమైన వ్యవసాయ సంక్షోభం వచ్చింది. మామూలుగా రావలసిన దిగుబడిలో కేవలం సగం మాత్రమే అనగా అరవై శాతం మాత్రమే వచ్చింది. అటువంటి పరిస్థితుల్లో కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి కేంద్ర ప్రభుత్వంద్వారా రాష్ట్ర రైతాంగానికి సంబంధించిన అప్పులను పూర్తిగా మాఫీ చేయించాలనే ఆలోచన కొంచెం కూడా రాలేదు.

మ.1.00

ఈరోజు ఉన్న పరిస్థితుల్లో రైతులకు సంబంధించిన గిట్టుబాటు ధరలు సరిగా రావడం లేదు కాబట్టి కనీ స మద్దతు ధర పెంచే ప్రయత్నాన్ని చేయాలనే ఆలోచన కూడా వారికి ఎప్పుడూ రాలేదు. మేము అధికారంలోకి వచ్చాక నాలుగు సంవత్సరాలు కూడా కాకుండానే రు.190/- ఒక్క వరి ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర పెంచితే దానికి ముందు మేము అధికారంలోకి రాకముందు నాలుగు సంవత్సరాల్లో ఎంత పెరుగుదల వచ్చిందని చూస్తే కేవలం రు.60/- మాత్రమే వచ్చింది. రు.60/- ఎక్కడ, రు.190/- పెరుగుదల ఎక్కడ? దయచేసి గమనించండి. అంతకు ముందు ఎప్పుడూ కూడా కనీస మద్దతు ధర పెంచాలనే ఆలోచన గత ప్రభుత్వానికి రాలేదు. ఏ ఒక్క రోజు కూడా రైతాంగానికి సంబంధించిన వడ్డీగానీ, అసలుగానీ మాఫీ చేయించాలనే ఆలోచన వారికి రాలేదు. రైతుల గురించి ఎక్కడైనా మాట్లాడాలనే ఆలోచనే వారికి రాలేదు. వ్యవసాయం అంటే పూర్తిగా నిర్లక్ష్యం, వ్యవసాయం దండుగ అన్న ప్రభుత్వాలు ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు. ఆ విధమైన పరిస్థితి నుంచి ఇవాళ వ్యవసాయం పండుగ అనే పరిస్థితికి తీసుకు వచ్చామని మనవి చేస్తున్నాను.

గడచిన నాలుగు సంవత్సరాలుగా మేము చేసిన మంచి కార్యక్రమాల వల్ల మంచి వ్యవసాయ ఉత్పత్తులు వచ్చినా, 190 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి వచ్చినా కూడా ఈ నాలుగు సంవత్సరాల్లో జరిగిన మేలు బాగానే ఉన్నా మరింత మేలు రైతాంగానికి చేయాలని, మరింత మేలు రైతులు పొందవలసిన అవసరం ఉందనే ఉద్దేశంతో ఏయే రైతులు 2004 వ సంవత్సరంలో, 2006 వ సంవత్సరంలో ఓవర్‌డ్యూలు ఉన్నారో వారికి కూడా ఈ రిలీఫ్ వర్తింప చేసి, 2007 వ సంవత్సరం మార్చి నాటికి అప్పులు తీసుకొని 2007 వ సంవత్సరం డిసెంబరు నాటికి ఓవర్‌డ్యూ అయిన అప్పులన్నీ సన్నకారు, చిన్నకారు రైతులకు పూర్తిగా అప్పుల మాఫీ, పెద్ద రైతులకు 25శాతం రిబేట్‌తో వన్ టైము సెటిల్‌మెంట్ ఇప్పించే ఏర్పాటు కేంద్ర ప్రభుత్వం చేసింది. దీని వల్ల భారతదేశంలోని 12 కోట్ల మంది రైతులలో, 4 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుంది. రైతులు ఎప్పుడూ ఇతరుల మాదిరి, పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తల మాదిరో, ఇంకొకరి మాదిరో బ్యాంకులను మోసం చేయాలని ఏ ఒక్క రోజు అనుకోరు. వీలుంటే డబ్బులు కట్టగలిగిన రోజున తప్పనిసరిగా కడతారు. ఎప్పుడైతే అప్పులు కట్టలేకుండా ఉన్నారో అటువంటి రైతులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉండే కట్టలేదనే ఉద్దేశంతో అటువంటి సంక్షోభంలో ఉండి అప్పులు కట్టలేని రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలనే ప్రయత్నం ఇది.

నాలుగు కోట్ల మంది రైతులు అప్పులు కట్టలేకుండా ఉన్నారని గుర్తించి వారికందరికీ మేలు చేసే ప్రయత్నం ఇది. ఈ ప్రయత్నంలో భాగంగా దాదాపు రు.60 వేల కోట్లు అప్పులు రద్దు చేసే ఏర్పాటు జరుగుతోంది. మన రాష్ట్రానికి సంబంధించి ఒక లెక్క ప్రకారం దాదాపు రు.12 వేల కోట్ల రూపాయల బకాయిలు రద్దు అవుతాయని అనుకొంటున్నాం. దీనివల్ల దాదాపు 60 లక్షల మంది రైతులకు ప్రయోజనం వస్తుందని అనుకొంటున్నాం. ఇంకా వర్క్ అవుట్ చేస్తున్నాం. వారం రోజుల లోపల దీనికి సంబంధించిన వివరాలు వస్తాయని అనుకొంటున్నాను. మా దగ్గర ఉన్న లెక్క ప్రకారం probable amounts of waiver for relief to Agriculture sector will be as follows: In case of entire restructure, reschedule loans are eligible. Estimated waiver will be around Rs. 7,400.00 crores + Rs.1593.00 crores + Rs.1408.00 crores, covering about 35.95 lakhs farmers Rs.10,401 crores. Otherwise, if only overdue instalments of restructure and reschedule are to be considered for eligibility, the estimated waiver will be around Rs. 9462.00 crore దీనికి సంబంధించిన ఫైనల్ ఫిగర్స్ ఇంకా రాలేదు. ఏదైనా రు.10,000 కోట్లకు పైగానే ఉండవచ్చు, దాదాపు

రు.12,000 కోట్ల దాకా ఉండవచ్చని అనుకొంటున్నాం. దీని వల్ల 60 లక్షల మంది రైతులు మేలు పొందగలరు. 60 లక్షల మంది రైతులకు మేలు జరుగుతున్నదని అనుకొంటున్నా కూడా ఇది అందరి రైతులకు మేలు జరగడం లేదు. రాష్ట్రంలో కోటి పదిహేను లక్షల మంది రైతులు ఉన్నారు. వీరిలో 90 లక్షలకు పైగా సన్న, చిన్నకారు రైతులు ఉన్నారు. కనీసం ఈ 90 లక్షల మంది రైతుల వరకన్నా మేలు జరగాలనే ఉద్దేశంతో, కేంద్రప్రభుత్వం ఇచ్చింది 60 వేల కోట్ల రూపాయలు. రు.60 వేల కోట్లు చాలా గొప్ప రిలీఫ్ కానీ నేను కేంద్రప్రభుత్వాన్ని అడిగిందేమంటే లక్షా యాభై వేల కోట్ల రూపాయలు రిలీఫ్ ఇప్పించండి అది ఒకే సంవత్సరం కాకపోయినా మూడు సంవత్సరాలలో సంవత్సరానికి ఒక్కొక్క రైతుకు రు.5 వేలు చొప్పున 12 కోట్ల రైతుల్లో 10 కోట్ల మంది సన్న, చిన్న కారు రైతులు ఉంటారు, ఈ 10 కోట్ల మంది రైతులకు ఇచ్చినా సంవత్సరానికి దాదాపు రు.50 వేల కోట్లు ఇస్తే అది ఇన్‌పుట్ సబ్సిడీ గానీ, లేదా మరొకటి గానీ ఏదైనా పేరు పెట్టవచ్చు ఆ విధంగా సంవత్సరానికి రు.50 వేల కోట్లు చొప్పున మూడు సంవత్సరాలు ఇస్తే రైతాంగం బాగు పడడానికి పూర్తిగా అవకాశాలు ఉంటాయనే ఉద్దేశంతో నేను చెప్పడం జరిగింది.

కానీ కేంద్రప్రభుత్వం వారు ఇవ్వగలిగినంత ఇచ్చారు. ఇప్పుడు చేసింది చాలా గొప్ప, కానీ ఇంకా ఎక్కువగా చేసి ఉంటే బాగుండేది అని నాకు ఉంది. ఈ మేలు అందరూ రైతులకు చేసి ఉంటే ఇంకా బాగుండేది అనే ఫీలింగ్ నాకు ఉంది. కేంద్రప్రభుత్వం రు.60 వేల కోట్లు కాకుండా నేను చెప్పినట్లు దేశంలోని పది కోట్ల సన్న, చిన్నకారు రైతులు, రాష్ట్రానికి సంబంధించి వీరిలో 90 లక్షల మంది సన్న, చిన్నకారు రైతులకు ఈ విధంగా లక్షా యాభై వేల కోట్ల రూపాయలు ఇచ్చినా కూడా కౌలు రైతులు ఇంకా మిగిలి పోతారు. కౌలు రైతులకు సంబంధించిన సమస్య మరింత తీవ్రమైనది. గడచిన నాలుగు, అయిదు దశాబ్దాలుగా వివిధ చట్టాలు తీసుకు వచ్చి దున్నే వాడికే భూమి ఇవ్వాలనే పద్ధతుల్లో ఉన్న భూమిని తగ్గించే ఏర్పాటు చేశాం. ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని తీసుకువచ్చి పెద్ద, పెద్ద ధనవంతుల దగ్గర, భూస్వాముల దగ్గర చాలా ఎక్కువగా భూములు ఉంటే ఆ విధంగా భూములు ఉండ కూడదని చెప్పి గరిష్ట భూ పరిమితి చట్టాలు తీసుకు వచ్చి భూములు తగ్గించే ఏర్పాటు చేశాం కాబట్టి చిన్న రైతైనా, భూగరిష్ట పరిమితి చట్టానికి లోబడిన రైతైనా కూడా ఎవరికైనా భూమిని కౌలుకు ఇస్తే, కౌలుకు ఇచ్చామని చెప్పడానికి ముందుకు రారు. ఎందువల్లనంటే దున్నేవాడిదే భూమి అని చెప్పి ప్రభుత్వం ఈ భూమిని తీసేసుకుని వేరొకరికి ఇస్తారేమోనని అనుమానం ఉంటుంది. కాబట్టి కౌలు రైతులను కౌలు రైతులుగా గుర్తించడం కూడా చాలా పెద్ద సమస్యగా ఉంటుంది. మనం ఎన్ని రకాలుగా మేలు చేసినా కౌలు రైతులకు ప్రయోజనం రావడం లేదు.

అధ్యక్షా, ఇప్పటికి రాష్ట్రం మొత్తంలో రైతులకు సంబంధించి 80 లక్షల బ్యాంక్ అకౌంట్లు ఉన్నాయి. ఇందులో 39 లక్షల బ్యాంక్ అకౌంట్లు మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగు సంవత్సరాలలోనే వచ్చాయి. అంతకు ముందు కేవలం 41 లక్షల బ్యాంక్ అకౌంట్లు మాత్రమే ఉన్నాయి. అంటే కోటీ పదిహేను లక్షల మంది రైతులకు గానూ 80 లక్షల మందికి మాత్రమే బ్యాంక్ అకౌంట్లు ఉన్నాయి, ఇంకా 35 లక్షల మంది రైతులకు బ్యాంక్ అకౌంట్లు లేవు. వీరికే కాదు కౌలు రైతులకు చాలా మందికి బ్యాంక్ అకౌంట్లు లేవు. కౌలు రైతులు రైతు మిత్ర గ్రూపుల ద్వారా బ్యాంక్ అకౌంట్లు తీసుకోవచ్చు. రైతు మిత్ర గ్రూపులకు సంబంధించి పది మంది రైతులు కలిసి ముందుకు వచ్చి బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయాలి, కానీ వారు ముందుకు రావడం లేదు, బ్యాంకులు అంత ఎక్కువగా వీరికి మేలు చేసే పరిస్థితి కలగడం లేదు. కాబట్టి ఈ రు.60 వేల కోట్లు అంతా కూడా రాష్ట్రానికి సంబంధించి రు.10 వేల కోట్లు మేలు కూడా కేవలం కొంతమంది రైతులకే వస్తున్నది. అందరూ రైతులకు మేలు రావాలనేది ఈ రాష్ట్ర ప్రభుత్వం మరింత గట్టిగా ఆలోచన చేస్తున్నది.

ఎంతైనా గాని వ్యవసాయాన్ని పూర్తిగా సంక్షోభం నుంచి తప్పించాలనే ఉద్దేశంతో, కనీసం వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచైనా కూడా నేను వ్యవసాయానికి సంబంధించిన అధికారులకు, మా అడ్వయిజర్లకు, మంత్రులకు అందరికీ ఇప్పటికే చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి అసెంబ్లీ సమావేశాలు ముగిసేపల చర్చకు కూడా తీసుకువస్తాం, వచ్చే ఖరీఫ్ లోపల, ఒక పాలసీ ఏదైనా తీసుకువస్తాము. రాష్ట్రానికి సంబంధించి ఈ సంవత్సరం బాగా మంచి పంటలు పండాయి అని అనుకుంటున్నాను. ఇప్పటికున్న అడ్వాన్స్ ఎస్టిమేట్స్ ప్రకారం హార్టికల్చర్‌తో కూడా కలిపి దాదాపు రు. 33 వేల కోట్లు వ్యవసాయానికి సంబంధించిన దిగుబడి వుంటుందని అనుకుంటున్నాను. ఆహార ధాన్యాలనండి, పప్పు దినుసులనండి, నూనె గింజలనండి, హార్టీ కల్చర్ క్రాప్స్ ఇవన్నీ కూడా కలిపి దాదాపు రు. 33,000 కోట్ల దిగుబడి వుంటుందని అనుకుంటున్నాను. నాకు తెలిసినంత వరకు చాలా ఇతర దేశాల్లో చూస్తే రైతులు ప్రొడ్యూస్ చేసే దాంట్లో ఒక 20 శాతమో, 30 శాతమో మళ్లీ రైతులకు సబ్సిడీగా, బోనస్‌గా వెనక్కి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో కూడా ఇటువంటి ఆలోచన మేం చేద్దామనుకుంటున్నాం. కనీసం రు. 33,000 కోట్లు రైతులందరూ కలిసి ప్రొడ్యూస్ చేస్తుంటే, అందులో కొంత భాగం అంటే దగ్గరదగ్గరగా 10 శాతం రైతులకు వెనక్కు బోనస్‌గా చెల్లించే ఏర్పాటు చేస్తే, అప్పుడైతే కౌలు రైతులకు మేలులు వస్తాయి, చిన్న సన్నకారు రైతులకు మేలులు వస్తాయి.

అధ్యక్షా, నా దృష్టిలో నిజంగా రైతు ఎవరంటే, నిజంగా ఎవరైతే పంట పండిస్తాడో వాడే రైతు. నాకు వ్యవసాయ భూముంది, నేను ఇంకొకరికి కౌలుకు ఇచ్చాను, నేను రైతును అంటే అతను నా దృష్టిలో రైతు కాదు. కౌలుకు ఇచ్చి, నా పేరుతో భూముంది కాబట్టి నన్ను రైతు అని చెప్పి అనుకోమంటే అనుకోవడానికి నేను సిద్ధంగా లేను. కానీ, ఇప్పుడున్న చట్టాల ప్రకారం, పరిస్థితుల ప్రకారం చూస్తే రైతులకు సంబంధించి తక్కువ వడ్డీకి రుణం యిచ్చినా, అది ఎవరి పేరుతో భూముందో, ఎవరి పేరుతో పాస్ బుక్ వుందో వారికే పోతోంది. ఆ పాస్ బుక్కు వున్నవాడు అది తీసుకుని సాగు చేయకుండా కౌలుకు ఇస్తున్నాడు, కాబట్టి వీలైనప్పుడు ఇంకోదానికి వాడుకుంటాడు. వీరు నిజంగా రైతులు అనడానికి పూర్తిగా అవకాశం లేదు. కాబట్టి అధ్యక్షా, the proof of putting is eating అన్నట్లుగా ఎవరు రైతు అంటే? ఎవరైతే పంట పండిస్తాడో వాడే రైతు. కాబట్టి, అటువంటి రైతులకందరికీ కూడా మేలు చేసే విధంగా ఒక పెద్ద ఆలోచన చేస్తున్నాం. దీనికి సంబంధించి పూర్తిగా ఫైనలైజ్ చేయలేదు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ మాదిరిగా ఒక రెగ్యులేటరీ అథారిటీ క్రియేట్ చేసి, అటువంటి అథారిటీ ఏఏ పైర్లకు ఎంతెంత మేరకు బోనస్‌లు ఇవ్వాలి? ఒక పైరుకేమో, రాష్ట్రంలో ఎక్కువగా దిగుబడి కావాల్సిన పైరుకు, అంటే ఆయిల్ సీడ్స్ కానివ్వండి, లేకపోతే పప్పు దినుసులు కానివ్వండి ప్రొడక్షన్ తక్కువగా వుంటే ఆ పంటను పండించిన వాడికి బోనస్ అదనంగా ఇవ్వవచ్చు. అధ్యక్షా, ఎవరైతే రైతు మార్కెట్ కమిటీకి గాని, ఒక ట్రేడరుకు గాని, ఒక ఫ్యాక్టరీకి గాని, ప్రత్తి గాని, వేరుశెనగ గాని, చెరకు గాని ఇవన్నీ ఏదో ఒక ఫ్యాక్టరీకి అమ్మాలి కదా. ఆ విధంగా ఫ్యాక్టరీకి అమ్మిన రోజున ఆ బిల్లును బేస్ చేసుకుని ఎంతోకొంత మనీ సబ్సిడీ రూపంలో మళ్లీ రైతుకు తన అకౌంట్‌లోకి పాస్ ఆన్ చేసే పద్ధతి వచ్చే ఖరీఫ్ నుంచి అమలు చెయ్యాలనే పద్ధతి మేం చేస్తున్నాం. ఇది ఒక విప్లవాత్మకమైన ఆలోచన. ఇంతవరకు భారతదేశంలో ఏ ఒక్క ఇతర రాష్ట్రంలో కూడా చెయ్యనటువంటి ఆలోచన. ఇటువంటి ఆలోచన కూడా చేసి, అల్టిమేట్‌గా మా ఆలోచన ఏమంటే రైతుకు ఇవాళ వస్తున్న ఆదాయం చాలటం లేదు. ఏదో ఒక విధంగా అదనపు ఆదాయం ఇవ్వాలి. ఎంత మేము అదనపు ఆదాయం ఇవ్వగలిగితే, అంత ఎక్కువగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది. ఆ విధంగా పుంజుకున్న రోజున అది మళ్లీ రొటేట్ అవుతుంది, దానివల్ల ఇంకా అదనంగా ఆదాయాలు పెరుగుతాయి,

మొత్తం వ్యవస్థలో మంచి మార్పు వస్తుంది. అటువంటి మంచి వ్యవస్థ కోసమే, అటువంటి మంచి ఆదాయాలు గ్రామాల్లో రావడం కోసమే కొత్త ఆలోచన చేస్తున్నాం. కానీ, అది వచ్చే ఖరీఫ్ నుంచి చేస్తాం, దానికి సంబంధించిన డీటేల్సు కూడా మళ్లీ అసెంబ్లీలో చర్చకు తీసుకువస్తాం. కానీ ఇంత లోపల మొన్న అంటే ఫిబ్రవరి 29 వ తారీకున కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ నిజంగా ఒక విప్లవాత్మకమైన బడ్జెట్ అధ్యక్షా. నేనైతే చూడలేదు గాని, పేపర్లో తమిళనాడు ముఖ్యమంత్రి గారు అన్నారంట, ఈ బడ్జెట్ నిజంగా మాకు దేవుడి వరంలాగా వచ్చింది అని అన్నారంట. శ్రీమతి సోనియా గాంధీ గారు అన్నారు అధ్యక్షా, ఇది నిజంగా విప్లవాత్మకమైన బడ్జెట్ అని అన్నారు.

(ఈ సందర్భంలో దున్నేవాడికి భాగస్వామ్యం కల్పించండి సార్ అంటూ వామపక్షాల గౌరవ సభ్యులు అన్నారు)

కమ్యూనిస్టులు కూడా దీంట్లో భాగస్వాములే కదా, ఇంత మంచి బడ్జెట్ ఇచ్చినాము అంటే. మీరందరూ భాగస్వాములు. లేదు, లేదు... గఫూర్ గారు గాని, లేకపోతే రంగారెడ్డి గారు గాని, సిపిఐ సోదరులు గాని, మీ బలం లేకుండా మేము ఈ బడ్జెట్ ఇచ్చివుండలేము. రు. 60 వేల కోట్ల రూపాయలు రైతాంగానికి మేలు చేసాము, ప్రయోజనం చేసాము అంటే మీరిచ్చిన బలం మాకుంది. దాంట్లో అనుమానమే లేదు. We do give part of this credit to you, to our Communist Brothers. దాంట్లో అనుమానమేమీ లేదు. కాబట్టి, ఇవాళ గడిచిన నాలుగు సంవత్సరాలుగా కేంద్రంలో యూపిఏ ప్రభుత్వం రైతాంగానికి చేస్తున్న మేలైన పనులకు ఇది బాగా తోడ్పడుతుంది, మరింత మేలులను జోడించినట్లు అవుతుందని మాకు పూర్తిగా నమ్మకం వుంది, విశ్వాసం వుంది. ఈ దేశంలో గాని, ఈ రాష్ట్రంలో గాని రైతు యొక్క పరిస్థితి ఒక కొత్త మార్పుకు శ్రీకారం చుడుతోంది, మార్పు అనేది తప్పకుండా వస్తుంది. ఇంకా కూడా మంచి మేలులు రైతుకు తప్పకుండా జరుగుతాయి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా బాగుపడుతుంది అనే నమ్మకం నాకుంది. ఇటువంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం చేసిన మంచి మేలులను మనందరం గుర్తుంచుకునేటట్లు ఒక ప్రత్యేకమైన తీర్మానాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించే ప్రయత్నం ఇది. నేను తీర్మాన పాఠాన్ని చదువుతాను, దయచేసి తీర్మాన పాఠాన్ని హౌస్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను

## ప్రభుత్వ తీర్మానము

## (భారత ప్రభుత్వం ప్రకటించిన రైతుల రుణ విమోచన ప్యాకేజ్‌కి సంబంధించి భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపడం గురించి)

This House resolves to place on record its deep appreciation and gratitude to Government of India for announcing the Debt Relief Package as part of the Union Budget 2008 to help an estimated 4 Crore farmers in the Country. All Agricultural loans disbursed by Scheduled Commercial Banks, Regional Rural Banks and Cooperative Credit Institutions upto 31st March, 2007 and overdue as on 31-12-2007, remaining unpaid in respect of small and marginal farmers as on 29-2-2008 will be waived. In addition, a One Time Settlement Scheme (OTS) has been announced to help other farmers with a rebate of 25% against the payment of the balance 75%. This is an unprecedented gesture by Government of India and will help a large number of farmers in the Country and will hopefully go a long way in mitigating the problems faced by the farmers.

This House is particularly grateful to the Government of India for extending the Debt Relief Scheme to all Agricultural Loans which were restructured and rescheduled in

the years 2004 and 2006, as this Clause was included at the request of our State Government. Our State is expected to be the largest beneficiary of the Debt Relief Scheme just announced.

Thank you.

Madam Deputy Speaker: The Resolution moved. Gafoor garu...

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, డెఫినెట్ గా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినటువంటి విషయంలో మాకేం అభ్యంతరం లేదు, మేం కూడా బలపరుస్తున్నాం. ఒక మంచి ఆలోచన చేసినారు. అలాగే పత్రికలన్నీ కూడా వ్రాశాయి. ఈ మంచి ఆలోచన వెనుక ఇంకేదో రాజకీయమైనటువంటి అలోచన కూడా వుందని, ఏదో అక్టోబర్ నవంబర్ అని వుంది. కాబట్టి ఇది కూడా గమనంలో పెట్టుకున్నప్పుడు ఇట్లాంటి మంచి ఆలోచనలు నాలుగు సంవత్సరాల ముందు చేసివుంటే యూపిఏ గవర్నమెంట్‌కు మంచి పేరు వచ్చి వుండేది. ఇప్పుడు ఇంకొక అంశమేమంటే, గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్పేది, మంచి తీర్మానం మీరొకటి ప్రతిపాదిస్తున్నారు, ఇట్లాటివే రైల్వే బడ్జెట్‌లో ప్రతిపాదించి మాకు అన్యాయం జరిగింది, మా రాష్ట్రాన్ని పట్టించుకోలేదని మీరు పెట్టి వుంటే ఇంకా బాగుండేది సార్. మేడమ్, ఈ స్కీం వరకు వచ్చినపుడు కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రకటనలో మాకు చాలా అభ్యంతరకరంగా వుండేదేమంటే ఇప్పుడు ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు, పాయింట్ అవుట్ చేసారు.

మ. 1.20

ఇందులో కౌలుదారులకు సంబంధించిన బెనిఫిట్ ఏమీ లేదు సార్. ఒరిజినల్‌గా ఎవరైతే పట్టాదారు ఉంటాడో అతని పేరే రికార్డులో ఉంటుంది, కౌలుదారు పేరు ఉండదు. ఎవరైతే నిజంగా కష్టపడి పొలంలోపనిచేస్తున్నాడో అతనికి ఈ ఫలితం లభించదు. మీరు చెప్పిన ఈ స్కీము యొక్క లిమిటేషన్ చాలా ఎక్కువ ఉంది, కౌలుదారులకు అన్యాయం జరుగుతుంది. మిగతా అన్ని విషయాలు కూడా దృష్టిలో పెట్టుకొని చేస్తే కౌలుదారులకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని మా అభిప్రాయం . రెండవది ఏమిటంటే రద్దు చెయ్యడం మంచిదా? కాదా? అని ఒకే మాట చెప్పమంటే మంచిదే కానీ దీంట్లో ఎక్కువ భాగం రైతులు బ్యాంకుల మీద కంటే వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడి ఉన్నారు. ఈ రోజు ఆత్మ హత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను మనం స్టడీ చేస్తే వాళ్ల ఆత్మహత్యలకు కారణం ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల పీడన అని మనకు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆ విషయం గమనించి ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల మీద మారటోరియం ప్రకటించారు. రు.64 వేల కోట్ల రూపాయలలో ఈ స్కీము ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థులకు సంబంధించింది ఏమీ లేదు. ఇది కేవలం గవర్నమెంటు ఇనిస్టిట్యూషన్‌లకు సంబంధించింది అంటే either Commercial Banks, or Cooperative Banks కు వర్తిస్తుంది కాబట్టి ఈ బ్యాంకులతో సంబంధం లేకుండా ఉండేటువంటి లక్షలాది రైతులకు ఇది అందని ద్రాక్ష అవుతుందని మేము అభిప్రాయపడుతున్నాము, కాబట్టి దీన్ని కూడా కొంచెం కవర్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాము. ఇక మూడవ విషయం ఏమిటంటే కోపరేటివ్ సిస్టమ్‌లో బుక్ అడ్జస్ట్‌మెంట్ సిస్టమ్ ఉంది. అంటే నిజంగా పేమెంట్ చెయ్యనప్పటికినీ మళ్లా తిరిగి అప్పు ఇచ్చినట్లు లెక్కలు చూపించే దురదృష్టకమైనటువంటి పరిస్థితి ఉంది. దీనివల్ల బుక్ అడ్జస్ట్‌మెంట్ చేసినటువంటి రైతులకు ఇది అప్లై కాదు. ఎందుకంటే వాళ్లు పేమెంట్ చేసేశారు కాబట్టి. అందుకని ప్రభుత్వం చొరవ తీసుకొని దీనిని కవర్ చేస్తే చాలా మంది రైతులకు ఇది

ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. మరొకటేమిటంటే గతంలో కేంద్రప్రభుత్వం ఒకసారి ఇలానే "డెట్ రిలీఫ్'' ఇచ్చింది. ఇప్పుడు కూడా ఇస్తున్నారు. నిజాయితీగా కట్టినవాళ్లకు కూడా బెనిఫిట్ ఉండాలి. ఇప్పుడు సమాజంలో పరువు గురించి ఆలోచించే వాడు వేరే చోట అప్పు తెచ్చి కట్టినవాడు లాస్ అవుతాడు. ఇంక మనం కట్టవద్దు అనే ఆలోచనలోకి వస్తాడు. కట్టకుండా ఉంటే తరవాత ఎప్పుడో ఏదో ప్రభుత్వం వచ్చినప్పుడు మాఫ్ అవుతుందిలే అనే ఆలోచనలోకి వస్తాడు. అందుకని నిజాయితీ గా కట్టిన రైతుకు ఇన్సెన్‌టివ్ గా ఏదైనా ఇచ్చే పద్ధతి ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం . కరవు ప్రాంతాలలో చిన్న, సన్నకారు రైతు 5 ఎకరాలు అనేది గీటురాయి కాదు. మాగాణి భూములున్న చోట ఫరవాలేదు కానీ, మెట్ట ,వర్షాధారమైన భూములున్న చోట 10 ఎకరాలు ఉన్న రైతు కూడా చాలా కష్టపడుతుంటాడు. ఈ స్కీము అటువంటి వాళ్లకు వర్తించడంలేదు. దీనిని నెగోషియేట్ చేసి సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడితే బాగుంటుంది. రైతు వ్యవసాయం మాత్రమే కాకుండా, పాడి పరిశ్రమ, యాక్సిలరీ ఇండస్ట్రీగా డెవలప్ చేసుకుంటే మంచిది. కొంతమంది చేతి వృత్తుల వారు కూడా కోపరేటివ్ బ్యాంకులలో రుణాలు తీసుకున్నారు.ఈ స్కీమును అటువంటి వారికి కూడా వర్తింపచేస్తే బాగుంటుందని తమయొక్క పలుకుబడి ఉపయోగించి కేంద్రప్రభుత్వంతో మాట్లాడవలసిందిగా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. అప్పు రద్దు చెయ్యడం మంచి పద్ధతే , దానిపై మాకెలాంటి అభ్యంతరం లేదు, దానిని మేము ఆమోదిస్తున్నాము.

శ్రీ పి. వెంకటరెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. అనాది నుండి కూడా మేము రుణ విమోచన కమీషన్ ద్వారా దేశంలో, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలను నిరోధించగలమని చెప్పాము. ఎట్టకేలకు ఈ రాయితీ చాలా ప్రయోజనకరమని మేము భావిస్తున్నాము, సంపూర్ణంగా ఈ తీర్మానాన్ని మేము బలపరుస్తున్నాము. దీని ద్వారా మన రాష్ట్రంలో సుమారుగా 60 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇప్పటికీ సగం మంది రైతులు ప్రైవేటుగా వడ్డీలు తెచ్చుకుంటున్నారు. ప్రైవేటు వ్యక్తుల నుండి అప్పులు తెచ్చుకున్న రైతులే ఎక్కువమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందువల్ల "రుణ విమోచన కమీషన్'' ఏర్పాటు చెయ్యడం ద్వారా ఇటు రైతులకు, అటు కౌలుదారులకు, అలాగే చేతివృత్తుల వారికీ కూడా ప్రయోజనం చేకూరుతుందని మనవి చేస్తున్నాను. ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రిగారు మాతో పాటు వారు కూడా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి ''రుణవిమోచన కమీషన్'' ను ఏర్పాటు చేయిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తూ మేము ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాము.

جناب سید احمد پاشاہ قادری: محترمہ ڈپٹی اسپیکر صاحبہ! حکومت کی طرف سے کسانوں کے لئے جو قرضہ جات معاف کئے گئے ہیں، اس کے لئے ایم آئی ایم پارٹی کی طرف سے خیر مقدم کیا جاتا ہے۔ ہمارا کہنا یہی ہے کہ یہ ایک اچھا کام کیا گیا ہے۔ لیکن آج کسانوں کی پریشانی اور خودکشی پر مجبور ہونے کی اصل وجہ پرائیویٹ بینکس اور فائینسروں سے لئے گئے قرضے ہیں۔ کسانوں کے مرنے کی اصل وجہ یہ قرضے ہیں جو پرائیویٹ بینکوں اور فائینسروں سے لئے جاتے ہیں، اس سے پریشان ہوکر، اور معاشی پریشانیوں کا شکار ہوکر کسان خودکشی کرتے جاتے ہیں۔ حکومت نے تو کسانوں کے قرضے معاف کرکے ایک بڑا ہی اچھا کام کیا ہے، لیکن حکومت یہ کام کرنے کے بعد اپنی ذمہ داری سے بچ نہیں سکتی، کیونکہ کسانوں کی پریشانیوں کی جو اصل وجہ ہے، اس پر غور کرکے ایک مستقل لائحہ عمل بنایا جائے تا کہ کسانوں کو ایک بڑی مصیبت سے نجات مل سکے۔ ایم آئی ایم پارٹی کی طرف سے اس ریزلیوشن کی تائید کی جاتی ہے۔

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, కేంద్రప్రభుత్వం వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టి, రైతాంగం యొక్క రుణాలను రద్దు చేసిందనే వార్త తెలిసిన తక్షణమే దేశం అంతటా ఈ పార్టీ, ఆ పార్టీ అనుకోకుండా అందరూ కూడా ఆనందంలో గంతులు వేశారు. ఇది నిజంగా చాలా కాలం నుండి రైతులు కావాలని కోరుకుంటున్నారు. మా మిత్రులు సి.పి.ఐ, జనతా పార్టీ వాళ్లందరం కలిసి రైతాంగ రుణ విముక్తి జరగాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాము. అఖిలపక్ష రైతు సదస్సులు పెట్టాము. వి.పి. సింగ్ గారు అప్పుడు రు.10 వేల రూపాయలవరకు రుణాన్ని మాఫీ చేశారు. ఆ తరువాత ఏ ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఈ దిశగా ఏవిధమైన రాయితీలు ప్రకటించలేదు. యు.పి.ఏ ప్రభుత్వం రైతాంగం యొక్క రుణాలను రద్దు చేయడంతో రైతులందరూ చాలా ఆనందంగా ఉన్నారు. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు పెట్టిన ఈ తీర్మానాన్ని మేము హృదయపూర్వకంగా బలపరుస్తున్నాము. ఈ సందర్భంలో ఒకటి చెప్పదల్చుకొన్నాను. కొందరు మేము అడిగినందుకే ఇచ్చారు కాబట్టి అడిగిన వాళ్లదే గొప్ప ఇచ్చినవాళ్లది కాదన్నారు. అది కరక్ట్ కాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మనం అడుగుతాం, అడగడం మన బాధ్యత కానీ ఇచ్చినందుకు మనం ధన్యవాదాలు తెలపాలి. ఆ మర్యాద కూడా కొందరు పాటించడం లేదు. మా మిత్రులు గఫూర్ గారు చెప్పినట్లు ఈ పాటికే కొందరు రైతులు అప్పులు కట్టారు అయితే కట్టినవాళ్లందరూ గొప్పవాళ్లు కాదు. పరువు పోతుందనో లేకపోతే బ్యాంకు వాళ్లు వచ్చి తలుపులు గుంజుకు పోతారనో వాళ్లు కొన్ని అవసరాలు చంపుకొని కట్టారు. వాళ్లకు ఇప్పుడేమనిపిస్తుందంటే అరే మనం ఎందుకు కట్టామని అనిపిస్తుంది. ఈ పరిస్థితులలో రాను రాను ఇకముందు ఎవరూ అప్పులు కట్టరు. ముందు ముందు రాజశేఖరరెడ్డిలాంటి వాడు రాకపోతాడా, యు.పి.ఏ ప్రభుత్వం రాకపోతుందా మన అప్పులు రద్దు చెయ్యకపోతారా? అనే ఆలోచనలు కలగవచ్చు. మనం అటువంటి సంకేతాలు ఇవ్వడం కరక్ట్ కాదు.
మ.1.30

ఇప్పటికే రైతులు ఎవరైతే రుణాలు చెల్లించినారో, మీ ప్రయత్నాలవల్ల కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీరే ఏదన్నా చేయండి, మీరు రైతు బిడ్డగా వచ్చారు, మీరు అడుగు పెట్టినప్పటి నుంచే వర్షాలు పడుతున్నాయి. మీరు అడిగిన వాళ్లు అందరికి వరాలు ఇస్తున్నారు ఈ నమ్మకం మాకు వుంది. కాబట్టి అక్కడ నుంచి సాధించండి. ఇక్కడ మీరు ఏదన్నా రాయితీ ఎవరైతే డబ్బు చెల్లించినారో ఆ రైతుల గురించి తప్పకుండా ఆలోచించాలి. కౌలు రైతుల గురించి అందరికి కూడా బెనిఫిట్ జరగాల్సి వుందని అట్లా ఆలోచిస్తున్నామన్నారు, బాగానే వుంది. ఈ రుణాలు మాఫీ చేశారు మంచిదే. రైతులు వూరకే మేము అప్పులపాలైనాము ప్రభుత్వాన్ని మాఫీ చేయమని అడగడం ఇది అంతా లొల్లి ఎందుకు పంట మొత్తానికి సమగ్ర పంట భీమా సౌకర్యం కనుక వస్తే, ఇవాళ ఉన్న దానిని బట్టి అప్పు మొత్తానికి మాత్రమే భీమా వున్నది. మొత్తం పంట నష్టానికి భీమా లేదు. దాని కొరకు మీరు, మేము అందరం కలసి కృషి చేయాలి. అందరు గిట్టుబాటు ధర గురించి మాట్లాడుతున్నారు. దురదృష్టం రైతులకు లాభసాటి ధర అక్కరలేదా? గిట్టుబాటు ధరల కోణం నుంచి కాకుండా లాభసాటి ధరల కోణం నుంచి ఆలోచించే పరిస్థితి వచ్చిన నాడు దేశంలో రైతులు బాగుపడతారు. కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలు మాఫీ చేసినందుకు మరొకసారి ధన్యవాదాలు చెబుతూ గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి:అధ్యక్షా, ఇటీవల రైల్వే బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడు రాష్ట్రానికి అన్యాయం జరిగిందని చెప్పి కేంద్ర మంత్రులతో సహా పార్లమెంటు సభ్యులు అందరు కూడా గ్రహించి ఆ రోజు మేము అడిగితే

రోశయ్యగారు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయం ఆ రకమైన ఆనవాయితీ మన రాష్ట్ర శాసన సభలో లేదని, మీరు కొత్తగా ఆనవాయితీ చెబుతున్నారు, ఏ రకంగా తీర్మానం చేస్తామని అన్నారు. ఇప్పుడు అనవాయతీ లేదు అనేటటువంటి ప్రభుత్వం ధన్యవాదాలు చెప్పే తీర్మానం ప్రవేశపెట్టింది. అయినప్ప టికి కూడా మేము రాష్ట్ర రైతాంగానికి, దేశ రైతాంగానికి న్యాయం జరగాలి కోరుకుంటున్న పార్టీ. మేము ఏ రకంగాను తీర్మానాన్ని వ్యతిరేకించము. అదే విధంగా జాతీయ స్థూల ఉత్పత్తిలో యుపిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 4 సంవత్సరాల నుంచి వ్యవసాయ రంగం వాటా 6 శాతానికి తగ్గింది. దానికి ప్రధానమైన కారణం ఈ రోజు యుపిఎ ప్రభుత్వం గత 4 సంవత్సరాలలో చేసినటువంటి పాపానికి రుణాలు మాఫీ చేయడం ద్వారా ప్రాయశ్చిత్తం చేసుకున్నది. గతంలోఎన్నడు లేని విధంగా విపరీతంగా ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతున్నది. కేంద్రంలొకి అధికారంలోకి వచ్చిన తరువాత ఆహారధాన్యాల కొరత మొట్టమొదటిసారిగా ప్రమాద ఘటికలు మ్రోగుతున్నాయి, జనాభా ఎక్కువ వున్న దేశం మనది. అనేకసార్లు చైనాతో కాని ఇతర దేశాలతో కాని యుద్ధం వచ్చినప్పుడు కాని కరువు వచ్చినప్పుడు కాని కొరత లేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు లక్షలాది టన్నుల బియ్యాన్ని అప్పటి ప్రధాన మంత్రి అటల్‌బీహారీ వాజ్‌పాయి ఈ రాష్ట్రానికి ఇచ్చిన ఘనత ఉన్నది. మొట్టమొదటిసారి ఆహారధాన్యాల కొరత వస్తే ఈ రోజు వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిన్నది. మన రాష్ట్రంలో, అనేక రాష్ట్రాలలో కూడా విపరీతంగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రతిపక్షాలు గత అనేక రోజులుగా ఆంధోళన చేస్తున్నారు. ఈ వ్యవసాయ రంగం దెబ్బతింటుంది, ఆహారధాన్యాల కొరత ఏర్పడుతున్నది రైతులకు అన్యాయం జరుగుతోంది, ఆదుకోవాలంటే ఈ ప్రభుత్వం గత 4 సంవత్సరాలుగా నిద్రపోయి ఎన్నికల ముందు మెలుకువ వచ్చిందని నేను ప్రశ్నిస్తున్నాను. వ్యవసాయ రంగం దెబ్బతిన్న కారణంగా వరుసగా యుపిఎ దానికి సంబంధించిన పార్టీలు ఏ రకంగా వైఫల్యం చెందారో, బీహార్, ఉత్తరాంచల్, పంజాబు, హిమాచలప్రదేశ్, గుజరాత్‌లలో ఓడిపోయారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఓడిపోయారు, మహారాష్ట్రలో ఓడిపోయారు, కర్నాటకలో ఉన్న ప్రభుత్వం కోల్పోయింది. రాబోయే సంవత్సరం 2009లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతులను మోసం చేయడం కోసం ప్రయత్నం చేస్తావున్నది నేను చెబుతున్నాను. ఇది కొత్తగా మాఫీ కాదు, 1990లో మధుదండావతే ఆర్థిక శాఖ మంత్రిగా వున్నప్పుడు 19 వేల కోట్ల రూపాయలు మాఫీ చేసినారు. ఆ రోజు 19 వేల కోట్ల రూపాయలు ఈ రోజు 60 వేల కోట్ల రూపాయలు పెద్ద తేడాలేదు. అంటే 16 సంవత్సరాల క్రితమే ఈ దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం 19 వేలకోట్ల రూపాయలు అప్పులు మాఫీ చేసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా మేము రుణాలు మాఫీ చేశామని చంకలు కొట్టుకుంటున్నారు. 70 శాతం మంది రైతులు రాష్ట్రంలో కాని దేశంలో కాని ప్రయివేటు బ్యాంకుల నుంచి, వడ్డీ వ్యాపారస్థుల నుంచి ప్రయివేటు ఫైనాన్సు ఇన్‌స్టట్యూషన్సు నుంచి అప్పులు తీసుకున్నటువంటి వాళ్లు ఉన్నారు. ఆ విషయం ఆలోచించవలసిందిగా నేను కోరుతున్నాను. భారతీయ జనతా పార్టీ మహాసభలో మేము తీర్మానం చేసి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌గారిని కలసి చెప్పాము. ప్రయివేటు లోన్సు అన్నిటిని బ్యాంకులకు ట్రాన్సఫర్ చేసి ఆ రకంగా మాఫీ చేస్తే నిజంగా రైతులకు న్యాయం జరుగుతుంది. కాని ఈ రోజు న్యాయం జరిగే పరిస్థితి లేదు. మన రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న వ్యక్తులకు సంబంధించి ఒక ప్రముఖ దిన పత్రిక సర్వే చేసింది. అందులో 90 శాతం బ్యాంకుల నుంచి రుణాలు, ప్రయివేటు రుణాలు తీసుకున్నటువంటి వాళ్లు ఉన్నారు. జూన్, జులై నెలల్లో 49 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అందులో కౌలుదార్లు, ప్రయివేటు బ్యాంకులు నుంచి తీసుకున్న వాళ్లు ఉన్నారు. దాని గురించి అప్పులు బ్యాంకులకు ట్రాన్సఫర్ చేసి వాళ్ల రుణాలను రద్దు చేస్తారా? దాని గురించి ఈతీర్మానంలో పొందపర్చవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రయివేటు ఇన్‌స్టట్యూషన్సు, ప్రయివేటు వ్యక్తులునుంచి తీసుకున్నటువంటి రుణాలు అన్నిటిని కూడా బ్యాంకులకు ట్రాన్సుఫరేచేసి వాటి అన్నిటిని రద్దు చేయవలసిందిగా నేను కేంద్ర

ప్రభుత్వాన్ని కోరుతూ ఈ రాష్ట్ర అసెంబ్లీ సిఫార్సు చేయవలసిందిగా నేను కోరుతున్నాను. ఈ 49 మంది కుటుంబాలు 89 లక్షల 14 వేల రూపాయలు అప్పులు ఉన్నాయి. మన రాష్ట్రంలో బ్యాంకుల నుంచి 9 లక్షల రూపాయలు అప్పులు వుంటే ప్రయివేటు వ్యక్తుల నుంచి 68 లక్షల రూపాయలు అప్పులు ఉన్నాయి. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న 9 లక్షల రూపాయలు మాఫీ చేశారు చాలా సంతోషం . మరి 68 లక్షల 14 వేలరూపాయలు ప్రయివేటు వ్యక్తుల నుంచి రుణాలు తీసుకున్న వారు అప్పులు కట్టలేక వాళ్ల బాధలుపడలేక ఆత్మహత్య చేసుకొని చనిపోయిన వాళ్లు ఉన్నారు. వారి గురించి ఆలోచించవలసిందిగా నేను కోరుతున్నాను. 24 శాతం నుంచి 36 శాతం వరకు ఈ రోజు ప్రయివేటు వ్యక్తులు లోను తీసుకున్న రైతులు మన రాష్ట్రంలో బాధపడుతున్నారు.

మ .1:40

ఇప్పటికే గౌరవ సభ్యులు మందాడి సత్య నారాయణ రెడ్డి చెప్పారు. ఇప్పటికే కొంత మంది రుణాలు రైతులు చెల్లించారు. వారికి కూడా కొంత మేలు జరిగే విధంగా ఈ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తూ మార్పులు చేయవలసిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా ఇదే తీర్మానంలో రైల్వేపట్ల బడ్జెటులో ఆంధ్ర ప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని కూడా ఈ ప్రభుత్వం పొందుపరిచి ఈ మూడు విషయాలు ప్రయివేటు అప్పులు, ఇప్పటికే కట్టినట్టి వాళ్లు, రైల్వే బడ్జెటుకు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్‌కు జరిగినటువంటి అన్యాయాన్ని కూడా ఈ బడ్జెటులో పొందుపరిచి తీర్మానాన్ని అమెండ్‌మెంట్ చేస్తూ నేను ప్రతిపాదిస్తున్నాను. ఎందుకంటే ఇందులో కంట్రోవర్సీ ఎవరికి లేదు. ఇది మన రాష్ట్రానికి, మన రైతులకు న్యాయం జరుగడం కోసమే ఈ తీర్మానాన్ని కొంత నేను అమెండ్‌మెంట్ చేస్తున్నాను. వాటిని మీ ద్వారా ముఖ్య మంత్రి గారు , రాష్ట్ర రైతుల యొక్క విశాల ప్రయోజనాల దృష్ట్యా ఈ రైల్వే బడ్జెటుకు సంబంధించినటువంటి రాష్ట్రానికి జరిగిన అన్యాయం దృష్ట్యా , ఈ ప్రభుత్వం తీర్మానంలో మార్పులు చేసి, కేంద్ర ప్రభుత్వానికి పంపించాల్సిందిగా, అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల)ః అధ్యక్షా, కేంద్ర ఆర్థిక శాఖా మాత్యులు గారు 29వ తేదిన ప్రవేశపెట్టినటువంటి కేంద్ర బడ్జెట్ హిస్టారికలే కాదు. విప్లవాత్మకమైనదని నేను మనవి చేస్తున్నాను. రైతాంగానికి సంబంధించి చాలా **benefites** ఇచ్చినారు. ఆ విషయాలు చూద్దాం. రైతులే కాదు. మధ్య తరగతి ప్రజలకు గాని, ఉద్యోగస్తులకు గాని, డ్వాక్రా గ్రూప్‌లకు గాని, ఇందిర రాజీవ్ యోజన కార్యక్రమాలకు గాని, ఏన్నో రకాలైనటువంటి బెనిఫిట్స్ యిచ్చిన బడ్జెటు ఇది అని ఒకసారి మీకు జ్ఞాపకం చేస్తున్నాను. కాని రూ.60,000 కోట్లు ఒకసారే రద్దు చేయడమనేది, ఇది చారిత్రాత్మకమైన నిర్ణయమనే మాట నేను మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న రైతాంగం చాలా సంతోషంగా, ఉత్సాహంగా వున్నారు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ముఖ్య మంత్రి గారు చెప్పారు. దాదాపు రూ. 10 కోట్లు మొదులుకొని, రూ. 12 కోట్ల వరకు బెనిఫిట్ వస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ రైతాంగానికి సంబంధించి దాదాపు 60 లక్షల మందికి బెనిఫిట్ వస్తుందనే మాట ముఖ్య మంత్రి గారు చెప్పడం జరిగింది. అందువల్ల ఈ రుణాల మాఫీ అనేది బాగా బెనిఫిట్ వున్న రాష్ట్రాలలో ఏదైనా వుందంటే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమని మీ అందరికీ కూడా నేను మనవి చేస్తున్నాను. రెండవది దాని విషయంలో గౌరవ ముఖ్య మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. అయితే ఈ బడ్జెటును విప్లవాత్మకమైన బడ్జెటు అని అంటున్నాము. ఆయన విప్లవాత్మకమైన ఐడియాస్‌తో శాసన సభకు వచ్చారు.

(అంతరాయం)

నేను అంటున్నాను. ఈ అసెంబ్లీలో ఒక చర్చ పెట్టండి. కమ్యూనిస్టు వారు పాత సిద్ధాంతాలు చెప్పారు. వారు మరిచిపోయారు. ఈనాడు గౌరవ ముఖ్య మంత్రి గారు చెప్పిన విధానం, పద్ధతి ప్రకారం చూస్తే, దున్నేవాడికి భూమి అనే నినాధం తీసుకొని రావాలనే ఆలోచన విప్లవాత్మకమైన నిర్ణయమని మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఒక విప్లవాత్మకమైన నిర్ణయమని వారికి సౌకర్యాలు కలుగజేయాలి. పంట పండించిన వానికే లాభాలు రావాలనే నిర్ణయం తీసుకోవడం చాలా అభినందిచాల్సిన విషయం. కేంద్ర ప్రభుత్వం 2004వ సంవత్సరంలో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో, సోనియా గాంధీ సారధ్యంలో అనేక రకాలైన సౌకర్యాలు కలుగజేసింది. రైతు శ్రేయస్సు కొరకు ఏదైనా పార్టీ భారత దేశంలో వుందంటే, అది కాంగ్రెసు పార్టీ అని నేను మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఇందాక కిషన్ రెడ్డి గారు 1990 - 1991వ సంవత్సరంలో దేవీలాల్ గారు రైతుల రుణాలు మాఫీ చేశారని చెప్పారు. రూ. 10, 000 మాత్రమే మాఫీ చేశారని, నేను అంటున్నాను. ఈ బెనిఫిట్ వల్ల 5 ఎకరాలలోపు వున్నా, రూ. 50, 000 నుంచి 70, 000 వరకు తీసుకున్న రైతులు వున్నారు. లక్షలలో బెనిఫిట్ పొందుతున్నారు. ఏదో, రూ. 10, 000 ఇచ్చినంత మాత్రన యన్‌డిఏ ప్రభుత్వం ఏదో బహ్మాండమైన కార్య క్రమం చేసిందని, దేవీలాల్ చేశాడని చెప్పడంలో అర్థం లేదని, మీ అందరికీ నేను మనవి చేస్తున్నాను. ఇదే సందర్భంలో ఇంకొక విషయం కూడా ఆలోచించాలి. యుపిఏ ప్రభుత్వం వడ్డీ రేటు 13 శాతం నుంచి 7 శాతానికి తగ్గించిదనే విషయం కూడా మీకు నేను మనవి చేస్తున్నాను. కాని, ఈ సందర్భంగా ఒకటి మనం ఆలోచించాలి. రైతాంగానికి ఇతర దేశాల గురించి ఆలోచిస్తే, మరి అమెరికాకు వెళితే చాలా ఎక్కువ భాగంలో సబ్సిడీ ఇస్తున్నారని జ్ఞాపకం చేసుకోవాలి. అందుకని ముఖ్య మంత్రి గారు చెబుతున్నారు. సబ్సిడీలు కాకపోయినా, ఏది కాకపోయినా కూడా బోనస్ పేరుతో ఏదైతే వున్నదో, ఎవరైతే అప్పులు తీసుకొని చెల్లించారో, ఎవరైతే అప్పు తీసుకోకుండా పంట పండించారో, వారికి కూడా సకల సౌకర్యాలు కలిగేలా కొంత వరకు ఆలోచన చేసి, దీన్ని కూడా చేయండి. రైతు పక్షపాతి అని పేరు వచ్చిన గౌరవ ముఖ్య మంత్రి గారికి ఇంకా మంచి పేరు వస్తుందని నేను మనవి చేస్తున్నాను. ముఖ్య మంత్రి గారు రాష్ట్ర ప్రభుత్వం 3, 4 సంవత్సరాల కాలంలో ఇచ్చిన బెనిఫిట్స్ గురించి చెప్పారు. దాని గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. జలయజ్ఞం పేరుతో పద కొండవ పంచవర్ష ప్రణాళికలో రెండున్నర కోట్ల ఎకరాలను భారత దేశంలో సాగులోకి తీసుకొని రావాలని ప్రయత్నం చేస్తే, మన రాష్ట్రమే కోటి ఎకరాలను సాగులోకి తీసుకొని రావాలనే ఆలోచన చేయడం జరిగిందన్నది మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఈ జలయజ్ఞం గురించి రకరకాలుగా మాట్లాడినారు. నేను మాట్లాడదల్చుకో లేదు. ఆత్మహత్యలు గురించి చెబుతున్నాను. ఒక పార్టీ వ్యవసాయానికి ఏమి చేయకుండా శుద్ధ దండుగ అని చెప్పిన పార్టీ ఒకటి వున్నది.

(అంతరాయం)

ఇటువంటి ఉపన్యాసాలు సభలో చెప్పే ప్రభుత్వాలు ఏవైతే వున్నవో, వారికి రైతుల పట్ల ప్రేమ లేదు. రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదు. మన రాష్ట్రానికి సంబంధించి అనేక కార్య క్రమాలు చేయడం జరిగింది. వరదలు, తుఫాన్, వర్షాల వల్ల రైతులకు మొన్న నష్టం వస్తే, అంతకు ముందు తెలుగు దేశం ప్రభుత్వం రూ. 500 మాత్రం ఇచ్చింది. ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం రూ. 750 ఇవ్వడం జరిగింది. నిన్న జరిగిన నష్టం ప్రధానంగా ప్రకాశం, గుంటూర్ జిల్లాలలో మరియు 11 జిల్లాలలో నష్టం జరిగిందని రెవిన్యూ మంత్రి గారు చెప్పారు. స్వామినాథన్ కమిషన్ గురించి మాట్లాడుతుంటారు. ఈ బడ్జెటుకు సంబంధించి రైతులకు ఇచ్చినటువంటి రుణ సహాయం ఏదైతే వున్నదో, దానిని అఫిసియేట్ చేశారనే విషయం కూడా నేను జ్ఞాపకం చేస్తున్నాను. అయితే ఇంకా రైతులకు సహాయం చేయవల్సిందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సహాయాన్ని

రైతులు మరిచిపోరని నేను మనవి చేస్తున్నాను. దాదాపు 60 వేల కోట్ల రూపాయలు, రైతుల రుణాల మాఫీ వల్ల, 4 కోట్ల మంది రైతాంగానికి మేలు జరుగుతుందని, నేను మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్య మంత్రి గారిని అభినందిస్తూ, ఈ తీర్మానాన్ని అందరు కూడా ఏకగ్రీవంగా ఆమోదిస్తూ, బలపరచవల్సిందిగా కోరుతూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

DEPUTY SPEAKER: The House is adjourned to meet again tomorrow the 4th March, 2008 at 8.30 A.M.

(The House then adjoured at 1.50 PM to meet again at 8.30 A.M. on 04.03.2008.)